

## సింగరేణి గనుల్లో ప్రమాదాల నివారణ కోసం అవగాహన

**నవతెలంగాణ-గణపురం**

సింగరేణి ఓసి-త్రీలో ప్రమాదాలు నివారించేందుకు బుధవారం సేఫ్టీ అధికారి జీఎల్ ప్రసాద్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. సింగరేణి గనుల్లో ఎస్ఎంపి ప్రాపర్‌గా అమలుపరుస్తారో అక్కడ ప్రమాదాలు గణనీయంగా తగ్గాయన్నారు. ఎస్ఎంపి ఎలా అమలు చేయాలి, ఎలా రివ్యూ చేయాలి అనే విషయంపై కమిటీ సభ్యులకు వివరించారు. ఇంప్లిమెంటల్, మానిటర్ విధుల గురించి వివరించారు. రక్షణతో ఉత్పత్తి తీసే క్రమంలో గనిలో ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ప్రాజెక్ట్ మేనేజర్ ఈ శ్రీనివాస్, గ్రూప్ సేఫ్టీ ఆఫీసర్ కుమారస్వామి, గ్రూప్ సర్వే ఆఫీసర్ జనార్దన్ రెడ్డి, అడిషనల్ మేనేజర్ సిద్ధి రాములు, ఎలక్ట్రికల్ సేఫ్టీ ఆఫీసర్ మోహన్ రెడ్డి, బ్లాస్టింగ్ ఇన్చార్జి ఉమామహేశ్వరరావు, ఎస్వి ఈసి ఇంచార్జ్ రవి, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ మాదాసు సుదర్శన్, కష్టమూర్తి, పిట్ సెక్రటరీలు మురళి కృష్ణ, కష్టారెడ్డి పాల్గొన్నారు.

# జనగామ బీఆర్ఎస్‌లో కొత్త సమీకరణలు

- 'ముత్తిరెడ్డి'కి ముప్పు... రంగంలోకి 'పోచంపల్లి'

**నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి**

జనగామ నియోజకవర్గం బీఆర్ఎస్‌లో కొత్త సమీకరణలు ప్రారంభమయ్యాయి. వచ్చే ఎన్నికల నాటికి పార్టీ టికెట్‌ను ఆశిస్తున్న బీఆర్ఎస్ కీలక నేత ఈ దిశగా పావులు కదుపుతున్నారు. వచ్చే ఎన్నికల్లో సిట్టింగ్‌లకే పార్టీ టికెట్‌లు ఇస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించినా, ఆ వ్యాఖ్యలను ఎవరూ నమ్మడం లేదు. పార్టీలో ఆశావాదులు ఎవరి ప్రయత్నాల్లో వాళ్లున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్‌కు అత్యంత సన్నిహితుడిగా పేరున్న ఎమ్మెల్సీ జనగామ నియోజకవర్గం నుండి పోటీ చేయడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. నియోజకవర్గంలోని మండలాల్లో చాప కింద నీరులా తన నెట్‌వర్క్‌ను విస్తరించుకుంటున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేపై వున్న వ్యతిరేకతను దృష్టిలో వుంచుకొని తనకు లైన్ క్లియర్ చేయించుకోవడానికి సదరు ఎమ్మెల్సీ పక్కా స్కెచ్‌తో పావులు కదుపుతున్నట్లు సమాచారం. ఇప్పటికే నియోజకవర్గంలోని బీఆర్ఎస్‌లోని పలువురు కీలక నేతలు సదరు ఎమ్మెల్సీ టచ్‌లో వున్నట్లు తెలుస్తుంది. నియోజకవర్గంలోని శ్రేణుల్లో చర్చ సాగుతోంది.

జనగామ నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్ కోసం ఆశావహులు ఎత్తులు, పైఎత్తులు వేస్తున్నారు. సీఎం కేసీఆర్ సిట్టింగ్‌లకే మళ్లీ పార్టీ టికెట్‌లు ఇస్తామని ప్రకటించినా, ఆశావహులు, రాష్ట్ర నాయకత్వానికి అత్యంత విధేయులుగా వున్న నేతలు తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి సిద్ధమయ్యారు. జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిపై ప్రజల్లో వ్యతిరేకత వుందన్న కారణంతో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఒక ఎమ్మెల్సీ ఈ దిశగా పావులు కదుపుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి పరకాల నియోజకవర్గంలోని వరికోల్ గ్రామానికి చెందిన నేత. కాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్‌కు అత్యంత సన్నిహితుడిగా పేరుంది. ఈ నేపథ్యంలోనే ఆయనను ఎమ్మెల్సీ పదవి వరించినట్లు పార్టీ శ్రేణుల్లో ప్రచారం జరుగుతుంది. కొంతకాలంగా 'పోచంపల్లి' నియోజకవర్గంలో పట్టు కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈ విషయంలో సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అధిష్టానాన్ని నిలదీసినా, బుజ్జగించి పంపినట్లు సమాచారం. ఈ క్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో మండలస్థాయి నేతలతో ఎమ్మెల్సీ సత్సంబంధాలు నెలకొల్పుతూ నెట్‌వర్క్‌ను విస్తరిస్తున్నారు. దీంతో జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్ వర్గాల్లో వచ్చే ఎన్నికల్లో 'సిట్టింగ్'కు స్థాన చలనం తప్పదన్న ప్రచారం జోరుగా సాగుతోంది.



### 'సిట్టింగ్'కు చెక్ తప్పదా..?

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్‌కు చెందిన పలువురు సిట్టింగ్ ఎమ్మెల్యేలపై తీవ్ర వ్యతిరేకత వుండడంతో వచ్చే ఎన్నికల్లో పార్టీ టికెట్ ఇవ్వడం కష్టమేనన్న చర్చ జిల్లావాసుల్లో వుంది. ఈ క్రమంలో ఈ ప్రచారాన్ని తిప్పికొట్టడానికి సీఎం కేసీఆర్ వచ్చే ఎన్నికల్లో సిట్టింగ్‌లకే మళ్లీ పార్టీ టికెట్ ఇస్తామని ప్రకటించారు. ఈ వ్యాఖ్యలకు కొద్దిరోజులు సంబురపడ్డ ఎమ్మెల్యేలు తరువాత ఆ ప్రకటన అంతరార్థాన్ని తెలుసుకొని ఇల్లు చక్కదిద్దుకోవడం ప్రారంభించారు. నియోజకవర్గంలో పలు కార్యక్రమాలను రూపొందించుకొని ప్రజల్లోకి వెళ్తున్నారు. ఇదే క్రమంలో ఆయా నియోజకవర్గాల నుండి పార్టీ టికెట్‌నాశిస్తున్న పలువురు ఔత్సాహికులు సైతం చాప కింద నీరులా తమ కార్యక్రమాలను విస్తరిస్తున్నారు. ఈ క్రమంలో జనగామ నియోజకవర్గంపై ముందు నుండి దృష్టి కేంద్రీకరించిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఇప్పటికే మండలస్థాయి నేతలను తనకు టచ్‌లో పెట్టుకున్నారు. గ్రామ స్థాయిలోనూ తన నెట్‌వర్క్‌ను విస్తరిస్తుండడం గమనార్హం. మండలస్థాయి ప్రజాప్రతినిధులు జడ్పీటిసిలు, ఎంపిపీలు, కౌన్సిలర్లు ఇప్పటికే స్థానిక సంస్థల ఎమ్మెల్సీ 'పోచంపల్లి'కి సన్నిహితంగా వుండడం కలిసొచ్చే అంశం. ఈ క్రమంలో వచ్చే ఎన్నికల నాటికి తన అవకాశాలను మెరుగుపరుచుకోవడానికి అన్ని కోణాల్లో 'పోచంపల్లి' తనదైన శైలిలో పావులు కదుపుతున్నారు. పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆశీస్సులుండడంతో ప్రజాప్రతినిధులు ఈ విషయంలో 'పోచంపల్లి' వైపునకు మొగ్గే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

## మట్టెవాడ సీఐగా వెంకటేశ్వర్లు

**నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి**

వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో టాస్క్‌ఫోర్స్ ఇన్స్‌పెక్టర్ ఎస్ వెంకటేశ్వర్లును మట్టెవాడ సీఐగా నియమిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఎవి రంగనాథ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## మంచినీటి వసతి కల్పించాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్ వెంకటరాణిసిద్ధు

**నవతెలంగాణ-భూపాలపల్లి**




భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి అన్ని వార్డుల్లో ప్రజలకు మంచినీటి కొరత లేకుండా వసతులు కల్పించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్ధు సూచించారు బుధవారం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన మునిసిపల్ సాధారణ సర్వసభ్య సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. రానున్న వేసవి దృష్ట్యా ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఆదేశానుసారం ఇప్పటికే భూపాలపల్లి పట్టణంలో వివిధ వార్డులలో కొత్తగా బోర్లు ఏర్పాటు చేయ డంతో పాటు కొన్నింటికి మరమ్మతులు చేపట్టడం జరిగిం దన్నారు. నీటి సమస్య తీవ్రంగా ఉన్నచోట వాటర్ టాంకర్ లతో నీరు సరఫరా చేయాలన్నారు. ఆటోనగర్ ఏర్పాటు కోసం అనువైన స్థలం గుర్తించాలని ఆదేశించారు. మున్సి పల్ కమిషనర్ అవినాష్, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, మునిసిపల్ మేనేజర్ స్వామి, మునిసిపల్ ఇంజినీర్ రోజా రాణి, మునిసిపల్ ఆర్ఐ భాస్కర్, సుభాష్ పాల్గొన్నారు.



## ఏప్రిల్ చివరికల్లా పూర్తి చేయాలి : కలెక్టర్

**నవతెలంగాణ - ములుగు**

ఇంటిగ్రెటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్ (ఐడిఓసీ) నిర్మాణ పనులలో వేగం పెంచి ఏప్రిల్ నెలాఖరులోగా సి బ్లాక్ గ్రౌండ్ ఫ్లోర్, మొదటి స్లాబ్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పక్కన ఇంటిగ్రెటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణ పనుల పురోగతిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఐడీఓసీ పనులను పరిశీలించారు. గ్రౌండ్ లెవెల్ లో జరుగుతున్న ఏ,బి,సి, బ్లాక్‌ల పనులు పూర్తి చేయా లని అన్నారు. వర్షాకాలంలో పనులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. అత్యాధునిక హంగులతో కార్పోరేట్ ఆఫీస్ గా ఐడిఓసిని తీర్చిదిద్దాలని అన్నారు. అనంతరం ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో జరుగుతున్న వాచ్‌మేన్ రూమ్ పనులను పరిశీలించి వెంటనే ఉపయోగంలోకి తీసుకురావాలని అన్నారు. వర్షపు నీరు వృధాగా వెళ్లకుండా ప్రాంగణంలో ఇంకుడు గుంత నిర్మించాలని ఆదేశించారు. ముందు ఖాళీ స్థలంలో మంచి మొక్కలు నాటడమే కాకుండా, సిమెంటు బెంచ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. వాహనాలు పార్కింగ్‌కు చర్యలు తీసుకోవాలన్నారు. తహసిల్దార్ సత్యనారాయణస్వామి, ఇంజినీర్ విష్ణు, ఆర్ఐ విజేందర్, సర్వేయర్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు : కలెక్టర్

**నవతెలంగాణ-భూపాలపల్లి**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశాన్ని బుధవారం సంబంధిత అధికారులతో నిర్వహించి కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో జాతీయ రహదారుల, ఆర్అండ్‌బీ రోడ్లు, పంచాయతీ రోడ్ల వద్ద ఉన్న, మున్సిపాలిటీ పరిధి ఆక్రమణలను పూర్తిస్థాయిలో తొలగించాలని ఆదేశించారు. జిల్లా పరిధిలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ప్రతి వారం ఒకరు చనిపోతున్నారని, 2021లో 51 మంది, 2022లో 75మంది మరణించారన్నారు. దీని నివార ణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్‌లు గుర్తించి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో జాతీయ రహదారి 353 పరకాల నుంచి కాళేశ్వరం గల రోడ్డుకు ఇరువైపులా ట్రక్ పార్కింగ్ ఏర్పాటు చేయుటకు పార్కింగ్ స్థలాలు, ఫూట్ ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటుకు కమిటీ ఏర్పాటు చేసి ప్రతిపాదనలు తయా రుచేసి జాతీయ రహదారుల అధికారులకు సమర్పించాలని ఆదేశించారు. ప్రస్తుతం రేడియం స్టిక్కర్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో ఉన్న పట్టణాలలో రోడ్డు పై ఉన్న అనవసర బ్యానర్లు, ఫ్లెక్సీలు తొలగించాలని సూచించారు. జిల్లాలోని ప్రతి విద్యాసంస్థలో రోడ్డు భద్రత ప్రమాణాల పై అవగాహన కల్పించాలని సూచించారు. రోడ్డు నిబంధనల పాటింపు పై ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ సురేందర్రెడ్డి, జిల్లా రవాణా అధికారి వేణు, మున్సిపల్ కమిషనర్ అవినాష్, ఆర్అండ్‌బీ ఈఈ వెంకటేష్, ఆర్‌టిసి డిఎం, తదితరులు పాల్గొన్నారు.



## శభాష్ పోలిస్....

- 22 రోజుల్లోనే రూ.7లక్షల బంగారం రికవరీ : సీఐ

**నవాతెలంగాణ-వెంకటాపురం**

ఈ నెల 2న తాళం వేసి గుడిలోపూజకు వెళ్లిన విషయం తెలుసుకొని కిటికిలో నుండి దూరి రూ.7లక్షల బంగారం వస్తువులను దోచుకెళ్లారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసును ఛాలెంజ్ గా తీసుకున్న పోలీసులు 22 రోజుల్లోనే కేసును ఛేదించారు. రూ.7 లక్షల విలువైన బంగారం వస్తువులను స్వాధీనం చేసుకొని నిందితున్ని రిమాండ్‌కు తరలించారు. బుధవారం స్థానిక పోలీస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ కాగితోజు శివప్రసాద్ ,ఎస్సై కొప్పుల తిరుపతితో కలిసి వివరాలు వెల్లడించారు. శివాలయం సమీపంలో ప్రధాన రహదారిపై వాహనాలు తనిఖీ చేపట్టారు. చేతిసంచి తో అటుగా వస్తున్న వ్యక్తి పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా పోలీసులు పట్టుకుని తనిఖీ చేశారు. కొన్ని బంగారు ఆ భరణాలను గుర్తించి ఆరా తీయగా ఏటూరునాగారం మండలం రవికుమార్‌గా తేలింది. వెంకటాపురం మండలంతో పాటు మంగపేట మండలంలో పలు దొంగ తనాలకు పాల్పడ్డట్లు నేరం ఒప్పుకున్నాడు. అతని నుంచి రూ.7లక్షల విలువైన బంగారం ఆభరణాలు, వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. దొంగ తనాలకి పాల్పడ్డ వ్యక్తిని కోర్టులో హాజరు పరుస్తున్నట్లు సీఐ తెలిపారు. ఎవరైనా పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్తే పోలీసులకు, సమీప వ్యక్తులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఆ ప్రాంతాల్లో పోలీసుల గస్తీ ఏర్పాటు చేస్తామని సీఐ శివప్రసాద్ తెలిపారు.



## ఎడారిగా... సమ్మక్క సాగర్ దిగువ ప్రాంతాలు

**నవతెలంగాణ-కన్నాయిగూడెం**

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల పరిధి తుపాకులగూడెంలోని సమ్మక్క సాగర్ బ్యారేజ్ కింది ప్రాంతాలు ఎడారిగా మారాయి. భూగర్భ జలాలు అడుగంటడంతో బోర్ల ద్వారా నీరు తక్కువగా వస్తోంది. ఇప్పటికే రైతులు నీటి ఎద్దడి సమస్యను ఎదుర్కొంటున్నారు. సమ్మక్క సాగర్ బ్యారేజ్ వద్ద 59 గేట్లు పూర్తిగా మూయడంతో దిగువ మండలాలైన కన్నాయిగూడెం వాజేడు, వెంకటాపూర్, ఏటూర్ నాగారం మంగపేట, క్రింది ప్రాంతాలకు నీటి చుక్క వెళ్లడం లేదు. దీంతో నీటి బోర్లు అడుగంటడమే కాకుండా పశువులకు, పక్షులకు నీరు లేని పరిస్థితి ఏర్పడుతోంది. అలాగే సమ్మక్క సాగర్ బ్యారేజ్ వద్ద 59 గేట్లు పూర్తిగా మూయడంతో 76మిల్లీ మీటర్ల నీటిమట్టం ఏర్పడింది. దీంతో దేవాదుల ఇంటెక్ వెల్ ద్వారా ఎగువ ప్రాంతాలకు నీటిని పంపిణీ చేస్తున్నారు. కానీ కింది ప్రాంతాలకు నీరు లేకపోవడంతో దిగువ ప్రాంతాల ప్రజలకు నీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి దిగువ ప్రాంతాలకు నీటిని వదలాలని దిగువ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# ప్రణాళికాబద్ధంగా 10వ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ

- రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**నవతెలంగాణ-భూపాలపల్లి/ములుగు**





జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. పదవ తరగతి పరీక్షల నిర్వహణపై బుధవారం విద్యాశాఖ సెక్రెటరీ వాకాటి కరుణ, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీ దేవసేన ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇంటర్ పరీక్షలను అధికారులు విజయవంతంగా నిర్వహించినందుకు అభినందనలు తెలిపారు. ఏప్రిల్ 3 నుంచి ఏప్రిల్ 13 వరకు పదో తరగతి పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. 10వ తరగతి పరీక్షలో గతంలో ఉన్న 11 పేపర్లను ప్రస్తుతం 6 పేపర్లు కు దించామని, దీని పై విస్తత ప్రచారం కల్పించాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద తప్పనిసరిగా ఏఎన్ఎం అందుబాటులో ఉండాలని మంత్రి పేర్కొన్నారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు రవాణా కోసం ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. వేసవిలో పరీక్షల నిర్వహిస్తున్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థులకు హాల్ టికెట్‌లను ఆన్‌లైన్ bse.telangana.gov. inలో ఉంచామని, డౌన్ లోడ్ చేసుకోవాలని అన్నారు. హాల్ టికెట్ ఉన్న విద్యార్థులు ఉచితంగా బస్సు లో ప్రయాణం చేయొచ్చని తెలిపారు. పరీక్ష హాల్స్ లో తాగు నీటితోపాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేసుకోవాలని, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష ఉదయం 9.30 నుంచి 12.30 గంటల వరకు జరుగుతుందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలో 3651 మంది 10వ తరగతి విద్యార్థులు పరీక్షలకు 20 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, పోలిస్ స్టేషన్ కు 8 కిలో మీటర్ల కంటే దూరంలో ఉన్న 3 పరీక్షా కేంద్రాలకు ప్రశ్న పత్రాల తరలింపు కోసం 2 రూట్లను గుర్తించామని తెలిపారు. 20 చీఫ్ సూపరింటెండెంట్, 2 ఫ్లైయింగ్ స్క్వాడ్, 200మంది ఇన్విజిలేటర్స్‌ను నియమించామని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లా ఎస్పీ సురేందర్ రెడ్డి, ఆర్‌డిఓ. శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి రామ్‌కుమార్, డీఎంహెచ్ఓ శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

ములుగు జిల్లా జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో సమావేశం హాలు నుంచి జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య, అదనపు కలెక్టర్ వైవి గణేష్‌తో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య మాట్లాడుతూ.. జిల్లాలో 115 ఉన్నత పాఠశాలలకు సంబంధించి 21 పరీక్షా కేంద్రాలలో 21 చీఫ్ సూపర్డెంట్లు 22 డిపార్ట్మెంట్ ఆఫీసర్లు విధులు నిర్వహించనున్నారని,3170 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని అన్నారు. మూడు సి సెంటర్లు ఉన్నాయని, అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు 31వ తేదీలోగా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. అన్ని వసతులు కల్పిస్తామని వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశమై మాట్లాడారు. పరీక్షల నిర్వహణలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా సరిపడా ఫర్నిచర్ ముందే ఏర్పాటు చేసుకోవాలన్నారు. విద్యార్థులకు చల్లటి మంచినీరు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సెల్ ఫోన్లు , ఇతర ఎలక్ట్రిక్ పరికరాలు పరీక్షా కేంద్రంలోకి తీసుకురాకూడదన్నారు. పరీక్షా కేంద్రాలలో పారిశుద్య చర్యలను చేపట్టాలని, నీటి పారుదల శాఖ అధికారులు పరీక్షా కేంద్రాలలో నీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. ప్రశ్నా పత్రాల స్టోరేజీ, తరలింపు, పరీక్షా కేంద్రాల వద్ద పకడ్బందీ బందోబస్తు పోలీసు శాఖ నిర్వహించాలని తెలిపారు. పరీక్ష అనంతరం పరీక్షా పత్రాల తరలింపు ప్రక్రియను పోస్టల్ అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. పరీక్షలు ప్రారంభమై ముగిసేంత వరకు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వైర్లెస్ సెట్ తో ఒక అధికారి ఎల్లవేళలా అందుబాటులో వుండాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 2 రూట్లలో ప్రశ్నా పత్రాల పంపిణీ, జవాబు పత్రాలు భద్రపరచు సమయంలో రెవిన్యూ, పోలీసు అధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని తెలిపారు. వైద్య అధికారులు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్స్, హెల్త్ కిట్స్ అందుబాటులో ఉంచాలన్నారు. విద్యార్థులు సకాలంలో హాజరయ్యేందుకు ముందస్తు కార్యాచరణతో రూట్ మ్యాపుల ఏర్పాటు ద్వారా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. విద్యార్థులకు ఇతర అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. డీఈఓ పానిని, ఆడిషనల్ ఎస్పీ ఏఆర్ సదానందం, కె అశోక్(పోస్టల్ డిపార్ట్మెంట్), డీఈ(విద్యుత్‌శాఖ) నాగేశ్వర రావు, ఆర్టీసి డిపార్ట్మెంట్ జ్యోష్న, డీఎంహెచ్ఓ అప్పయ్య, డీపీఆర్ఓ రఫీక్, ఏసిజిఈ జయదేవ పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి పెద్ద పీట : ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

**నవతెలంగాణ-మొగుళ్ళపల్లి**



గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలో కోటి యాభై నాలుగు లక్షల తొంభై వెయ్యిలతో (154.90లక్షలు) పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, నిర్మాణాలకు భూమి పూజలు చేశారు. పర్లపెల్లి గ్రామంలో గౌడ కమ్యూనిటీ హాల్, సీసీ రోడ్లు,పెద్దకోమటిపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర నిర్మాణం,గౌడ కమ్యూనిటీ హాల్,అకినపల్లి గ్రామంలో సిసి రోడ్లు, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర నిర్మాణ పనులు,ఇప్పలపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు, సీసీ రోడ్ల పనులకు శంఖుస్థాపన,నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లడుతూ పల్లెల్లో దాదాపుగా మట్టి రోడ్లు లేకుండా సీసీ రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత, లైటింగ్స్, అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. దేశంలో నిర్వహించే ఉత్తమ గ్రామ పంచాయతీల్లో మొదటి వరుసలో తెలంగాణ పల్లెలు నిలిచాయన్నారు. ప్రతి గ్రామానికి రైతు వేదికలు నిర్మించి రైతులను సంఘటితం చేసి,ఆహ్లాదకరమైన వాతావరణం కోసం పల్లె పకృతి వనాలు, క్రీడ మైదానాలు ఏర్పాటు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమన్నారు. కంటి వెలుగు ద్వారా అంధత్వ రహిత తెలంగాణ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ పాటుపడుతున్నారనానరు. పల్లె దవాఖానలు, బస్తీ దవాఖానలు నిర్మించి కరోనా లాంటి క్లిష్ట పరిస్థితులు వచ్చిన ఎదుర్కునేందుకు సిద్ధంగా ప్రభుత్వం ఆందన్నారు. రాష్ట్రం నుంచి పన్నుల రూపంలో కోట్లు తీసుకుంటున్న కేంద్రం తిరిగి రాష్ట్రానికి నిధులు ఇవ్వడంలో జాప్యం చూపడంపై అసహనం వ్యక్తం చేశారు. ఎంపీపీ యార సుజాత సంజీవరెడ్డి, జెడ్పిటిసి జోరుక సదయ్యవైస్ ఎంపీపీ రాజేశ్వర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ నరసింగరావు, డీఈ ఆత్మారావు, ఏఈ రమేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

### సమన్వయంతో పనిచేయాలి

గ్రామాల్లో దీర్ఘకాలికంగా, తాత్కాలికంగా ఉన్న సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పరిష్కరించే దిశగా పని చేయాలని ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ యార సుజాత సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలన్నారు. సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. మూడు నెలలకి ఒక్కసారి నిర్వహించే సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు తప్పకుండా హాజరవ్వాలన్నారు. వేసవి దృష్ట్యా ఇరిగేషన్, అర్ డబ్ల్యు ఎస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, నీటి కొరత లేకుండా చూడాలని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమం మండలంలో దిగ్విజయంగా కొనసాగుతున్నదని వైద్య శాఖ అధికారులను అభినందించారు. ఇప్పటివరకు మండలంలో దాదాపు 15000మందికి కంటి పరీక్షలు నిర్వహించుకోగా 13000 మందికి అద్దాలు అందివ్వడం జరిగిందని వైద్యాధికారిని నాగరాణి తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సమస్య లేకుండా చూడాలని అన్నారు. ఇటీవల కురిసిన వడగండ్ల వర్షాలతో దెబ్బతిన్న కరెంటు స్తంభాలు,కానీ ట్రాన్స్ఫార్మర్ల విషయంలో అధికారులు త్వరగా పనులు పూర్తి చేయాలని సూచించారు. దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారంగా రూ. 10000 అందిస్తున్న తరుణంలో పంట నష్టాన్ని అంచనా వేసి నివేదికలు పంపించాలన్నారు. అనంతరం మండలానికి సంబంధించిన 32 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రూ. 32 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. అనంతరం జిల్లాలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎన్నికైన పిడిసిల్ల సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి,కార్యదర్శి శ్రీకాంత్ ను మెమోంటో అందజేసి ఘనంగా సన్మానించారు. తహశీల్దార్ సుమన్, జెడ్పిటిసి జోరుక సదయ్య, పిఏసీఎస్ చైర్మన్ నరసింగరావు, వైస్ ఎంపీపీ రాజేశ్వరరావు, ఎంపీడీవో కృష్ణవేణి పాల్గొన్నారు.

## జీసీసీ ములుగు నూతన డైరెక్టర్స్‌కు డీఎం సత్కారం

**నవతెలంగాణ - ములుగు**



ములుగు గిరిజన ప్రాథమిక సహకార సంఘం నూతన డైరెక్టర్స్‌ను జీసిసి ఏటూర్‌నాగారం డివిజన్ మేనేజర్ ప్రతాపరెడ్డి, ములుగు మేనేజర్ ర్యాకం శ్రీనివాస ఘనంగా సన్మానించారు. సంఘం తొమ్మిదవ సర్వసభ్య సమావేశం ఇంచర్ల జీసిసి బ్యాంకులో బుధవారం నిర్వహించారు. నూతన డైరెక్టర్స్ దనసరి సమ్మక్క జగ్గన్నపేట, వంక కొంతమ్మ జగ్గన్నపేట, చింత వెంకన్న కర్లపల్లి, పోరిక వెంక్రాం చిన్న అన్నంపల్లి, బానోత్ మంగ్య గాంధీనగర్ లను సొసైటీ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. సొసైటీ డైరెక్టర్లు మాట్లాడుతూ.. మొద్దుల గూడెంలో నూతనంగా పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసి గిరిజనులకు ఉపయోగకరంగా ఉంచా లని అన్నారు. వరి కొనుగోలు కేంద్రాలు గాంధీనగర్, జగ్గన్నపేటలో కొత్తగా సొసైటీ ద్వారా ఏర్పాటు చేసి కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలని కోరారు. శ్రీనివాస్, మేనేజర్ సొసైటీ కార్యకలాపాల నివేదిక సమర్పించారు. బి యాకయ్య సొసైటీ జమా ఖర్చులు, యుత పుల్లయ్య పెట్రోల్ బంకుల అమ్మకాల నివేదిక సమర్పించారు. వరలక్ష్మి సేల్స్ విమెన్ డిఆర్ డిపో, పస్రా అటవీ ఉత్పత్తుల ధరలు తెలిపారు. రజిత సేల్స్ ఉమెన్ డిఆర్ డిపో ప్రాజెక్ట్ నగర్ ఉచిత బియ్యం పంపిణీ, నిత్యవసరాలు అమ్మకం గురించి తెలిపారు. ఇప్ప గింజలు అధికంగా సేకరిస్తే విప్పనూనె కర్మాగారం ఐటీడీఏ ద్వారా ఏర్పాటు చేయొచ్చన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని మండలాల్లో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రాజెక్ట్ అధికారి ఆదేశాల మేరకు అటవీ ఉత్పత్తుల కొనుగోలు పెంచి పరిశ్రమలు ఏర్పాటుకు తోడ్పాటు అందించాలని కోరారు. సుజాత, రజిత డాటా ఎంట్రీ ఆపరేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## విభజన హామీల ఊసేత్తని కేంద్రం..

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనం నేనీ సాంబశివరావు

**నవతెలంగాణ-భూపాలపల్లి**

బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు కావస్తున్న పునర్విభజన చట్టంలో పొందుపరిచిన హామీల ఊసే ఎత్తడం లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేనీ సాంబశివరావు అన్నారు. బుధవారం సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా పోరుయాత్ర భూపాలపల్లికి చేరుకుంది. ములుగు నుండి గణపురం, గాంధీనగర్ క్రాస్, చెల్పూర్, మంజూరు నగర్ ఫైవ్ ఇంక్లైన్ మీదుగా జయశంకర్, అంబేద్కర్ సెంటర్ల మీదుగా గణేష్ సెంటర్ నుండి హనుమాన్ టెంపుల్ నుండి 200 మంది పాదయాత్ర బృందంతో ఈ యాత్ర అంబేద్కర్ సెంటర్‌కు చేరుకుంది. అనంతరం భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లఓ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్‌తో కలిసి సాంబశివరావు పాల్గొని మాట్లాడారు. దేశంలో ఆదాని అంబానీ బడా కార్పోరేట్ కంపెనీలకు మోడీ అమ్ముడుపోయాడని మండిపడ్డారు. బయ్యారం ఉక్క ఫ్యాక్టరీ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ములుగులో గిరిజన యూనివర్సిటీ, హైదరాబాద్ కారిడార్ అనేక అనేక విభజన హామీలు నెరవేర్చడంలో కుట్రలు చేస్తుందన్నారు. ఇలాంటి మతతత్వ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్న బీజేపిని గద్దె దించడం కమ్యూనిస్టులకే సాధ్యమని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కలపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ .. భూపాలపల్లి జిల్లాలో బొగ్గు ఆధారిత ప్రాజెక్టులు నెలకొల్పాలని దాంతో నిరుద్యోగం తగ్గుతుందని అన్నారు. దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను అంగట్లో సరుకుల లాగా అమ్ముతున్నాడని అన్నారు. సింగరేణి ప్రైవేట్ పరం చేయనని చెప్పి తెలంగాణ ప్రజలను కార్మికులను మోసం చేస్తున్నాడని విమర్శించారు. ప్రశ్నించే గొంతుకులను నొక్కి వేస్తూ ఈడి, సిబిఐ విచారణల పేరుతో భయాందోళన గురి చేస్తూ తెలంగాణకు రావలసిన హక్కులను నిధులను అభివృద్ధిని అడ్డుకుంటున్నారన్నారు. బిజెపికి తెలంగాణలో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు. బీజేపిని రాబోయే రోజుల్లో గద్దె దించాలని పిలుపునిచ్చారు.సింగరేణి ఎన్నికల్లో పొత్తులు ఉండవు ఒంటరిగానే పోటీ సింగరేణి ఎన్నికల్లో ఏ పార్టీలతో పొత్తులు ఉండవని సింగరేణి ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేయడం జరుగుతుందని సాంబశివరావు స్పష్టం చేశారు. త్యాగాల చరిత్ర గలిగిన ఏఐటీయూసీని కార్మికులంతా మరోసారి గెలిపించుకుంటారని ధీమా వ్యక్తం చేశారు. భూపాలపల్లి ఎర్ర చెరువులో సుమారు 3000 మంది గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేదలందరికీ ప్రభుత్వం 58, 59 జీవో ప్రకారం పట్టాలు ఇవ్వాలని అట్లాగే పోడు వ్యవసాయం చేసుకున్న రైతులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రజల హక్కుల సాధించేంతవరకు దశల వారి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిపిఐ ఉమ్మడి జిల్లాల కార్యదర్శులు మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి విజయ సారధి రెడ్డి, జనగామ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి, హనుమకొండ జిల్లా కార్యదర్శి, కర్రె బిక్షపతి ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున్ రావు, సిపిఐ కంట్రోల్ కమిటీ సభ్యులు విశ్వేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర నాయకులు పంజాల రమేష్, బాష్మియా ,ఎస్ ఎఫ్ ఐ డబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరు జ్యోతి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొరిమి సుగుణ, ఎం సాదాలక్ష్మి, ఏఐటీయూసీ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీని గద్దె దించేందుకు సిద్ధం కావాలి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు

**నవతెలంగాణ - ములుగు**



విభజన హామీలతో పాటు నిరంకుశ విధానాలను అవలంబిస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కల్లపల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ నెల 25న బయ్యారంలో ప్రారంభం అయిన పోరు యాత్ర బుధవారం ములుగు జిల్లాలోని మల్లంపల్లి గట్టమ్మ వద్దకు చేరుకుంది. పాదయాత్రగా ములుగు జిల్లా కేంద్రంలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ సెంటర్‌లో, జంగాలపల్లి వద్ద ఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో జంపాల రవీందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు మాట్లాడారు. ములుగు జిల్లా కమలాపురంలోని బిజిపిపిఎల్‌ను నేటి వరకు తిరిగి ప్రారంభించ లేదని అన్నారు. 2014లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో ఇచ్చిన విభజన హామీలైన గిరిజన యూనివర్సిటీ, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయకపోవడం గమనార్హం అన్నారు. ప్రతీ కుటుంబానికి రూ.15 లక్షలు, ఏటా రెండు లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు మొత్తం ఆదానీ, అంబానీలకు కట్టబెడుతున్నారని అన్నారు. కుట్ర పూరితంగా పార్లమెంట్ సభ్యులను సైతం అనర్హులుగా ప్రకటించడం దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వంపై తిరుగుబాటు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పోడుభూములు, డబుల్ బెడ్రూం విషయంలో నిర్లక్ష్యం తగదన్నారు. టీఎస్పీఎస్ అవినీతి మూలంగా నిరుద్యోగ యువత పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు పరిహారంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని అన్నారు. ములుగు, భూపాలపల్లి,హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్ జిల్లా పార్టీ కార్యదర్శులు తోట మల్లిఖార్జున రావు, కొరిమి రాజ్కుమార్,కర్రె బిక్షపతి,మేకల రవి,విజయసారథి, రాజారెడ్డి,, రాష్ట్ర నాయకులు పంజాల రమేష్, నేదునూరి జ్యోతి,మండ సదాలక్ష్మి,, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్, ముత్యాల రాజు, బండి నరసయ్య కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.



## నేడు శ్రీ సీతారాముల కళ్యాణినికి సర్వం సిద్ధం

**నవతెలంగాణ-కోల్‌బెల్ట్**

నేడు శ్రీ సీతారాముల కళ్యాణం సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం సుభాష్ కాలనీలోని రామాలయాన్ని సర్వ హంగులతో సింగరేణి యాజమాన్యం సహకారంతో ఆలయ కమిటీ తీర్చిదిద్దింది. కళ్యాణ మహెూత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దెబ్బట వరప్రసాదాచార్యులు, వారి తనయుడు, చిన్న జీయర్ స్వామి శిష్యుడు అయిన వంశీకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో జరిపించనున్నారు. సీతారాముల కళ్యాణానికి కాలనీవాసులతోపాటు ప్రజా ప్రతినిధులు, సింగరేణి అధికారులు, వ్యాపారస్తులు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశమున్నందున కమిటీ సభ్యులు భారీగా అన్నదానం, బెల్లం పానకం పంపిణీకి ఏర్పాట్లు చేశారు.



## ఎమ్మెల్సీ మధుసూదనాచారికి ఆహ్వానం

**నవతెలంగాణ-గణపురం**

నేడు మండలకేంద్రంలోని శ్రీ పట్టాభి రామస్వామి దేవాలయంలో జరిగే సీతారామ కళ్యాణమహెూత్సవానికి హాజరు కావాలని బుధవారం తెలంగాణ తొలి శాసనసబాపతి ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనచారికి దేవాలయ కమిటీ డైరెక్టర్ పాశికంటి రామకృష్ణ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మామిండ్ల లక్ష్మీనరసింహ స్వామి, గంజ్జి జన్నయ్య, సన్నీ గౌడ్, రాంచంధర్ రాజకుమార్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## 'ప్రభుత్వ భూమి పేదలకు పంచాలి'

**నవతెలంగాణ-గోవిందరావుపేట**

పస్రా గ్రామంలో సర్వే నెంబర్-109లోని ప్రభుత్వ భూమిని పేదలకు ఇండ్లు, ఇండ్లస్థలాల కోసం పంపిణీ చేయాలని బీఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షుడు శనగరపు నరేష్‌కుమార్ అన్నారు. బుధవారం పస్రా గ్రామంలో మూడు నెలలుగా ఇండ్లు, ఇళ్ల స్థలాల కోసం డేరాలు వేసుకుని నివసిస్తున్న పేదలను ఆయన కలిసి మాట్లాడారు. ప్రభుత్వ భూమిలో ఇళ్ళ స్థలాల కోసం డేరాలు, గుడిసెలు వేసుకొని 3నెలలుగా నివాసం ఉంటూ ప్రభుత్వానికి అనేక సార్లు వినతిపత్రాలు సమర్పించారన్నారు. సుమారు 800మంది న్యాయమైన కోరికను అధికారులు, ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఎండి సలీమ్ , కోశాధికారి డొంక చిన్ని, గోవిందరవుపేట మండలశాఖ అధ్యక్షులు కోగిల అజయ్‌కుమార్, ములుగు మండలం అధ్యక్షులు చాగంటి రమేష్, కార్యదర్శి జన్ను శ్రీకాంత్, మీడియా జిల్లా కన్వీనర్ సంగి సందీప్, మండలశాఖ నాయకులు గడ్డం ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా విద్యార్థుల వీడ్కోలు సమావేశం

**నవతెలంగాణ-తాడ్వాయి**

మండలంలోని కాటాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు బుధవారం ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ఎండీ జాఫర్ అలీ హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులు ఉన్నత ఆశయాలు ఎంచుకొని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. అలాగే మండల కేంద్రంలోని ఇందిరానగర్ జెడ్పి హెచ్ఎస్ పాఠశాలలో, ఊరట్టం ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ సత్యనారాయణ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఎండి అక్బర్ బాషా, పిడి మదన్మోహన్, జీవన్‌లాల్, పద్మజ, సంధ్యారాణి, రాజేష్, జైపాల్, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.




## రోడ్డు పనులు ప్రారంభం

**నవతెలంగాణ-మంగపేట**

మండలంలోని బాలన్నగూడెం గ్రామపంచాయతీ నరేందర్ రావుపేట గ్రామంలో ములుగు ఎమ్మెల్యే సీతక్క చొరవతో మంజూరైన సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ అనుబంధ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, నర్రా కిషోర్, మండల ప్రధాన కార్యదర్శి అయ్యోరి యానయ్య, కాటబోయిన నర్సింహరావు, ఉపాధ్యక్షులు తూడి భగవాన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య, నర్సింహసాగర్, గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు లోకు సత్యం, గాదె శ్రావణ్ కుమార్, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి చదువుకు చేయూత

**నవతెలంగాణ-మంగపేట**




మండల కేంద్రంలోని ఎక్కటి సరోజని శేషారెడ్డి ప్రభుత్వ జూని యర్ కళాశాలలో 2021-22 విద్యా సవంత్సరం బైపిసి ఆంగ్ల మాధ్యమం మొదటి సంవత్సరంలో జిల్లా స్థాయిలో బండారు మరియ ఉత్తమ ఫలితాలు సాధించి ప్రతిభ కనబర్చింది. విద్యార్థిని ఎంసెట్‌కు దరఖాస్తు చేసుకునేందుకు రూ.1000 ప్రిన్సిపాల్ గూళ్ల వెంకటయ్య బుధవారం అందజేశారు. అనంతరం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ చదువు విజ్ఞానంతో పాటు ఉత్తమ జీవితాన్ని అందిస్తుందన్నారు. కష్టపడి చదివి ఎంసెట్‌లో మంచి ర్యాంక్ సాధించి తల్లితండ్రులకు, కళాశాలకు పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వై.రేణుకాదేవి, ఎం.సంతోష్ కుమార్, సిహెచ్.శైలేందర్, జి.సతీష్ కుమార్, ఎం.లక్ష్మణ, ఎస్.అశోక్, పి.అనిల్ కుమార్, ఎం.చిరంజీవి, కె.శ్యామ్, టి.నరేష్ పాల్గొన్నారు.







# చిరుధాన్యాల వాడకంతో మెరుగైన ఆరోగ్యం

- జిల్లా సంక్షేమ అధికారి ఈపి ప్రేమలత

**నవతెలంగాణ - ములుగు**

చిరుధాన్యాల వాడకంతో మెరుగైన ఆరోగ్యం పొంద వచ్చునని జిల్లా సంక్షేమ అధికారిని ఈపి ప్రేమ లత తెలిపారు. పోషణ పక్వాడ్, పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా బుధవారం సోషల్ వెల్ఫేర్ హాస్టల్ ములుగు లో ప్రిన్సిపల్ శారద అధ్యక్షతన కిషోరా బాలికలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎక్కువగా పోషక విలువలు కలిగిన ఆకుకూరలు, కూరగాయలు ,పప్పులు ,పండ్లు ,కందులు ,ఎగ్గు, చిరు ధాన్యాలతో పాటు బెల్లం రాగిలడ్డు, రగిజావ,మొలకెత్తిన పెసలు, బెల్లం,రొట్టెలు రోజు వారి ఆహారంలో రోజుకో రకంగా తీసుకోవడం వల్ల రక్త హీనతకు గురి కాకుండా ఉండొచ్చన్నారు. గర్భిణులు, బాలింతలు, 6నెలలు నిండిన ప్రతి బిడ్డకి తల్లి పాలతో పాటు కొద్ది కొద్దిగా పోషకాలు కలిగిన ఆహారం అందించాలన్నారు. సర్కిల్ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి, సోషల్ వెల్ఫేర్ హాస్టల్, సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్ ఏ లక్ష్మి, కాంతమ్మ పాల్గొన్నారు.

**బండారుపల్లి-1 సెంటర్‌లో**

బండారుపల్లి-1 అంగన్వాడీ సెంటర్‌లో బాలింతలకు, గర్భిణీలకు, పిల్లలకు చిరు ధాన్యాల ఆవశ్యకతను వివరిస్తూ స్టాల్ ఏర్పాటు చేశారు. స్టేట్ టీమ్ పోషన్ ఆఫీసర్ రాహుల్ , సెక్టర్ సూపర్ వైజర్ కామరున్నిసా , డిడబ్ల్యూఒ ప్రేమలత, అంగన్‌వాడి టీచర్లు కవిత, వినోద తదితరులు పాల్గొన్నారు.

### పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టి : సీడీపీఓ

**మల్హర్‌రావు :** చిన్నారులు, బాలింతలు, గర్భిణీల పౌష్టికాహారంపై అంగన్‌వాడి కేంద్రాల ఆధ్వర్యంలో ప్రత్యేక దృష్టి సారించినట్టు మహాదేవపూర్ ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ రాధిక తెలిపారు. పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా మండలంలోని వల్లెంకుంట గ్రామంలో సర్పంచ్ శనిగరం రమేష్ అధ్యక్షతన పోషణ పక్షోత్సవాలు సూపర్ వైజర్ సరస్వతి, అంగన్ వాడి టీచర్లు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడారు. పోషణ లోపంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమం అమలు చేస్తున్నారని అన్నారు. మార్చి20 నుంచి ఏప్రిల్3 వరకు కార్యక్రమం ఉంటుదని అన్నారు. ఆయాశాఖలు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని అన్నారు. చిరుధాన్యాలతో తయారు చేసిన పౌష్టికాహారాన్ని పిల్లలు, తల్లులు, బాలికలతో అందరితో కలిసి ప్రదర్శించారు. రక్తహీనతపై రక్షణ చర్యలు తీసుకునేలాగా జాగ్రత్త పడాలన్నారు. గ్రామంలో విద్యార్థులకు ఆయా పోటీలు, కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న రక్తహీనతకు చెక్‌పెట్టేలాశాఖ పరంగా చర్యలు చేపడుతున్నామన్నారు. పంచాయతీ కార్యదర్శి నరేశ్, టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

### అంగన్ వాడిల్లో సీమంతాలు

**మల్హర్‌రావు :** మండలంలోని మల్లారం గ్రామంలో అంగన్‌వాడి సెంటర్-3లో గర్భిణీలకు అంగన్‌వాడి టీచర్లు పద్మ, కాంతమ్మ ఆధ్వర్యంలో సీమంతాలు చేశారు. గర్భిణీలు ప్రతిరోజూ వ్యాయమంతోపాటు పోషకాలు లభించే పాలు, గుడ్లు,పప్పులు, ఆకు కూరలు తీసుకోవాలని సూచించారు.



### అవగాహన పెంచుకోవాలి

**నవతెలంగాణ-గోవిందరావుపేట**

స్త్రీ-శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణ పక్షం కార్యక్రమంలో తల్లులు పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలని వైస్ ఎంపీపీ సూది రెడ్డి స్వప్న అన్నారు. బుధవారం మండలంలోని లక్నవరం పంచాయతీ దుంపెల్లిగూడెం గ్రామంలో సర్పంచ్ భూక్య వాణి ఆధ్వర్యంలో అంగన్వాడి వన్ సెంటర్‌లో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైస్ ఎంపీపీ సూదిరెడ్డి స్వప్న హాజరై మాట్లాడారు. బాలింతలు తల్లులు కిషోర్ బాలికలకు చిరుధాన్యాలు వాటి ప్రాముఖ్యతను వివరించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం అంగన్వాడి టీచర్ సిహెచ్ దీప పిల్లలకు పలు పాటల పోటీలు నిర్వహించి బహుమతి ప్రదానం చేశారు. ఆకుకూరలు కూరగాయలు చిరుధాన్యాలను వేదికపై ఉంచి ప్రతి ఒక్కొక్క ఆహారంపై అవగాహన కల్పించారు.

### చిరుధాన్యాల ఆరోగ్యానికి ఎంతో మేలు

**చిట్యాల:** చిరుధాన్యాలతో ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుందని సూపర్వైజర్ జయప్రద అన్నారు బుధవారం మండలంలోని కైలాపూర్ జూకల్ గ్రామాలలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. కైలాపూర్‌లో సర్పంచ్ శ్వేత పాల్గొన్నారు. సూపర్వైజర్ జయప్రద చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు అనంతరం పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం జూకల్ గ్రామంలోని ఎస్సీ బాలికల హాస్టల్‌లో పోషణ పక్షం వేడుకలు నిర్వహించారు. హాస్టల్ పిల్లలతో ప్రతిజ్ఞ చేయించారు హెచ్‌ఎం దశరథం, సీఏ రాజయ్య, గ్రామ సెక్రెటరీ అంగన్వాడీ టీచర్స్ కరుణ, రజిత సరిత, కవిత తదితరులు పాల్గొన్నారు.

**మహాదేవపూర్ :** మండలంలోని అన్నారం గ్రామంలో అంగన్వాడి కేంద్రాలలో సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో బుధవారం పోషన్ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, తల్లులకు సిరిధాన్యాలు ఉపయోగంపై అవగాహన కల్పించారు. పోషన్ పక్వాడ్‌పై ప్రతిజ్ఞ,అన్నప్రాసన చేయించారు. సర్పంచ్ వేమునూరు రమాదేవి చంద్రశేఖర్, ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య, అంగన్వాడి టీచర్లు శ్రీలత స్వరూప, సుశీల, ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

**కాటారం :** కాటారం మండలంలోని అంకుషాపూర్, బయ్యారం, కొత్తపల్లి గ్రామాలలోని అంగన్వాడి సెంటర్లలో పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిడిపిఓ రాధిక, ఆ గ్రామాల సర్పంచులు పాల్గొని స్కూల్ పిల్లలతో పాటు తల్లిదండ్రులకు హ్యాండ్ వాష్ తో పాటు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అన్నప్రాసన, సీమంతాలు నిర్వహించారు. అంగన్వాడీ సూపర్వైజర్ అరుణ, అంకుశ పూర్ సర్పంచ్ సుమలత, అంగన్వాడీ టీచర్లు, అయాలు, తదితరులు పాల్గొన్నారు.









**మహాముత్తారం :** మండలంలోని ములుగు పల్లి గ్రామ పంచాయతీ అంగన్వాడీ సెంటర్‌లో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ పాల్గొన్నారు. సిడిపిఓ రాధిక అవగాహన కల్పించారు. అంగన్వాడి టీచర్లు,, అయాలు, పిల్లల పంచాయతి సెక్రటరీ లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

### పోషకాహారం కిట్లు అందజేత

**వెంకటాపురం :** మండలంలోని బాలింతలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పోషకాహారం కిట్లను బుధవారం అందజేశారు. సీడీపీఓ కె.ముత్తమ్మ బాలింతలు తీసుకో వాల్సిన పోషకాల పై అవగాహన కల్పించారు. తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ బాబు, సూపర్వైజర్ పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే పోషక పక్షం లక్ష్యం

- అంగన్‌వాడీ సూపర్వైజర్లు అరుణ, రజిత

**నవతెలంగాణ-భూపాలపల్లి**

గర్భిణులు బాలింతలు, చిన్నారుల్లో పౌష్టికాహార లోపం అధిగమించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ పక్వాడా (పోషణ పక్షం) నిర్వహిస్తున్నారని అంగన్వాడి సూపర్వైజర్లు వనపర్తి అరుణ, పరుపాటి రజితలు అన్నారు. బుధవారం భూపాలపల్లి మండలంలోని పెద్దాపూర్ ,బావు సింగ్ పల్లి గ్రామాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. లబ్దిదారులు, తల్లులకు పోషణ విలువలు, అదనపు ఆహార విశిష్టత, తల్లి పాల ఆవశ్యకత, రక్తహీనత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ పోషణ పక్షోత్సవాలు ఈనెల 31వ తేదీ వరకు కొనసాగుతాయన్నారు. సంపూర్ణ ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా సరైన పోషణ, పౌష్టికాహారం, తాగునీరు పరిశుభ్రతపై అంగన్‌వాడీ టీచర్లు అధికారులు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందే సేవలను



పూర్తిస్థాయిలో లబ్దిదారులకు తెలియపరిచేలా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. చిన్నారులు, కిశోర బాలికలు, బాలింతలను పోషకాహారలోపం నుంచి విముక్తులను చేయడం ఆరోగ్యవంతులను చేయడానికి దోహదపడుతుందన్నారు. పెద్దాపూర్ గ్రామ ఉపసర్పంచ్ మామిండ్ల భాగ్యలక్ష్మి వార్డు సభ్యులు గట్టు ప్రవళిక, సి ఏ లు తోడేటి సునీత, వడ్లకొండ సునీత, వివో కన్నూరి రజిత, పెద్దాపూర్ అంగనవాడి టీచర్ మామిండ్ల విజయలక్ష్మి, పెరికపల్లి అంగన్వాడీ టీచర్ పోలాడివెంకట రమాదేవి, బావు సింగ్ పల్లి అంగన్వాడి టీచర్ అజ్మీర వనిత, లక్ష్మీ పూర్ టీచర్ కండెల లక్ష్మి, గర్భిణీలు, తల్లులు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీపై అనర్హత రాజ్యాంగ విరుద్ధం

- పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్‌గౌడ్

**నవతెలంగాణ -తాడ్వాయి**

కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వంపై అనర్హత వేటు వేయడం రాజ్యాంగ ప్రాథమిక సిద్ధాంతాలకు విరుద్ధమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తాడ్వాయి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) చైర్మన్ పులి సంపత్ గౌడ్ విమర్శించారు. ఈ సందర్భంగా పులి సంపత్ గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలను తగ్గించడాన్ని ఇది ఎత్తిచూపుతున్నదని, ఇది ఖండించదగిన చర్య అని ఆయన మండిపడ్డారు. ప్రశ్నిస్తే అక్రమ కేసుల ? అవినీతిని నిలదీస్తే అన ర్హతవేటులా ? ఇది ప్రజాస్వామ్యమా లేక మోదీ స్వామి అని ధ్వజమెత్తారు. కేరళలోని వాయనాడ్ పార్లమెంట్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహి స్తున్న రాహుల్ గాంధీని సూరత్ కోర్టు గత గురు వారం పరువునష్టం కేసులో దోషిగా తేల్చిందని, ఆ తర్వాత రోజే రాహుల్ లోక్‌సభ సభ్యత్వంపై



వేటు పడిందని పూరితంగా ఓ పథకం ప్రకారం ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం రాజ్యాంగ ప్రాథమిక సిద్ధాంతాలకు విరుద్ధమని, ఇక్కడ ప్రజాస్వామ్య విలువలు దెబ్బతింటున్నాయని, ఇది అందరూ ప్రజాస్వామ్యవాదులు, మేధా వులు, ప్రతిపక్ష నేతలు ఖండించాలని ఆయన పేర్కొన్నారు.



## ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

**నవతెలంగాణ-గోవిందరావుపేట**

మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని బుధవారం గ్రామ కమిటీ అధ్యక్షులు నర్రా శివప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన జెండా పండుగ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి సురవరపు వెంకటరామయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం తీసుకురావడానికి కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని సూచించారు. మండల అధ్యక్షులు జంపాల సత్యనారాయణ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. గతంలో వెనుకబడిన తరగతులు కులాలకు న్యాయం జరిగింది అంటే అది తెలుగుదేశం పార్టీ హయాంలోనేనని అన్నారు. గోవిందరావుపేట మండలం పార్టీకి కంచుకోటల ఉండేదని, తిరిగి పార్టీకి తిరిగి గుర్తింపు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు గుర్రం వేణు సింహబలుడు శివుడి వెంకటరెడ్డి పెండుర్తి శివాజీ చుండూరు మురళి తదితరులు పాల్గొన్నారు.



## ఎగ్జామ్ ప్యాడ్‌లు, పెన్నులు పంపిణీ

**నవతెలంగాణ- కాటారం**

కాటారం మండలం గంగారం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు బుధవారం బిజెపి కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బండం మల్లారెడ్డి ఎగ్జామ్ ప్యాడ్ లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మల్లారెడ్డి మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఎస్ఎస్సి పరీక్షలకు విద్యార్థిని విద్యార్థులు చాలా కష్టపడి చదివి తల్లిదండ్రులకు టీచర్లకు స్కూలుకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. బంగారు భవితకు పునాది అయినటువంటి పదవ తరగతి పరీక్షలు బాగా రాయాలని రాబోయే రోజుల్లో మీరు ఉన్నత స్థాయికి ఎదిగి అనేక సేవా కార్యక్రమాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరుణ్,రమేష్ స్కూల్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.




## సీపీఆర్‌తో గుండెపోటు మరణాలు నిరోధించొచ్చు : వైద్యులు సుకుమార్, మధు

**నవతెలంగాణ-గోవిందరావుపేట**

హఠాత్తుగా వచ్చే గుండెపోటు మరణాలను సీపీఆర్ ద్వారా నిరోధించవచ్చని పస్రా, గోవిందరావుపేట పీహెచ్‌సీల ప్రధాన వైద్యులు సుకుమార్ మధు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సీపీఆర్‌పై ప్రజలకు ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం రైతు వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడారు. సీపీఐఆర్‌పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని అన్నారు. గుండెపోటుకు గురైన వ్యక్తి చాతిపై పదేపదే నొక్కడం ద్వారా మామూలు స్థితికి చేరుకోగలడని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆండీఓ నాగ పద్మజ, తాసిల్దార్ అల్లం రాజకుమార్ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎంపీఓ సాజిదా బేగం, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## బాలల హక్కులను పరిరక్షించాలి

**బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ ఎం శైలజ**

**నవతెలంగాణ-గణపురం**

బాలల హక్కుల పరి రక్షణ కోసం గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీ కృషి చేయాలని బాలల పరిక్షణ విభాగం సోషల్ వర్కర్ ఎం శైలజ అన్నారు. బుధవారం మండలంలో బుర్రకాయల గూడెంలో సర్పంచ్ కాలియా రజిత బాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన గ్రామస్థాయి పరిరక్షణ కమిటీ సమావేశం లో వారు మాట్లాడారు. ఎక్కడైన బాలల హక్కులకు భంగం కల్పించినట్లయితే చట్ట పరమైన చర్యలుంటాయన్నారు. బాలల సంరక్షణ కోసం గ్రామస్థాయి కమిటీలు పనిచేయాలన్నారు. వివిధ భాగాలకు చెందిన 15 మంది సభ్యులతో ఏర్పాటు చేసిన కమిటీ బాలల సమస్యల కోసం పనిచేయాలన్నారు. ప్రతి నెల సమావేశం ఏర్పాటు చేసి బాలల సమస్యలు లేకుండా చూడాలని తెలిపారు. పిల్లలకు ఏమైనా సమస్యలు ఎదురైతే 1098 టోల్ ఫ్రీ నెంబర్ సమాచారం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ లక్ష్మి, ఉపాధ్యాయురాలు శివరాణి, ఆశ వర్కర్ లక్ష్మి, పాఠశాల చైర్మన్ శ్రీను పాల్గొన్నారు




## 100శాతం ఉత్తీర్ణత సాధించాలి : జెడ్పీటీసీ

**నవతెలంగాణ-చిట్యాల**

రానున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించాలని జెడ్పిటిసి సాగర్ అన్నారు. బుధవారం మండలంలోని నైన్‌పాక గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు స్టేషనరీని అందజేత కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు. జడ్పిటిసి హాజరై విద్యార్థులక స్టేషనరీ అందించారు. రానున్న పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మెన్ నందికొండ దేవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### పేదలకు వరం సీఎంఆర్ఎఫ్ : జెడ్పీటీసీ సాగర్

ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేదలకు వరం లాంటిదని జెడ్పిటిసి సాగర్ అన్నారు. బుధవారం మండలంలోని జూకల్ గ్రామంలో ఇద్దరు లబ్దిదారులకు మంజూరైన రూ.71,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారుల ఇంటికి వెళ్లి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పేద ప్రజలు ఆరోగ్యంగా ఉండటమే ఎమ్మెల్యే గండ్రవెంకటరమణా రెడ్డి ధ్యేయమని అన్నారు. నిరుపేదలకు ఆర్థిక భారం కాకుండా వైద్యానికి అయ్యే ఖర్చులను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్ళి చెక్కులను అందిస్తున్నారని తెలిపారు. జూకల్ సర్పంచ్ పుట్టపాక మహేందర్, ఎంపీటీసీ జంబుల తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షులు కొడరి రవి, ఉప సర్పంచ్ చాడ ఆనంద్‌రెడ్డి, నాయకులు పిట్ట సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## చెల్పూర్ అంగడి వేలం రూ.లక్షా 90 వేలు

**నవతెలంగాణ-గణపురం**

మండలంలోని చెల్పూర్ గ్రామపంచాయతీ అంగడి వేలం రూ.లక్ష 90 వేలకు బత్తిని శివశంకర్ గౌడ్ దక్కించుకున్నట్లు సర్పంచ్ నడిపల్లి మధుసూదన్ రావు, కార్యదర్శి హరిచంద్రరెడ్డి తెలిపారు. బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో అంగడి వేలం జరగగా పాటలో ఆరుగురు హాజరయ్యారన్నారు. గతంలో రూ.లక్ష60వేలకు వేలం పాడగా, ఈ సంవత్సరం రూ.లక్ష90 వేలకు మండల కేంద్రానికి చెందిన బత్తిని శివశంకర్‌గౌడ్ దక్కించుకున్నట్లు తెలిపారు.

## పోలిస్టేషన్‌లో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం

**నవతెలంగాణ - కాటారం**



కాటారం పోలీస్ స్టేషన్ లో సిఆర్పిఎఫ్ జి 58 బెటాలియన్ ఆధ్వర్యంలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం బుధవారం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రా మాలకు చెందిన క్రీడాకారులకు టీషర్ట్స్, మహిళలకు కుట్టు మిషన్స్, విక లాంగులకు సైకిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ యువత చెడు మార్గంలోకి వెళ్ళవద్దని, మద్యానికి మాదకద్ర వ్యాలకు దూరంగా ఉండాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో కాటారం సిఐ రంజిత్ రావు, సిఆర్‌పిఎఫ్ డిఎస్‌పి కోమల్ ప్రీతి కౌర్, ఎస్సై శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై ఫిర్యాదుతో నోటీసులు జారీ

**నవతెలంగాణ-వాజేడు**

తమ గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని అడిగి నందుకు సర్పంచ్ నోటీసులు జారీ చేసిన సంఘటన వాజేడు మండలంలో చోటుచేసుకుంది. పేరూరు పంచాయతీలో వీధి రోడ్లు సక్రమంగా లేవని, రోడ్ల మీద బురద నీరు చేరడంతో దుర్వా సన వెద జల్లుతుందని పలుమార్లు గ్రామ పంచాయితీకి, మండల అధికారులకు మొర పెట్టుకున్న ఫలితం లేదని వాపోయారు. సమ స్యలపై కథనాలు వివిధ పత్రికల్లో ప్రచురించగా అగ్రహించి సమ స్యలు చెప్పు కోవటానికి వెళ్లిన వారికే నోటీసులు జారీ చేసి జరి మానా వేసి కేసులు సైతం పెడతానాని బెదిరింపులకు దిగినటట్లు బాధితులు తెలిపారు. దీని పై మండల అధికారుల స్పందించి సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని, లేదంటే జిల్లా కలెక్టర్‌కు విన్న వించుకుంటామని బాధితులు తెలిపారు.

# రోడ్డు కోసం జెడ్పీ చైర్‌పర్సన్ కాళ్లు పట్టుకున్న మహిళ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మైలారం గ్రామంలో ఎనిమిదవ వార్డులో తమ ఇండ్లకు వెళ్లడానికి రోడ్డు వేయించాలని పల్లెబోయిన లక్ష్మి వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ కాళ్లపై పడి వేడుకుంది. గ్రామంలో ఎస్సీ కార్పొరేషన్ పథకాలపై అవగాహన సదస్సులో బుధవారం జెడ్పీ చైర్ పర్సన్ పాల్గొని తిరిగి వెళుతుండగా లక్ష్మి తన గోడును వెళ్లబోసుకుంది. తమ కాలనీలో ఉన్న అధికార పార్టీ నాయకులు రోడ్డును ఆక్రమించేలా ప్రహరీ గోడ నిర్మాణాలు చేపట్టారని, ఈ విషయాన్ని స్థానిక సర్పంచి, గ్రామ పెద్దల దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కారం కాలేదని తెలిపింది. ఇప్పటికైనా తమరు స్పందించి కాలనీకి సీసీ రోడ్డు వేయాలని వేడుకుంది. దీంతో స్పందించిన జడ్పీ చైర్ పర్సన్ మరొకసారి గ్రామానికి వచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చింది.




నవతెలంగాణ

3

హనుమకొండ, వరంగల్

గురువారం 30 మార్చి 2023






# బాధితుడికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-దుగ్గొండి



మండలంలోని పీ.జీ తండా గ్రామ సర్పంచ్ నునావత్ మంగమ్మ భర్త కోబల్ సింగ్ అనారోగ్యంతో హన్మకొండలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బుధవారం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి స్పందించి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు సుకిన రాజేశ్వరరావు, ఆర్ఎస్ఎస్ జిల్లా నాయకులు కాట్లభద్రయ్య మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ ద్వారా రూ.25 వేలు ఆర్థిక సహాయం అందించారు.

# కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి

## సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి



నవతెలంగాణ-హన్మకొండ

నగరంలో రెస్టారెంట్ బార్‌ల్లో పనిచేస్తున్న కార్మికులకు నెలకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని సీఐటీయూ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి డిమాండ్ చేశారు. కనీస వేతనాల పెంపు, నిత్యావసర ధరల పెరుగుదలను అరికట్టాలని, నాలుగు లేబర్ కోడ్స్, విద్యుత్ సవరణ బిల్లు-2022 రద్దు చేయాలని అందరికీ ఉద్యోగ బాధ్యత కల్పించాలని, నిరుపేద కార్మికులకు గృహ వసతి కల్పించాలని, అఖిలభారత సీఐటీయూ, అఖిలభారత రైతుసంఘం, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం, ఆధ్వర్యంలో దేశవ్యాప్త పిలుపులో భాగంగా మజ్దూర్‌కిసాన్ సంఘర్ష్ ర్యాలీని జయప్రదం చేయాలని బుధవారం హనుమ కొండ అశోకజంక్షన్ కూడలిలో హోటల్ కార్మికుల ఆధ్వర్యంలో ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన సారంగపాణి మాట్లాడుతూ కార్మిక హక్కులు కార్మిక చట్టాలరక్షణ నాలుగు లేబర్ కోడ్స్ రద్దు విద్యుత్ సవరణ బిల్లు 2022 ఉపసంహరణ ప్రజా పంపిణీ వ్యవస్థ విస్తరింపు చేయాలని అదేవిధంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం గత 8ఏళ్లుగా దేశంలోని అమలు చేస్తున్న కార్పొరేట్ మతోన్మాద అనుకూల విధానాలను రైతుకార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తక్షణమే విరమించుకోవాలని అఖిలభారత సంఘాల పిలుపులో భాగంగా ఏప్రిల్ 5న జరుగు మద్దూర్ కిసాన్ సంఘర్షణ ర్యాలీ జయప్రదం చేయడం కోసం వివిధ సంస్థల్లో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులందరు పెద్ద సంఖ్యలో తరలిరావాలని చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హోటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు అలగరి సుబ్రహ్మణ్యం, డి భద్రయ్య, గట్టుపల్లి సునీల్, మంద సంజీవ్, రాజు, శంకర్, హోటల్ కార్మికులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు మంచి భవిష్యత్తుకు పునాది

## పరకాల మున్సిపల్ కమిషనర్ శేషు

నవతెలంగాణ-పరకాల



విద్యార్థులు ఇష్టంతో కష్టపడి మంచిఫలితాలు సాధిస్తే బంగారు భవిష్యత్తుకు పునాది ఏర్పడుతుందని మున్సిపల్ కమిషనర్ శేషు అన్నారు. బుధవారం ఎస్సార్ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవార్డుల ప్రధాన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పే మంచి మార్గాన్ని ఎంచుకొని ఉత్తమమైన ఫలితాల కోసం చదవాలని ఆ చదివే రేపటి మీ భవిష్యత్తుకు పునాది అవుతూ ఉన్నత స్థాయిలో నిలబడతారన్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ మాట్లాడుతూ గత 15 రోజుల క్రితం ఎస్సార్ పాఠశాలల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్టులు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు, ఎగ్జామ్స్ ప్యాడ్స్ ను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బొచ్చుకళ్యాణ్, తరుణ్, మడికొండ ప్రశాంత్, ఈశ్వర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస రామానుజంను ఆదర్శంగా తీసుకోవాలి

నవతెలంగాణ-ఎన్జీవోస్‌కాలనీ



ప్రముఖ ప్రఖ్యాతిగాంచిన గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్‌వంటి గొప్ప వ్యక్తిత్వాన్ని నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని కేయూ పాలక మండలిసభ్యులు ప్రొఫెసర్ చంద్రమౌళి పేర్కొన్నారు. బుధవారం జాతీయ గణితశాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పింగిళి మహిళ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు గణితశాస్త్రంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ చంద్రమౌళి నేటి సమాజంలో గణిత శాస్త్ర అవశ్యకతను గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ సైన్స్‌సెంటర్ ప్రొజెక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఈర్ల రాకేష్, కళాశాల గణిత విభాగ అధిపతి డాక్టర్ బి.మాధవి. సైన్స్ సెంటర్ సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, సబిత, దీపిక, స్టాటిస్టిక్స్ విభాగ అధిపతి ఐ.మంగమ్మ, కరుణశ్రీ, సీఓఈ డాక్టర్ రామకష్ణారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనుల పరిశీలన

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని గంగిరేణిగూడెం గ్రామంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలను బుధవారం వరంగల్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి సందర్శించి పరిశీలించారు. పనుల పురోగతిని స్థానిక సర్పంచ్ శానం మంజులా పరమేష్, వైస్ ఎంపీపీ రామిశెట్టి లతా లక్ష్మారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నిరుపేదలకు సొంతింటి కల నెరవేరడానికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టాడని తెలిపారు. సీఎం కేసీఆర్ పేదల పక్షపాతిఅని, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# బాలాజీనగర్‌లో బాలుడి కిడ్నాప్

నవతెలంగాణ-కాశిబుగ్గ

నగరంలోని ఏనుమాముల పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాజీ నగర్ ప్రాంతానికి చెందిన బాలుడు కిడ్నాప్ కలకలం రేపింది. కిడ్నాప్ కు సంబంధించిన వివరాలను బుధవారం ఏనుమాముల సిఐ మహేందర్ వెల్లడించారు. బీహార్ కు చెందిన దీనాపాశ్వాన్-పూనంకుమారి దంపతులు మూడు నెలల క్రితం బ్రతుకు తెరువు కోసం వరంగల్ నగరానికి వచ్చి బాలాజీ నగర్ లో ఇల్లు అద్దె తీసుకొని ఉంటున్నారు. వీరికి ఏడాది వయసు గల రిహాన్స్ రాజ్ అనే కుమారుడు ఉన్నాడు. దీనపాశ్వాన్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో కూలీగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. బీహార్ ప్రాంతానికి చెందిన రాహుల్ అనే వ్యక్తి బ్రతుకు తెరువు కోసం నెల రోజుల క్రితం నగరానికి వచ్చి బాలాజీ నగర్‌లో దీన పాశ్వాన్ ఇంటి సమీపంలో అద్దెకు ఉంటున్నాడు. వ్యక్తిగత పనులపై దీన పాశ్వాన్ ఇటీవల బీహార్‌కు వెళ్లాడు.

ఇదేక్రమంలో బాలుడుని ఆడిస్తానని బయటకు తీసుకెళ్లిన రాహుల్ సాయంత్రమైనప్పటికీఇంటికి తీసుకురాకపోవడంతో తల్లి పూనంకుమారి భయాందోళనకు గురయ్యారు. బాలుడు ఆచూకీకోసం ప్రయత్నిం చినప్పటికీ ఎలాంటి సమాచారం లేకపోవడంతో ఏనుమాముల పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు రాహుల్‌కు ఫోన్ చేయగా స్విచ్ఆఫ్‌చేసి ఉంది. కాల్ డేటా ఆధారంగా నిందితుడిని త్వరలోనే పట్టుకుంటామని సీఐ తెలిపారు.

# దివాకర్ రాజు సేవలు మరువలేనివి : అనిత రెడ్డి

నవతెలంగాణ-హన్మకొండ

దివాకర్ రాజు సేవలు మరువలేనివని సీనియర్ సిటిజన్ ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ అనిత రెడ్డి అన్నారు. బుధవారం ఆదర్శ లా కాలేజ్ లో హనుమకొండ, వరంగల్ జిల్లా సీనియర్ సిటిజన్ ఫోరం 379 వ సీనియర్ సిటిజన్స్ ఫోరం సమావేశం సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు చంద్రమౌళి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బజాజ్ అలియన్స్ హనుమకొండ చీఫ్ బ్రాంచ్ మేనేజర్ మాదాడి శ్రీధర్‌రెడ్డి తో కలిసి ఆమె పాల్గొని సీనియర్ ద్వై మాసిక పత్రిక, వాయిస్ సీనియర్ సిటిజన్స్ మాస పత్రికలను ఆవిష్కరించి మాట్లాడారు. సీనియర్ సిటిజన్ సభ్యులు దివాకర్ రాజు ఏళగా తమ విశిష్ట సేవలను అందించి ఈనెల 3న మృతిచెందడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో రామమూర్తి, వీరభద్రారెడ్డి, చంద్ర ప్రభాకర్, జగన్నాథచారి, వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, శ్రీనివాసరావు, సుజాత, సుభాష్ చంద్రబోస్, దేవాచారి తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు

## రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి





నవతెలంగాణ-వరంగల్ / సుబేదారి

జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పదవ తరగతి పరీక్షల నిర్వహణపై విద్యాశాఖ సెక్రెటరీ వాకాటి కరుణ, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీ దేవసేన, ఉన్నతాధి కారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులు ఇంటర్మీడియట్ అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇంటర్ పరీక్షలను అధికారులు విజయవంతంగా నిర్వహించి నందుకు అభినందనలు తెలిపారు. ఏప్రిల్ 3 నుంచి ఏప్రిల్ 13 వరకు జరుగు పదవ తరగతి పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని మంత్రి కలెక్టర్లనుఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా 4.90 లక్షల మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరవుతారని, దాదాపు 2.600 వేలకు పైగా కేంద్రాల్లో పరీక్షలను నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. 10వ తరగతి పరీక్షల్లో గతంలో ఉన్న 11 పేపర్లను ప్రస్తుతం 6 పేపర్లుగా కుదించామని, దీనిపై ఎక్కువ ప్రచారం కల్పించాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద తప్పనిసరిగా ఏఎన్ఎం అందుబాటులో ఉండాలని మంత్రి పేర్కొన్నారు.

పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు రవాణా కోసం ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఉదయం, మధ్యాహ్నం నడపాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని మంత్రి ఆదేశించారు. వేసవి కాలంలోపరీక్షలు నిర్వహిస్తున్నందునఅప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. విద్యా ర్థులకు హాల్ టికెట్‌లను వెబ్‌సైట్ bse.telang ana.gov.inలో ఉంచామని, విద్యార్థులు డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.

పరీక్షా కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్షహాల్‌లో తాగునీరు అందించాలని, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని మంత్రి అన్నారు. 10వ తరగతి పరీక్షా కేంద్రాలకు ఎవరు సెల్ ఫోన్ తీసుకునివెళ్లడానికి వీలు లేదని స్పష్టం చేశారు. పరీక్షల సమయంలో విద్యార్థులు అధికంగా మానసిక ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉందని విద్యార్థులు ప్రశాంతంగా పరీక్ష రాసేందుకు అన్నిఏర్పాట్లు చేయాలని, విద్యార్థులకు అవసరమైన ప్రోత్సాహకం, మోటివేషన్ అందించాలని తెలిపారు.

సమావేశంలో పాల్గొన్న లివిద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేసుకోవాలని, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోజిట్ కోర్స్, సైన్స్ మినహాయించి ప్రతి పరీక్ష ఉదయం 9.30 నుంచి 12.30 జరుగుతాయని, ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోజిట్ కోర్స్, సైన్స్ పరీక్షలు 9.30 నుంచి 12.50 వరకు జరుగుతుందని కలెక్టర్ లకు సూచించారు.

వరంగల్ జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీవత్స కోట మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అందరి అధికారులు సమన్వయంతో నిర్వహించడానికిచర్యలు చేపట్టామని అన్నారు. జిల్లాలో 56 సెంటర్స్‌ఉన్నాయని 9,728 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని ఈ సెంటర్స్ లో అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నామని హెల్త్ ఆర్టీసీ పోస్టల్ పోలీస్ ట్రాన్స్కోర్ట్ అధికారులతో సమావేశాలు నిర్వహిం చుకొని ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు అందిస్తూ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారులు వాసంతి. అబ్దుల్ హై జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, డీహెచ్ఎంవో సాంబశివరావు, డిపివో జగదీశ్వర్, కలెక్టరేట్ ఏవో కిరణ్ ప్రకాష్, ఆర్టీసీ డిపో మేనేజర్ హనుమకొండ ఆర్. బాబు నాయక్, తదితర పోలీసు, మునిసిపల్, వైద్య, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దళిత కుటుంబాలను ఆదుకోవడానికి దళితబంధు

## ఎస్సీ కార్పొరేషన్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్

నవతెలంగాణ-శాయంపేట

దళిత కుటుంబాలు కడుదయనీయ పరిస్థితిలో కొట్టుమిట్టాడుతుండడంతో గుర్తించిన సీఎం కేసీఆర్ దళితులకు గౌరవప్రదమైన జీవనం అందించడానికి దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టి ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షలు 100 శాతం సబ్సిడీతో అందజేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మైలారంలో బుధవారం ఎస్సీ కార్పొరేషన్ పథకాలపై అవగాహన సదస్సు సర్పంచ్ అరికిళ్ల ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్యఅతిథిగా వరంగల్ జెడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతితో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. కరోనా సమయంలో కూడా సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేశారని తెలిపారు. గతంలో దళితులు సమాజంలో గౌరవంగా బతికే పరిస్థితి లేదని, దానిని గుర్తించిన సీఎం కేసీఆర్ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందిస్తూ ఆదుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ వచ్చాక 300 గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన సన్న బియ్యంతో పౌష్టిక ఆహారం అందిస్తున్నట్లు తెలిపారు. దళితులు కూడా వత్తిలో ప్రాధాన్యత ఉన్న వాటిని ఎంచుకొని జీవనోపాధి పొందాలని సూచించారు. దళితులకు మూడెకరాల భూ పంపిణీలో భాగంగా రూ.736 కోట్లతో 600 మందికి భూములు పంచారని తెలిపారు. 40 వేల కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా 36 వేల మందికి దళితబంధు పథకం లబ్ధి చేకూరిందన్నారు.





జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి మాట్లాడుతూ దళితులఅభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ పాటుపడుతున్నారని, నూతన సచివాలయానికి అంబేద్కర్ నామకరణం చేశారని తెలిపారు. కార్పొరేషన్ జనరల్‌మేనేజర్ ఆనంద్ కుమార్ ఎస్సీ కార్పొరేషన్ అమలు చేస్తున్న పథకాలను వివరించారు.

ఈ కార్యక్రమంలో ఈడి మాధవి, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు బీరెల్లి రజిని, మంతిని ఎస్సీ సెల్ అధ్యక్షులు సడలవి, ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, ఎంపిటిసి గడిపే విజయ విజయ్ కుమార్, ఉప సర్పంచ్ సునీత సాంబరెడ్డి, ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి, నాయకులు మసికే కళ్యాణ్ పాల్గొన్నారు.

# చట్టసభల్లో రైతు ప్రతినిధులు కరువయ్యారు : కూరపాటి





నవతెలంగాణ-కాశిబుగ్గ

పార్లమెంట్, అసెంబ్లీలో రైతుల తరపున వారి సమస్యలను ప్రస్తావించే ప్రతినిధులు కరువ య్యారని రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ కూరపాటి వెంకట నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రైతు సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లాసదస్సు బుధవారం జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్ అధ్యక్షతన గీసుగొండ మండలం కొనయమాకులలోని ఓంకార్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షోభం లో భారత వ్యవసాయ రంగం -పరిష్కార మార్గాలు, ప్రభుత్వాల బాధ్యత, మన కర్తవ్యం అనే అంశంపై రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ వెంకట నారాయణ, ఏఐకేఎఫ్ రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకుడు రాచర్ల బాలరాజులు మాట్లాడుతూ గతంలోచరణ్‌సింగ్ లాంటి అనేక మంది జాతీయ పార్టీల నాయకులు రైతు సమస్యలపై పార్లమెంటులో చర్చించేవారని కానీ నేడు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుంటే రైతుల పక్షాన నిలబడే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉందని విత్తనం మొదలు పంట అమ్ముకునే వరకు రైతులు అడుగడుగున దోపిడీకి గురవుతున్నారన్నారు. ప్రకతి వైపరీత్యాల వల్ల జరిగిన పంట నష్టానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలన్నారు. వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10వేలు కాకుండా రూ.20వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుకు పంటనష్టం జరిగినప్పుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరునిందలు వేసుకోకుండా పంటల బీమా పథకంపై దష్టి సాధించాలని కోరారు. ఈ సదస్సులో ఏఐకేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరగోని శంకరయ్య తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య ఉపాధ్యక్షులు హంసల్ రెడ్డి, లాడే మోహన్‌రావు, పీరయ్య, జనార్దన్‌రెడ్డి, రాజిరెడ్డి, రాజు, ఎల్లయ్య, రవీందర్, అంబయ్య, సాంబయ్య పాల్గొన్నారు.

# జోరుగా ఇసుక అక్రమ తవ్వకాలు... చోద్యం చూస్తున్న అధికారులు

## పట్టించుకోని రెవెన్యూ, మైనింగ్, పోలీస్ అధికారులు

## ఇష్టారాజ్యంగ వ్యవహరిస్తున్న ఇసుక దందా మాఫియా



నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం నారాయణపురం, రోల్లకల్లు, చెరువు ముందు తండా ఇసుక దందా మాఫియా దారులు అక్రమంగా ఇసుక తవ్వకాలు చేపడుతున్నారు. ఆకేరు వాగు శివారులో అసైన్డ్ భూములు, పట్టా భూములు వదిలిపెట్టకుండా నిత్యం వందలాది ట్రాక్టర్ల ఇసుకను అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. కళ్ళేదుటే ఇసుక దందా జరుగుతున్న రెవెన్యూ, మైనింగ్, పోలీస్ ఆఫీసర్లు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పెద్దపెద్ద హిటాచీలు, పుక్లెన్ మిషిన్లతో ఎలాంటి అనుమతులు లేకుండా తవ్వకాలు చేపట్టి ఇసుకను అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ఆ భూముల్లో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారడంతో స్థానిక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పట్టా భూముల్లో తవ్వకాలు చేపట్టాలంటే సంబంధిత అధికారుల పర్మిషన్తో చేపట్టాలని నిబంధన ఉంది. స్థానిక అధికార పార్టీ లీడర్లు ఇసుక అక్రమ తవ్వకాల దందాను ప్రోత్సహిస్తూ అంతా మేమే చూసుకుంటామని దళారీవ్యవస్థ చేపడుతూ అడ్డుఅదుపు లేకుండా రెచ్చి పోతున్నారు. అసైన్డ్ భూముల్లో సైతం ఇసుక అక్రమ తవ్వకాలు చేపడుతుంటే స్థానిక రెవెన్యూ అధికారులు మామూళ్ల మత్తులో పట్టించుకోవడంలేదని స్థానికులు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ఇసుక అక్రమ తవ్వకాలు చేస్తున్న మాఫియాను అరికట్టాలని ప్రజలు రైతులు కోరుతున్నారు.



# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

## కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్

నవతెలంగాణ-కాశిబుగ్గ

ప్రైవేట్ పాఠశాలలతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలలోనే శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉంటారని, నాణ్యమైన విద్య లభిస్తుందని 35వ డివిజన్ కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ అన్నారు. బుధవారం 35వ డివిజన్ పరిధిలోని శివనగర్ ప్రభుత్వ పాఠశాలలో మన బస్తి మనబడి కార్యక్రమంలో భాగంగా రూ.1కోటి 50లక్షల నిధులతో చేపట్టిన ఎల్ఈడి టీవీ, కంప్యూటర్, టాయిలెట్స్ నిర్మాణ పనులను కార్పోరేటర్ ప్రవీణ్ ప్రారంభించారు.

ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నారని అన్నారు. తూర్పు ఎమ్మెల్యే నరేందర్ డివిజన్ అభివృద్ధిపై ప్రత్యేక దష్టి సాధించి రూ.50లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్, శ్రీనివాస్, ఎస్ఎంసి చైర్మన్ కాసంరాజు, లక్ష్మి చైతన్య, ఉపేందర్, రవీందర్, అంజయ్య, బిక్షపతి, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి పథకం నిరుపేదలకు వరం

## వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

నవతెలంగాణ-శాయంపేట



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేద ఆడపిల్లల వివాహాల ఖర్చుల కోసం అందిస్తున్న కళ్యాణ పథకం నిరుపేదలకు వరమని వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్రజ్యోతి అన్నారు. మండలంలోని శాయంపేట, పత్తిపాక, తహరాపూర్, పెద్దకోడపాక, కొత్తగట్టు సింగారం గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన 25 లక్షల 11 వేల 600 కళ్యాణ లక్ష్మి చెక్కులను బుధవారం జడ్పీ చైర్ పర్సన్ జ్యోతి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రతి కుటుంబానికి పెద్ద కొడుకులా వ్యవహరిస్తూ, ఆడపిల్లలందరికీ పెద్ద దిక్కుగా ఉంటూ, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ద్వారా ఆదుకుంటున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మిగతా రాష్ట్రాలకు దిక్సూచిలా మారాయన్నారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రామిశెట్టి లత లక్ష్మారెడ్డి, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారేపల్లి నందం, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, సర్పంచ్‌లు చిట్టిరెడ్డి రాజిరెడ్డి, అబ్బు ప్రకాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం సాదోనిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి ఆవుల సాంబయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయనను జడ్పీ చైర్ పర్సన్ జ్యోతి సందర్శించి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# మహిళా రైతుల అభివృద్ధికి తోడ్పాటు

## ఎన్డీడీబీ చైర్మన్ మినిషా

నవతెలంగాణ-భీమదేవరపల్లి



ముల్కనూర్ మహిళా రైతుల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నట్లు జాతీయ పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మన్ మినిషా అన్నారు. మండలంలోని ముల్కనూర్ మహిళా సహకార డెయిరీని ఆయన బుధవారం సందర్శించారు. డెయిరీ అభివృద్ధి పనితీరును జనరల్ మేనేజర్ భాస్కర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. జాతీయ పాడి పరిశ్రమ అభివృద్ధిసంస్థ, ముల్కనూర్ మహిళాడెయిరీ ఆధ్వర్యంలో సంయుక్తంగా గడ్డి విత్తనాల ఉత్పత్తి పంపిణీ విధానాలపై సమావేశం నిర్వహించారు. మహిళా డెయిరీ మార్కెటింగ్ కోసం రూ.1.03 కోట్ల ప్రాజెక్టును మంజూరు చేసినట్లు చైర్మన్ తెలిపారు. మహిళా రైతులు సేద్యం చేస్తున్న మొక్కజొన్న, జొన్నపైర్లను ఆయన పరిశీలించారు. అనంతరం గడ్డి విత్తనాల మినీ యూనిట్స్ ను అందించారు. ఈ కార్యక్రమంలో డెయిరీ అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ, జనరల్ మేనేజర్ మారుపాటి భాస్కర్ రెడ్డి, దక్షిణాది రాష్ట్రాల డెయిరీ ప్రతినిధులు మహిళా రైతులు పాల్గొన్నారు.

# అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ-ధర్మసాగర్



మండలంలోనినారాయణగిరి గ్రామంలో ప్రాథమిక పాఠశాలను అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో నిర్మించబడుతున్నటు వంటి మౌలిక వసతులు కిచెన్ షెడ్ మరియు డైనింగ్ హాల్, టాయిలెట్స్ నిర్మాణంలో భాగంగా అదనపు కలెక్టర్ సంధ్యారాణి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ షెడ్ నిర్మాణం త్వరగా పూర్తి కావాలని ఇంతవరకు జరిగిన పనులన్నీ కూడా త్వరగా పూర్తి చేస్తున్నందుకు సర్పంచ్ కర్ర సోమిరెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డాక్టర్ రాంధన్, బాబురావు, ఎంపీడీవో జవహర్ రెడ్డి, ఎంపీవో కర్ణాకర్ రెడ్డి, ఈజీఎస్ సిబ్బంది, ఏఈ, ఇతర ప్రజాప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేయించడమే లక్ష్యం

## హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్

నవతెలంగాణ-భీమదేవరపల్లి

గౌరవెల్లి ప్రాజెక్టును త్వరలోనే పూర్తి చేయించి హుస్నాబాద్ నియోజకవర్గాన్ని స్వచ్ఛ శ్యామలం చేయించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు. మండలంలోని కొత్తకొండలో జరిగిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం టిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ఉనికి కోసం బీజేపీ మతంపేరిట చౌకబారు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు నియోజకవర్గంలో సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందుతున్నాయని పేర్కొన్నారు. కార్యకర్తలు సమిష్టి కృషితో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జెడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, ఎంపీపీ జక్కుల అనిత రమేష్, జెడ్పీటీసీ వంగ రవి, సర్పంచ్‌లు ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధితుడికి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-సంగెం



మండలంలోని మొంద్రాయి గ్రామానికి చెందిన తుర్పాటి మనోజ్‌కి గత సంవత్సరం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి చేయి కోల్పోవడం జరిగింది. బాదితుడికి టీఎస్ ఎన్పీడీసీఎల్ ద్వారా మంజూరైన ఎక్స్‌గ్రేషియా రూ.2.80 లక్షల చెక్కును మంజూరు చేయించి బుధవారం హనుమకొండలోని ఆయన నివాసంలో అధికారులతో కలిసి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలని విద్యుత్ ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు.అదేవిధంగా గ్రామాలలో విద్యుత్ వినియోగం,కొత్త మీటర్ల కనెక్షన్ల పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కళావతి నరహరి, ఎంపీటీసీ కొనకడి రాణి మొగిలి, జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సాగర్‌రెడ్డి, డిఈ బిక్షపతి, ఎడిఈ నరసింహరావు, ఎఈ తిరుపతి రెడ్డి, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పట్టుదలతో శ్రమిస్తే విజయం మీదే

నవతెలంగాణ-దామెర



విద్యార్థి దశలో అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలంటే పట్టుదలతో విజయం సాధించ వచ్చునని ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్ అకౌంటెంట్ ఆఫ్ ఇండియా వరంగల్ బ్రాంచ్ చైర్మన్ సిఏ హరికష్ణ తెలిపారు. ఒగ్లాపూర్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే బాయ్స్ హై స్కూల్ లో బుధవారం జరిగిన చార్టెడ్ అకౌంటెంట్ కోర్సు గురించి కౌన్సెలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్త సిఏ రాజు వచ్చేసి పదవ తరగతి విద్యార్థులకు కోర్సు గురించి క్లుప్తంగా వివరించారు. భవిష్యత్తులో మంచి అవకాశాలు పొందవచ్చుని కష్టపడి చదివితే సాధించలేనిది ఏదీ లేదని ఆయన అన్నారు. హరికష్ణ మాట్లాడుతూ సిఏ కోర్సు ప్రాధాన్యతను గురించి వివరించారు. దీనిలో జీతభత్యాలు గరిష్టంగా లక్ష రూపాయలు సంపాదించవచ్చని ఆయన అన్నారు. ప్రవేటు రంగంలో దీనికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ బ్రాంచ్ చైర్మన్ హరికృష్ణ, స్టూడెంట్ అసోసియేషన్ చైర్మన్ సిఏ సుజిత్, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడే శ్రీ సీతారాముల కళ్యాణం



**నవతెలంగాణ-లింగాలఘణపురం**

మండలంలోని జీడికల్ గ్రామంలో వెలసిన పుణ్య క్షేత్రం శ్రీ వీరాచల జీడి కంటి శ్రీ రామచంద్రస్వామి దేవాలయం నవాబుపేట గ్రామంలో కొలువైన శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో శ్రీరామనవమి పురస్కరించు కొని స్వామివారి కల్యాణం కొరకు ఆలయ అధికారులు భక్తుల సౌకర్యార్థము అన్ని ఏర్పాట్లను చేశారు. ఆలయ ప్రాంగణంలో చలవ పందిలతో విద్యుత్తు కాంతులతో అలంకరించారు. నేడు 12 గంటలకు శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఈవో శేషు భారతి ఆలయ వర్కింగ్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ తెలిపారు.

## జిల్లా స్థాయిలో ప్రతిభ చూపించాలి



**నవతెలంగాణ-కొత్తగూడ**

విద్యార్థులు ఆందోళన చెందకుండా పరీక్షలు ప్రశాంతంగా రాసి తమ ప్రతిభను జిల్లా స్థాయిలో చూపించాలని ఎంఈఓ శ్రీదేవి అన్నారు.బుధవారం మండలంలోని ఎదుళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఒక్కరు మారిన చాలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు పెన్సిల్లు అందజేశారు.విద్యార్థులకు ఎగ్జామ్ ఫ్యాట్స్ పెన్నులు పెన్సిల్పంపిన ఒక్కరు మారిన చాలు ఫౌండేషన్ వ్యవస్థాపకులు గోపినాథ్‌కు, విద్యార్థులకు అందజేసిన మోహన్ లాల్‌కు ఎంఈఓ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని అలవర్చుకుంటూ ముందుకు సాగాలన్నారు.ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 108 వాహనంలో ప్రసవం



**నవతెలంగాణ-కేసముద్రం రూరల్**

పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణీని ఆసుపత్రికి తరలించే క్రమంలో 108 వాహనంలో నార్మల్ డెలివరి చేశారు. కేసముద్రం మండలం అర్పనపెల్లి గ్రామంకి చెందిన సావిత్ర పురిటి నొప్పులతో బాధపడుతుంటే కుటుంబ సభ్యులు 108 సిబ్బందికి సమాచారం అందించారు.తెల్లవారుజామున 3 గంటల సమయంలో సమాచారం అందుకున్న కేసముద్రం 108 సిబ్బంది ఈఎంటి వీరన్న, పాయిలెట్ ఎస్‌కే. సైదులు అక్కడికి చేరుకొని వైద్యం అందిస్తూ 108 వాహనంలో ఆసుపత్రికి తరలిస్తున్నారు. మార్గమధ్యంలో ఉప్పరపెల్లి గ్రామ శివారులో పురుటి నొప్పులు ఎక్కువగా అవ్వడంతో సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించి నార్మల్ డెలివరీ చేయడం ద్వారా అడ బిడ్డకి జన్మనిచ్చింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు వారిద్దరినీ మహబూబాబాద్ ఆస్పత్రికి తరించినట్లు తెలిపారు.సమయస్ఫూర్తితో వ్యవహరించి సకాలంలో స్పందించి తల్లి బిడ్డను కాపాడిన 108 సిబ్బందిని కుటుంబసభ్యులు 108 జిల్లా ఈఎంఈ వద్ది హరీష్ అభినందిచారు.

## ముగిసిన ఇంటర్ పరీక్షలు

### సీఎస్ అజీజ్ బేగ్,డి.ఓ చిట్టిబాబు



**నవతెలంగాణ-కేసముద్రం రూరల్**

ప్రభుత్వ జూనియర్ కళాశాల కేసముద్రంలో ఇంటర్మీడియట్ పరీక్షలు ఈ నెల 15 వ తేదీన మొదలై నేటితో ప్రశాంతంగా,పగడ్బందీగా ముగిసాయి.చివరి పరీక్ష బుధవారం రోజు ద్వితీయ సంవత్సరం రసాయన శాస్త్రం, వాణిజ్యశాస్త్రం పరీక్షలు నిర్వహించగా పరీక్ష కేంద్రంలో మొత్తం 277 విద్యార్థులకు గాను 25 మంది గైర్హాజరు కాగా 252 మంది విద్యార్థులు హాజరైనట్టు సి.ఎస్ అజీజ్ బేగ్,డి.ఓ చిట్టి బాబులు తెలిపారు.పరీక్షలు 12 రోజులు నిర్వహించగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సత్యనారాయణ, డెక్ మెంబర్లు వీరేందర్,మధు,ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, సిట్టింగ్ స్క్వాడ్‌లు తనిఖీ చేశారు.పరీక్షలు పకడ్బందీ నిర్వహణలో భాగంగా విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా సహాయసహకారాలు అందజేసిన పోలీస్,వైద్య, రెవెన్యూ,విద్యుత్ సిబ్బంది పట్ల సంతృప్తివ్యక్తం చేసినట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాల కేసముద్రం ప్రిన్సిపాల్ సిఎస్ అజీజ్ బేగ్ తెలిపారు.

## పరిసరాలు బాగున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటాం

### మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్




**నవతెలంగాణ-తొర్రూరు**

వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు మన చుట్టూ పరిసరాలు బాగున్నప్పుడే మన ఆరోగ్యంగా ఉంటామని మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్ అన్నారు. బుధవారం స్వచ్ఛోత్సవ్ 2023 కార్యక్రమంలో భాగంగా పట్టణ ప్రజలు,మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, వ్యాపార వర్తక యజమానులతో స్వచ్ఛత మాషాల్ మార్చ్ (ప్రతిజ్ఞ) కార్యక్రమం ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మన ఇల్లు ఒకటే కాదు మన చుట్టూ పరిసరాలు బాగున్నప్పుడే మనం ఆరోగ్యంగా ఉండగలుగుతామని, దానికోసమే ప్రతిజ్ఞ చేయడం జరుగుతుందని అలాగే పట్టణంలో సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ కవర్లను నిషేధించడం జరిగిందని, పట్టణ ప్రజలు, వ్యాపార, వర్తక యజమానులు గుర్తించాలని మున్సిపల్ సిబ్బంది ద్వారా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై అనేక అవగాహన కార్యక్రమాలు ర్యాలీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఉమెన్ లెడ్ శానిటేషన్‌లో భాగంగా ప్రతి వార్డ్ నందు స్వచ్ఛత కెప్టెన్ ఎంపిక చేయడం జరిగిందని, ప్రతిరోజు మీ ఇండ్లలో వెళ్లే చెత్తను తడి, పొడి చెత్తగా వేరుచేసి మీ ఇంటికి వచ్చే మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని, మన పట్టణంలో అన్నారంరోడ్‌లో పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, పట్టణ ప్రజలు వాటిని వినియోగించకుండా బహిరంగ మూత్ర విసర్జన చేయడం జరుగుతుందని, అలా చేయడం ద్వారా పట్టణ ప్రజలకు, మహిళలకు ఇబ్బంది కలుగుతుందని తద్వారా అనారోగ్యాల పాలవుతామని అన్నారు. ప్రతి ఒక్కరూ పబ్లిక్ టాయిలెట్స్ వినియోగించాలని, బహిరంగ మూత్ర విసర్జన చేయవద్దని, పబ్లిక్ టాయిలెట్స్ శుభ్రంగా ఉంచేలా ప్రతిరోజూ మున్సిపల్ సిబ్బంది తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. పట్టణ ప్రజలు ప్రతీ ఒక్కరూ పట్టణాన్ని స్వచ్ఛత వైపు నడిపించాలని, మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాజు, మెప్మా సిబ్బంది బందు విజయ, సంధ్య రాణి, గిరిజా, స్రవంతి, రజిత, ఉషా, రేణుక, స్వాతి, మున్సిపల్ సిబ్బంది, స్వయం సహాయక సంఘం సభ్యులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా వీడ్కోలు సమావేశం



**నవతెలంగాణ-బయ్యారం**

మండలంలోని బాలుర ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు, 9వ తరగతి విద్యార్థులు విడ్కోలు వేడుకల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వట్టం లింగరాజు అధ్యక్షతన జరిగిన వేడుకల సమావేశంలో ఎంఈఓ పూల్ చంద్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించడానికి కష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా ధైర్యంగా పరీక్షలు రాయాలన్నారు. ఎస్ఎంసి చైర్మన్ వల్లాల వెంకన్న మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత ఫౌండేషన్ నిర్వాహకులు వెనిగళ్ళ వెంకటేశ్వరరావు పరీక్ష ప్యాడ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రమోహన్, రామ్ నాయక్, సరోజ, ధనుంజయ, వెంకన్న, వేణుగోపాల్ రెడ్డి, లక్ష్మీనారాయణ, శేషు, దస్తగిరి, రవీందర్, సుధాకర్, కౌసల్య, విజయ పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

### ఎంపీడీవో శ్యామ్ సుందర్

**నవతెలంగాణ-చిన్నగూడూరు**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఎంపీడీవో శ్యాంసుందర్, ప్రధానోపాధ్యాయులు రెహమాన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు వీడుకోలు సమావేశం ఏర్పాటు చేయాగా ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు బాగా రాసి 10/10 జీపీఎస్ సాధించాలి అని అన్నారు. మంచి లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని ఉన్నతమైన స్థాయిలో ఉండాలని సమాజానికి, గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం తెలుగు ఉపాధ్యాయుడు కోలిపాక శ్రీనివాస్ విద్యార్థులకు పెన్నులను బహుకరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పీఎస్ హెచ్ ఎం లలిత, విజయ్ రాజ్, నాగేశ్వరరావు, సామ సత్యం, సతీష్, సురేష్, శ్రీనివాస్ రెడ్డి, రేణుకాదేవి, పుష్పలీల, సోనీ, సతీష్ కుమార్, శ్రీలత పాల్గొన్నారు.



# ఇష్టారాజ్యంగా సీసీ రోడ్ల నిర్మాణాలు

**నాణ్యత లోపం 12 ఫీట్ల రోడ్ పై 9, 10 ఫీట్ల సీసీ రోడ్ నిర్మాణం చేయడమేంటి..? : చొప్పరి శేఖర్**

**నవతెలంగాణ-కేసముద్రం రూరల్**

కోరుకొండపల్లి గ్రామంలోని 12 ఫీట్ల రోడ్ పై 10 ఫీట్ల సీసీ రోడ్ నిర్మాణం చేయడం ఎంత వరకు సమంజసమని, సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం చఅనేక ఇబ్బందులు తలెత్తుతాయని, వెంటనే సంబంధిత అధికారులు చొరవ తీసుకుని 12 ఫీట్ల రోడ్ నిర్మాణ చేయడంతో పాటు నాణ్యత పాటించాలని సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం నాడు కోరుకొండపల్లి గ్రామంలో సిపిఐ ఆధ్వర్యంలో చెరువు మత్తడి నుండి బాల్లే వెంకన్న ఇంటి వరకు నూతనంగా నిర్మించిన సీసీ రోడ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా చొప్పరి శేఖర్ మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన సీసీ రోడ్ వెడల్పు తక్కువ, నాణ్యత లోపం ఉందని ఆరోపించారు. కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా సీసీ రోడ్ నిర్మాణ పనులు చేయడం సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయని కారణంగా సీసీ రోడ్ వలన గ్రామ ప్రజలు ఇబ్బందులు పడడమే కాకుండా పట్టుమని కొన్ని నెలలైనా రోడ్ ఉంటుందా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరువు మత్తడి నుండి బాల్లే వెంకన్న ఇంటి వరకు మట్టి రోడ్డే ఉండేదని, ఈ రోడ్డుపై నుండి నిత్యం రైతులు, ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారని అన్నారు. ఈ మట్టి రోడ్ వెడల్పు మొత్తం 12 ఫీట్లు ఉండేదని కాంట్రాక్టర్ కాస్త నాణ్యతగా నిర్మాణం చేయాల్సిన పరిస్థితి ఎంతైనా ఉందనీ, కానీ కాంట్రాక్టర్ ఇవేమీ పట్టనట్లుగా తన ఇష్టానుసారంగా దగ్గర 9 ఫీట్లు, ఇంకో దగ్గర 10 ఫీట్ల రోడ్ నిర్మాణం పనులు చేపట్టిన ఆనవాలు ప్రత్యక్షంగా కనపడుతున్నాయని అన్నారు. 12 ఫీట్ల రోడ్ నిర్మిస్తే రాకపోకలకు ఇబ్బంది కలగకుండా. ఉండేదని, 9, 10 ఫీట్ల రోడ్ నిర్మాణం చేయడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఇక నిర్మాణ పనుల్లో ఇసుక కన్న ఎక్కువ శాతం డస్ట్ వాడుతున్నారని, అంతేకాకుండా మంచి నాణ్యత గ్రేడ్ కలిగిన సిమెంట్ వాడాల్సి ఉండగా సాధారణ గ్రేడ్ కలిగిన అంజని సిమెంట్ వాడారని అని అన్నారు. రోడ్ నిర్మాణం పూర్తి అయినా తరువాత కనీసం వారం నుండి పదిరోజుల వరకు క్యూరింగ్ చేయాల్సి ఉండగా కేవలం రెండు రోజులు నీళ్ల పోసి అటు తరువాత ఒకరోజు వర్షం పడడంతో క్యూరింగ్ చేయడం మరచిపోయారని అన్నారు. కాంట్రాక్టర్ ఇష్టా రాజ్యంగా చేపట్టిన నిర్మాణం వలన, అధికారుల పర్యవేక్షణ చేయకపోవడంతో, కాంట్రాక్టర్ మూలాన శాశ్వతంగా ఉండాల్సిన రోడ్ ఎన్ని రోజులు ఉంటుందని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు సంబధిత కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుని మరల నాణ్యతతో కూడిన రొడ్డు నిర్మించాలని, అదేవిధంగా 12 ఫీట్ల రోడ్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో నిరసనొద్యమలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఎస్.ఎ.స్టాలిన్, సీపీఐ గ్రామ పార్టీ కార్యదర్శి చగుండెల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి : ఐఎఫ్‌టీయూ

**నవతెలంగాణ-బయ్యారం**

ఏప్రిల్ 2, 3 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగే భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) రాష్ట్ర రెండవ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం మండలంలోని విజయలక్ష్మి, పూర్ణా, మాతా వైష్ణవి, సాంబశివ, షెడ్ వెల్ టైల్స్ ఫ్యాక్టరీలలో మహాసభల పోస్టర్ ఆవిష్కరణ, గ్రూప్ మీటింగులు జరిపి ప్రచారం చేయడం జరిగింది. ఈ గ్రూప్ మీటింగ్‌లలో తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎస్.కె .మదార్ పాల్గొని మాట్లాడుతూ నేడు భారత దేశంలో మతోన్మాదం విద్వేషం కట్టలు తెంచుకొని ప్రజలపై స్వైర విహారం చేస్తున్నదన్నారు. ఇవాళ సకల రంగాలు సంక్షోభంలో ఉన్నయని, అధిక ధరలకు అంతు లేకుండా పోయిందని, ప్రజల కొనుగోలు శక్తి క్షీణించి జీవన ప్రమాణాలు మరింతగా దిగజారి పోతున్నాయని అన్నారు. శారీరక శ్రమ చేసే శ్రామికులకే కాదు మానసిక శ్రమ చేసే రకరకాల ఉద్యోగ వర్గాలకు పని గంటల సమస్య తలెత్తిన కాలమన్నారు. 2014లో అధికారాన్ని చేపట్టిన నరేంద్ర మోడి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక, కార్పొరేట్ సానుకూల వైఖరి చేపట్టిందన్నారు. ఈ క్రమంలో 44రకాల కార్మిక చట్టాలలో 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4లేబర్ కోడ్ లుగా చేసి యావత్ దేశ కార్మికుల హక్కులను భంగపర్చిందన్నారు. దేశంలోని సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులకు భద్రత కల్పించాల్సిన ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని విస్మరించి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవరిస్తుందన్నారు. కార్మికుల జీవితాలకు ప్రమాదకారిగా ఉన్న నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసే వరకు దేశ కార్మికులు ఐక్యంగా ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఏప్రిల్ 2,3తేదీలలో కొత్తగూడెంలో జరుగు ఐయఫ్‌టియు రాష్ట్ర మహాసభల లో పెంకు కార్మికులతో పాటు ఇతర రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ సహాయ కార్యదర్శి ఏపూరి వీరబద్రం, నాయకులు శంకర్, వాసం శ్రీరాములు, ఆదినారాయణ, పాష, శ్రీను, రమాదేవి, సాంబ, కొటయ్య, స్వరూప, రవీందర్, లింగయ్య, నర్సింహరావు, నాగరాజు, సంక్క, నాగార్జున పాల్గొన్నారు.



# విపరీతంగా నిధులు... విశేషంగా అభివృద్ధి

**నియోజకవర్గ అభివృద్ధికి కేసీఆర్ ఆశీస్సులు - ఒక్కో గ్రామానికి రూ.కోటికి పైగా నిధులు - మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**నవతెలంగాణ-తొర్రూర్ రూరల్**

గతంలో ఎన్నడూలేని విధంగా గ్రామాలకు విపరీతంగా నిధులు అందాయి. విశేషమైన అభివృద్ధి జరిగింది. గ్రామ పంచాయతీల చరిత్రలో లేనంతగా ఈ రోజు తెలంగాణ గ్రామాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి. తెలంగాణ పల్లెలు దేశానికి పట్టుగొమ్మలుగా మారాయి. పాలకుర్తి నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో నేను ఎమ్మెల్యే అయ్యాను. సిఎం కెసిఆర్ దయ వల్ల మంత్రినయ్యాను. గ్రామాలను అభివృద్ధి చేసే అరుదైన అదృష్టం నాకు కలిగింది. ఒక్కో గ్రామానికి కోటి రూపాయలకు పైగా నిధులు పెట్టి సమగ్ర అభివృద్ధి చేయడం జరిగింది. ఇక మహిళలు, యువత ప్రగతిపై ప్రత్యేక దృష్టి సారించాలి. మహిళలు, యువత ప్రగతి కోసం పాటుపడతాను. అభివృద్ధి నిరంతర ప్రక్రియ ఎంత చేసినా, చేయాల్సింది ఇంకా ఉంటుంది. అంతా అయిపోయిందని నేను అనడం లేదు. అర్హులైన పేదలందరికీ ఆత్మగౌరవంతో బతికే విధంగా ఇండ్లు ఇచ్చే కార్యక్రమాన్ని చేపడతాను. నన్ను గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటాను అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరాశాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బుధవారం మండలంలోని చింతలపల్లి, హచ్చు తండా, కొమ్మన పల్లి తండా గ్రామాలను కలిపి చింతలపల్లిలో, గుర్తూరు, సోమారం, జమస్తాన్‌పురం గ్రామాలను కలిపి సోమారంలో గురువారం ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసిఆర్ సందేశాన్ని ఆత్మీయ సమ్మేళనాల్లో ముందుగా చదివి వినిపించారు. అనంతరం ప్రభుత్వం, పార్టీ పరంగా జరుగుతున్న అభివృద్ధికి సంబంధించిన వివరాలు ముఖ్యనాయకులు కార్యకర్తలు ద్వారా మాట్లాడించారు. ఆయా గ్రామాల వారీగా ఇంకామిగిలి ఉన్న సమస్యలు, చేయాల్సిన పనులు, జరగాల్సిన అభివృద్ధి పై కార్యకర్తలతో మంత్రి ప్రత్యేకంగా మాట్లాడారు.ఆయా గ్రామాల ప్రజలు కార్యకర్తలు తనదృష్టికి తెచ్చిన సమస్యలను అక్కడికక్కడే మంత్రి పరిష్కరించారు. ఇండ్లు, పెన్షన్లు, దళిత బంధు, కమ్యూనిటీ హాళ్ల వంటివి చర్చించారు.కొన్ని సామాజిక కులాలకు కమిటీ హాళ్ల,గుడులను అక్కడికక్కడే మంత్రిమంజూరు చేశారు.

### గ్రామాలకు మంత్రి వరాలు


ఆత్మీయ సమ్మేళనాలల్లోభాగంగా ఆయా గ్రామాలకు కావాల్సిన అభివృద్ధికి నిధులను మంత్రి మంజూరు చేస్తున్నారు. బుధవారం జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో తొర్రూరు మండలం చింతలపల్లి గ్రామానికి దుర్గమ్మ గుడికి, మహిళా భవనంకి, గ్రామ పంచాయతీ భవనానికి నిధులు ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఆయా గ్రామాల్లో 10వ తరగతి పూర్తి చేసిన మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ ఇప్పటించి, కుట్టు మిషన్లు పంపిణీ హామీ ఇచ్చారు. చింతలపల్లికి ఆంజనేయ గుడికి, బొత్తల తండాలో దుర్గమ్మ గుడికి, ఇంకా అంతర్గత రోడ్లు, ఇతర సదుపాయాల కోసం నిధులు ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

### మహిళలతో కలిసి సహపంక్తి భోజనాలు

బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాల్లో బాగంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఆయన సతీమణి, ఎర్రబెల్లి ట్రస్టు చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావులు మహిళలతో కలిసిసహపంక్తి భోజనాలు చేశారు. మహిళలతో కలిసి ముచ్చటిస్తూ, సరదాగా గడుపుతూ, భోజనాలు ఎలా ఉన్నాయి...? రుచిగా ఉన్నాయా..? ముక్కలు మంచిగా పడ్డాయా అంటూ, వారి యోగ క్షేమాలు తెలుసుకుంటూ, వారితో మమేకం అయి కలిసి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి ట్రస్ట్ చైర్పర్సన్ ఉష దయాకర్ రావు, స్థానిక ప్రజాప్రతినిధులు,ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ కాకినాడ హరి ప్రసాదరావు, ఈజీఎస్ డైరెక్టర్ లింగాల వెంకటనారాయణ గౌడ్, వైసీపీ శ్యాంసుందర్ రెడ్డి, సర్పంచులు తమ్మడపల్లి సంపత్, మోత్కూరి రవీంద్ర చారి, రవీందర్ రెడ్డి, పాడియా రమేష్, గుగులోతు సరస్వతి, ఎంపీటీసీలు భూక్య గణేష్, మెరుగు మాధవి రమేష్, మండల పార్టీ అధ్యక్షులు సీతారాములు, పార్టీ నేతలు, కార్యకర్తలు యువత విభాగం రైతుబంధు సమితి బాధ్యులు, బిఆర్ఎస్ వివిధ విభాగాల బాధ్యులు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.




## పది రోజులు గడిచినా పంట నష్ట పరిశీలనకురాని అధికారులు




**నవతెలంగాణ-బయ్యారం**

అకాల వర్షాలు, వడగండ్ల వాన వలన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ముఖ్య మంత్రి ఎకరానికి 10 వేలు యిస్తామని ప్రకటించి కూడా 10 రోజులు అవుతున్నా వ్యవసాయాధికారులు కాని, రెవెన్యూ అధికారులు కాని పంట చేలను సందర్శించ లేదని, కనీస సర్వే చేయకుండా పంట నష్టాన్ని ఎలా అంచనా వేసి నష్ట పరిహారం యిస్తారని మాజీ ఎంపీటీసీ ముక్తి రాములమ్మ, అల్లిగూడెం సర్పంచ్ చింత సుభద్రలు ప్రశ్నించారు. మండలంలోని పంది పంపులలో నష్టపోయిన పంట చేలను బుధవారం పరిశీలించిన అనంతరం పిఓడబ్ల్యూ ఆధ్వర్యంలో ధ్వంసమైన మొక్కజొన్న పైర్లను ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు.ఈసందర్భంగావారు మాట్లాడుతూ నష్టపోయిన పంట చేల పరిశీలనకు రమ్మని వ్యవసాయ శాఖ అధికారులకు ఎన్నిసార్లు ఫోన్లు చేసినా స్పందించటం లేదని, చివరకు రోడ్డు పక్కనున్న చేలను పరిశీలించి పొమ్మన్నా వచ్చే పరిస్థితి లేదన్నారు. వీరి నిర్లక్ష్యాన్ని చూస్తుంటే అసలు ప్రకటించిన 10 వేల నష్టపరిహారమైనా రైతులకు అందుతుందా అనే అనుమానం కలుగుతుందన్నారు. అసలు క్షేత్ర స్థాయి పరిశీలన చేస్తారా..? లేక దళారుల రిపోర్టుపై ఆధారపడి ఆఫీసులలోనే లిస్టు తయారుచేస్తారా..? స్పష్టం చేయాలన్నారు. ఇప్పటికైనా అధికారులు గ్రామాలకు వచ్చి నష్టపోయిన పంటలను పరిశీలించి సమగ్ర పరిశీలన చేసి ప్రతిపాదనలు పంపాలని, ఆ లిస్టును గ్రామ పంచాయితీలలో ప్రదర్శించాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే నష్టపోయిన రైతులకు అన్యాయం జరుగుతుందని, దళారీలు దీనిని కాజేసే అవకాశం వుంటుందన్నారు. పారదర్శకంగా సర్వే చేసే విధంగా ఆదేశాలవ్వాలని వారు కలెక్టర్‌ను కోరారు.

# పది పరీక్షలకు ఏర్పాట్లు

**6,748 మంది విద్యార్థులు, 384 మంది ఇన్విజిలేటరులు**
**42 పరీక్షా కేంద్రాల్లో నిర్వహణ - డీఈవో రాము**



**నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్**

వచ్చే నెల 3ను ప్రారంభమయ్యే 10వ తరగతి పరీక్షలకు సకల ఏర్పాట్లు చేసినట్లు, జిల్లా వ్యాప్తంగా 180 పాఠశాలల నుండి 6,748 మంది (3263 మంది బాలురు, 3486 మంది బాలికలు) విద్యార్థులు పరీక్షలు రాసేందుకు 42 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా విద్యా శాఖ అధికారి రాము వెల్లడించారు. ఎస్ఎస్‌సి పరీక్షల నేపథ్యంలో ఆయన బుధవారం 'నవతెలంగాణ'తో ప్రత్యేకంగా మాట్లాడారు. మార్చి 6న కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య చేసిన సూచనలు, సలహాల మేరకు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పకడ్బందీగా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. 10 పరీక్షా కేంద్రాల్లో ఇప్పటికే సిసి కెమెరాలు ఉన్నాయని, మిగతా 32 కేంద్రాల్లో సిసి కెమెరాలను సిబ్బంది ఏర్పాటు చేస్తున్నారన్నారు. 6304062768 నంబరుతో కంట్రోల్ రూంను ఏర్పాటు చేశామని, 42 మంది చీఫ్ సూపరింటెండెంట్‌లను, 42 మంది డిపార్ట్‌మెంట్ అధికారులను, ఒక అదనపు డిపార్ట్‌మెంటల్ అధికారిని, 4 రూట్ అధికారుల బృందాలను నియయించామని, వారందరికి ఈ నెల17న ప్రత్యేకంగా శిక్షణను కూడా ఇచ్చామని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో ప్రహరీని, ఫర్నీచర్‌ను తాగు నీటి వసతి, బాలురకు బాలికలను వేరు వేరుగా బాత్‌రూంల ఏర్పాటు, విద్యుత్ సౌకర్యం తదితర మౌళిక వసతులపై పరిశీలించినట్లు వివరించారు. రెవెన్యూ శాఖ అధికారులతో 42 సిట్టింగ్ స్క్వాడ్‌లను, 42 మెడికల్ టీంలను పరీక్షలకు కోసం కలెక్టర్ ఆదేశాలతో నియమించినట్లు పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణ కోసం విద్యార్థులకు ఆర్టీసి రవాణా సౌకర్యం కల్పిస్తుందని, పోలీస్ శాఖ కూడా తగిన ఏర్పాటు చేసిందని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. లోకల్ బాడీ నిర్వహణలో ఉన్న 102 పాఠశాలలు, ప్రభుత్వ నిర్వహణలో 1, ఎయిడెడ్ 1, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలు 12, రెసిడెన్సియల్ పాఠశాలలు 14, ప్రైవేట్ పాఠశాలలు 43 మొత్తం 180 పాఠశాలల్లో 10 తరగతి చదివిన విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నట్లు వివరించారు. వచ్చే నెల 3 నుండి 11 వరకు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షల నిర్వహణ ఉంటుందని డిఇఒ రాము తెలిపారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలన



**నవతెలంగాణ-మహబూబాబాద్**

మహబూబాబాద్ పట్టణంలోని కొత్తబజారు మెయిన్ రోడ్డులో పారిశుధ్య పనులను మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి పరిశీలించారు.బుధవారం పట్టణంలోని మెయిన్ రోడ్డులో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. అనంతరం ఏరియా హాస్పిటల్ వద్ద డ్రైనేజి నీరు రోడ్డు పైకి వస్తుండడంతో వెంటనే సిబ్బందిని పిలిపించి రోడ్డుపైకి నీరు రాకుండా డ్రిల్లింగ్ మిషన్ సాయంతో పనులు చేయించారు. డ్రైనేజి నీరు లీకేజీ కాకుండా చూసుకోవాలని హాస్పిటల్ సిబ్బందికి సూచించారు.చైర్మన్ వెంట చిదిరాలశరత్, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీహరి, జవాన్ శ్రీను, హాస్పిటల్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థులకు వినూత్నంగా బోధించాలి

### ట్రైనీ కలెక్టర్ పింకేష్ కుమార్



**నవతెలంగాణ-మహబూబాబాద్**

తరగతి గదిలో ఉపాధ్యాయులు విద్యార్థులకు వినూత్నంగా బోధన చేయాలని ట్రైనీ కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కృత్యమేల స్థానిక బాలికల ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్ని మండలాలలో నిర్వహించిన కృత్యమేళాలలో మొదటి ద్వితీయ బహుమతి సాధించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ప్రత్యేకమైన బోధనా అభ్యసన పరికరాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ట్రైనింగ్ కలెక్టర్ పింకేష్ కుమార్ మాట్లాడుతూ తననాలుగో తరగతిలో వారి ఉపాధ్యాయుడు అతనికి ఏ విధంగా బోధించారో గుర్తు చేసుకున్నారు. ఆయనే చిన్నతనంలో జరిగినటువంటి సంఘటనలు బోధనాభ్యసన పరికరాలు అతని ఏ విధంగా ఐఏఎస్ కావడానికి ప్రోత్సహించాయో తెలిపారు ఒక వ్యక్తి అభ్యున్నతికి బోధన అభ్యసన పరికరాలు ఏవిధంగా దోహదపడతాయో తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రదర్శించినటువంటి బోధన అభ్యసన పరికరాలు అన్నింటిని ఓపికగా పరిశీలించి అవి ఎలా ఉపయోగించాలి అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రతిదినం పాఠశాలలో విద్యార్థులకు వినూత్నంగా బోధిస్తూ బోధన అభ్యసన పరికరాలు ఉపయోగిస్తూ పునాది అభ్యసనం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ వారి అభివృద్ధికి కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాణ్యత విద్య కంట్రోలర్ బుచ్చయ్య ఏసిజిఓ శ్రీరాములు పాఠశాల ప్రధానోపాధ్యాయులు హాల్య నాయక్, జిల్లాస్థాయి రిసోర్స్ పర్సన్స్ ప్రవీణ్, మహేష్, సారంగం, రమేష్ న్యాయ నిర్ణయతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు శాంసన్ సుధాకర్, నాగముని, శంకర్ సిఆర్పిలు సహకరించారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**నవతెలంగాణ-కేసముద్రం రూరల్**

సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండి తల్లిదండ్రుకు తమ తోటి వారు అప్రమత్తంగా ఉండేలా కృషి చేయాలని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ జి.విజయ లలిత అన్నారు. సైబర్ అంబాసిడర్ ప్రాజెక్టులో భాగంగా ఇనుగుర్తి గురుకుల బాలికల పాఠశాలలో అవగాహన సదస్సు, ప్రతిజ్ఞ నిర్వహించారు. సైబర్ నేరగాళ్లు చేసే వివిధ రకాల మోసాలు, నేరాల గురించి పోలీస్ కానిస్టేబుల్ బాబు అవగాహన కలిగించారు. ఏదైనా మోసం జరిగినట్లు మీ దృష్టికి వస్తే 1930, 100 నంబర్‌కి డయల్ చేసిన వెంటనే ఆ నేరం చేసిన సైబర్ నేరగాళ్లను పట్టుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ అంబాసిడర్ సభ్యులు బి.ధనలక్ష్మి, ఎస్.స్వప్న, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల పై ఫిర్యాదు



**నవతెలంగాణ-చిన్నగూడూరు**

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో బుధవారం బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకుల పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దారాసింగ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన గుగులోత్ బిక్కు నాయక్, గుగులోత్ కోటి కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులనే కాంగ్రెస్ నాయకులు నెహ్రూ నాయక్ ఆధ్వర్యంలో చేర్పించినట్లుగా చేసి బీఆర్ఎస్ పార్టీ నుండి కొన్ని కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లుగా సోషల్ మాధ్యమాల్లో పోస్టులు చేసి బీఆర్ఎస్ పార్టీ నాయకులు మనోభావాలు దెబ్బతీసేలా ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కేసముద్రం మార్కెట్ డైరెక్టర్ ముదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మన్నె చెన్నయ్య, చెవుల ముత్తయ్య, బాదావత్ రాము, భూక్యా చిరంజీవి, సోషల్ మీడియా అధ్యక్షులు బాదావత్ సురేష్ ఫిర్యాదు చేశారు.


## పురుగులు మందుల పిచికారిపై అవగాహన సదస్సు



**నవతెలంగాణ-బచ్చన్నపేట**

బచ్చన్నపేట మండలం లింగంపల్లి గ్రామంలో బుధవారం దేశ్ పాండే ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎన్ఐపిహెచ్ఎం, బీసీఐ వారి సహకారంతో రైతులకు పురుగు మందులు ఎలా పిచికారి చేసుకోవాలి, పురుగుమందులు పిచికారి చేసుకోవడంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి,అనే విషయాల పైన అనీఫ బేగం, సత్యనారాయణ వారిచే శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమంలో సర్పంచ్ కుందేన మల్లేశం, మండల వ్యవసాయ అధికారి విద్యాకర్ రెడ్డి, ఏఈఓ కర్ణాకర్, దేశ్పాండే ఫౌండేషన్ సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్ దినేష్ రెడ్డి, ఫీల్డ్ పేసిలిటేర్స్ రైతులు పాల్గొన్నారు.


## గ్రామ దీపికల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



**నవతెలంగాణ-గార్ల**

గత ఇరవై సంవత్సరాల నుండి గ్రామాలలో వెట్టిచాకిరీ చేస్తున్న గ్రామ దీపికలకు పెరిగిన ధరలకు అనుగుణంగా నెలకు 26 వేల రూపాయల వేతనాలు చెల్లించాలని తెలంగాణ ఐకెపి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల శోభారాణి కోరారు. గ్రామ దీపికల సమస్యలను ప్రభుత్వం దృష్టి కి తీసుక వెళ్లి సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఐ కె పి ఉద్యోగుల సంఘం (సిఐటియు) అధ్వర్యంలో బుధవారం ఇల్లందు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్దానిక శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియాకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ దీపికలు చాలి చాలని వేతనాలతో పని చేస్తూ ఉండటం వలన కుటుంబ పోషణ ఆర్థిక భారంగా మారిందని అన్నారు.ఐకెపి వివోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, అర్హులైన వారిని సిసిలు, ఎపియంలుగా ప్రమోషన్‌లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇన్సూరెన్స్, భీమా సౌకర్యం కల్పించి,వీధి నిర్వహణలో మరణించిన వివోఏల కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఆర్ధిక సహాయం అందించాలని, డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని తదితర డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే హరిప్రియాకు అందించారు. వినతి పత్రం అందించిన వారిలో వివోఏల సంఘం మండల వినోద, ఉమా, మౌనిక, సరస్వతీ, లక్ష్మీ, చంద్రకళ, స్వప్న, శ్రీజ, మాలతీ, అరుణ, సరోజ, విజయ, జ్యోతి, మనోహర్, విజయ్ కుమార్, మంగ్యి, సురేష్ ఉన్నారు.

## నష్టపోయిన పంటలకు పరిహారం అందిస్తాం : సర్పంచ్



**నవతెలంగాణ-తొర్రూర్ రూరల్**

ఇటీవల కురిసిన అకాల రాళ్ల వాన కారణంగా తీవ్రంగా నష్ట పోయిన పంటలకు నష్టపరిహారం ప్రభుత్వం అందిస్తుందని మాటేడు గ్రామ సర్పంచ్ వల్లపు శోభ యాకయ్య అన్నారు. బుధవారం మండలంలోని మాటేడు గ్రామంలో పంట దెబ్బతిన్న ప్రాంతాలను ఏఈఓ భరత్ చంద్రతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దెబ్బతిన్న వరి పంటలు కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పంట నష్టం జరిగినా ప్రతి ఒక్కరికి నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నగేష్,వార్డు సభ్యులు మహంకాళి అశోక్, గురువయ్య, సాయిబాబా, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
# నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
హనుమకొండ, వరంగల్
గురువారం 30 మార్చి 2023







## కంటికి వెలుగు శిబిరం ప్రారంభం



**నవతెలంగాణ-కాజీపేట**

గ్రేటర్ వరంగల్ 63వ డివిజన్ పరిధిలోని విద్యానగర్ అంబేద్కర్ కమ్యూనిటీహాల్ వద్ద కంటికి వెలుగు శిబిరాన్ని బుధవారం కార్పొరేటర్ విజయశ్రీ రజాలి హాజరై ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏప్రిల్ 31 వరకు కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు డివిజన్ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కంటి పరీక్షలు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధులత, డాక్టర్ బి మాధవి, మల్లేశం, పి జ్యోతి, వినోద, స్వరూప, రూపా, లలిత, ఆశ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు పరిశీలించిన డీఆర్‌డీవో

**నవతెలంగాణ-నడికూడ**

మండల కేంద్రంలో గల నర్సరీ, పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణం, మన ఊరు మన బడి పనులను నడికూడ సర్పంచ్ ఊర రవీందర్ రావు ఆధ్వర్యంలో డీఆర్‌డీఏ పీడీ ఆకవరం శ్రీనివాస్ కుమార్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో పీడీ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రకృతి వనాన్ని డాక్యుమెంటరీ చేయాలని, నడికూడ ప్రకృతివనం ఒక ఆదర్శమైన రీతిలో తీర్చిదిద్దారని అన్నారు. నర్సరీలో హరితహారం కార్యక్రమంలో ప్రజలకు, పక్షులు, వివిధ జీవులకు ఉపయోగపడే పండ్ల మొక్కలను పెంచడం చాలా గొప్ప విషయం ఇది అన్ని నర్సరీలకు ఒక మోడల్ అని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఏపీవో విద్యావతి, ఎంపీవో అఫ్జల్, ఈసీ రజినీకాంత్, పంచాయతీ కార్యదర్శి సందీప్, ఫీల్డ్ అసిస్టెంట్ నీరటి రాములు తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ఆవిష్కరణకు భారీగా తరలిరావాలి

**నవతెలంగాణ-నడికూడ**

పరకాల మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్ డిపో సమీపంలో స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ మంత్రి ప్రత్యేక తెలంగాణ పోరాట యోధులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణకు ప్రజలు హాజరై విజయవంతం చేయాలని పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు గాదె శంకరయ్య, ప్రధాన కార్యదర్శి పాశికంటి రమేష్‌లు కోరారు. బుధవారం నడికూడలో పద్మశాలి కుల బంధువులకు ఏప్రిల్ 2న ఆదివారం విగ్రహ ఆవిష్కరణ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని కుల బంధువులు అందరూ భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుసుమ శోభన్ బాబు, కుసుమ పట్టాభి, వంగర రమేష్, ఆకునూరి రమేష్, శ్రీను, గోపి, రాజన్న, మల్లయ్య కుల బంధువులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక నివారణకై అవగాహన సదస్సు

**నవతెలంగాణ-పరకాల**



అగ్నిమాపక నివారణకై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని బుధవారం పట్టణంలోని స్థానిక ఎస్సార్ పాఠశాలలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనితరామకృష్ణ, కమిషనర్ శేషులు మాట్లాడుతూ రోజురోజుకీ ఉష్ణోగ్రత పెరుగుతుండడంతో స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా అగ్నిమాపక అధికారులు, సిబ్బంది సూచించే సలహాలను ప్రజలు పాటించాలన్నారు. ఒకవేళ అగ్నిమాపక ప్రమాదం జరిగినట్లయితే 101నెంబర్‌కి డయల్ చేయాలన్నారు . ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ నాయకులు సాయి తిరుపతిరెడ్డి, ఎస్సార్ స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడికి పరామర్శ

**నవతెలంగాణ-పర్వతగిరి**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఉద్యమ కళాకారుడు బరిగెల వెంకటేశ్వర్లును బుధవారం బీఆర్‌ఎస్ నాయకులు, ఏనుమాముల మార్కెట్ డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం, చీమల భిక్షపతి, గోపనపల్లి సర్పంచ్ పంజా మహేష్ తదితరులు పరామర్శించారు.

## ఉచిత డ్రైవింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**నవతెలంగాణ-శాయంపేట**

జీఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా యువతకు అందిస్తున్న ఉచిత డ్రైవింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కందగట్ల రవి అన్నారు. శాయంపేట గ్రామంలోని బీసీ కాలనీ గ్రౌండ్లో జీఎంఆర్ఎం ట్రస్ట్ విన్ మోటార్స్ ఆధ్వర్యంలో గ్రామ యువకులకు ఉచిత డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించగా ముఖ్యఅతిథిగా సర్పంచ్ రవి పాల్గొని మాట్లాడారు. జీఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ, ఏరియా ఆసుపత్రి రోగులకు, అటెండెంట్లకు ఉచిత భోజన వసతి అందించడమే కాక, యువతకు డ్రైవింగ్ పై ఉచిత శిక్షణ అందించి లైసెన్సులు కూడా ఇప్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ధైనంపల్లి సుమన్, గ్రామ శాఖ అధ్యక్షుడు గాజె రాజేందర్ నాయకులు బత్తుల కార్తీక్, మారేపల్లి మోహన్, యువకులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

**నవతెలంగాణ-పర్వతగిరి**

మండల కేంద్రం లోని దేవి లాల్ తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ తల్లి జాటోత్ దానమ్మ మంగళవారం గుండె పోటుతో మృతి చెందగా బీఆర్‌ఎస్ నాయకులు పరామర్శించారు.అలాగే పర్వతగిరి మండల కేంద్రంలో ధూంధాం గాయకుడు, మండల మహిళా టిఆర్‌ఎస్ అధ్యక్షురాలు బరిగెల విజయ భర్త బరిగెల వెంకటేశ్వర్లు బైక్ ప్రమాదంలో గాయపడగా బుధవారం మాజీ జడ్పిటిసి మేడిశెట్టిరాములు పరామర్శించి ఆయనకు ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు ఎనుమాముల మార్కెట్ మాజీ వైస్‌చైర్మన్ జితేందర్‌రెడ్డి, జిల్లా కోఆప్టెడ్ సభ్యులు మహ్మద్ సర్వర్,సర్పంచ్ బానోత్ వెంకన్న,బీఆరెస్ నాయకులు ఏర్పుల శ్రీనివాస్,పంతులు,మహ్మద్ అలీ,దుర్గారావు, రాపాక నాగయ్య, గోపాల్ రావు,చందర్, ఆదొండబిక్షపతి పాల్గొన్నారు.

### కాంగ్రెస్ నాయకుల పరామర్శ

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ తల్లి దానమ్మ మతి చెందగా విషయం తెలుసుకున్న కిసాన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఎస్ఎస్‌సీ విద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలు

**నవతెలంగాణ-వేలేరు**

జెడ్పీహెచ్ఎస్ వేలేరుపాఠశాలలో హెచ్ఎం పి.నాగకుమారి అధ్యక్షతన పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు తమ జూనియర్ విద్యార్థులు ఆత్మీయ వీడుకోలు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో 10 వ తరగతి విద్యార్థులు పాఠశాలలో చదువుతున్న కాలంలో జరిగిన సంఘటనలు నెమరువేసుకొని భావోద్వేగానికి గురై తెలువక పాఠశాల ఆవరణలో ఏమైనా తప్పులు చేసివుంటే పెద్దమనసుతో క్షమించాలని ఉపాధ్యాయులను కోరారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థుల అభివృద్ధే తమ లక్ష్యమని ఉపాధ్యాయులు తెలిపారు. జీవితంలో ఎదిగిపాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకొనిరావా లని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సేంద్రీయ పద్ధతుల ద్వారా వ్యవసాయం చేయాలి

**నవతెలంగాణ-పర్వతగిరి**



రైతులు సేంద్రీయ పద్ధతుల ద్వారా వ్యవసాయం చేయాలి అని, పురుగు మందుల పిచికారిలో తప్పనిసరిగా రక్షణ దుస్తులు ధరించాలని డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్‌బిసిఐ పర్వతగిరి పియు మేనేజర్ టి.శ్రీధర్ తెలిపారు.మండలం లోని పెద్ద తండాలో నిర్వహించిన ప్రాజెక్ట్ కార్యక్రమంలో బాగంగా ప్రజ్వల్ ఫార్మర్స్ ప్రొడ్యూ సర్ కంపెనీ లిమిటెడ్ పర్వతగిరి మేనేజర్ శ్రీధర్ మాట్లాడుతూ రైతులు సేంద్రీ య పద్ధతుల ద్వారానే వ్యవసాయం చేయాలి రసాయనిక పురుగు మందులు వాడడం వల్ల జీవవైవిధ్యం దెబ్బ తినడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నా రు. కాబట్టి తమ పంటలలో పంట పరిశీలన చేసి ఈ టి ఎల్ అంటే పురుగు ఉధృతిస్థాయిని గమనించి కషాయాలను లేదా తక్కువ మోతాదు కలిగిన మందు లను రైతులు ఉపయోగించాలని చెప్పారు. పిచికారి చేసేటప్పుడు తప్పనిసరిగా రక్షణ దుస్తులు ధరించాలని, వాటి వల్ల శరీర పునరుత్పత్తి భాగాలపైన పురుగు మందుల అవశేషాలు పడకుండా రక్షింపబడతారన్నారు. అదేవిధంగా పత్తి తీయడంలో, నిల్వచేసే క్రమంలో రైతులు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలన్నా రు. పత్తితీసే క్రమంలో చెత్తాచెదారం రాకుండా చూసుకోవాలని, కలర్ క్లాత్ బ్యా గులను మాత్రమే వాడాలని తెలిపారు. గాలి వెలుతురు ఉన ప్రదేశం లో పత్తిని నిలువ చేసుకోవాలని చెప్పారు. అదేవిధంగా తరిగిపోతున్న వనరులను గుర్తించి వాటిని పునరుద్ధరించడానికి మాసంస్థ నుండి ఆగ్రో ఫారెస్ట్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అటువంటి ప్రాంతాలలో మొక్కలు నాటించడం చేపడుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యకర్తలు స్కైలాబ్ బాబు, బద్రు నాయక్, కోమల కవిత పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడుల పంపిణీ

**నవతెలంగాణ-శాయంపేట**



మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల, నవోదయ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు బుధవారం అయాన్ ఫౌం డేషన్ చైర్మన్ మహమ్మద్ మున్న పరీక్ష ప్యాడులు, పెన్నులను పంపిణీ చేశా రు. గట్లకానిపర్తి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రికార్డ్ అసిస్టెంట్ రాజ్ మహమ్మద్ పరీక్ష ప్యాడ్లు, పెన్నులను బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదువుకొని 10 జీపీఏ సాధించి కన్న తల్లిదండ్రులకు, చదివిన పాఠశాలకు, పుట్టిన గ్రామానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వరల్డ్ హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ చైర్మన్ కష్ణమూర్తి, పాఠశాల హెచ్ఎం లు సీతామహాలక్ష్మి, వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు కర్ణాకర్ రెడ్డి, భాస్కర్, రామచంద్రరావు, శారద, వసంతలత, విద్యార్థులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగ ఏర్పాట్లు పకడ్బంధీగా జరగాలి

## అదనపు కలెక్టర్ కోట శ్రీవత్స



**నవతెలంగాణ-వరంగల్**

రంజాన్ పండుగ పురస్కరించుకొని ప్రభుత్వప రంగా చేపట్టవలసిన కార్యక్రమాలపై, గిఫ్ట్‌ప్యాకెట్స్ పంపిణీ పై ప్రణాళిక బద్ధంగా పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను అదనపు కలెక్టర్ శ్రీవత్స కోట ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రంజాన్ పండగ సందర్భంగా ముస్లిం సోదరులకు బట్టల పంపిణీ, ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయు ప్రదేశాలలో ప్రభుత్వ పరంగా వసతులు కల్పన సంబంధిత విషయాలపై జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ముస్లిం మత పెద్దలు జీ డబ్ల్యు ఎం సీ, పోలీస్, వైద్య ఆరోగ్యశాఖ పంచాయతీ రాజ్, విద్యుత్, పలు శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశన్ని అదనపు కలెక్టర్ శ్రీవత్స కోట నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు రంజాన్ పండుగ జరుపుకోవ డానికి ఏమైనా సమస్యలు ఉంటే ఫిర్యాదు కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 18004251980 కూడా ఏర్పాటు చేస్తున్నట్లు జీ డబ్ల్యుఎంసీ పరిధిలో ఈ నెంబర్ 24 గంటలు అందుబాటులో ఉంటుందని అన్నారు. ముస్లిం సోదరులకు ప్రతి ఏటా మాదిరిగానే ఈ సంవత్సరం కూడా బట్టలు పంపిణీ, ప్రభుత్వపరం గా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించిన మేరకు ప్రభుత్వ ఆదేశానికి అనుగుణంగా ప్రణాళికా ప్రకారం ముందుకు వెళ్తున్నామని చెప్పారు. వరంగల్ జిల్లాకు ఇఫ్తార్ విందుకు రూ.12 లక్షల కేటాయించగా అలాగే 6 వేలగిఫ్ట్ ప్యాకెట్స్ మూడు నియోజకవర్గాల పరిధిలో 12 మసీదుల ను గుర్తించడం జరిగిందని వరంగల్ (6), నర్సంపేట (3), వర్ధన్నపేట (3)ఎంపిక చేసుకుని ఒక్కో మండలంలో 500 మంది ముస్లిం సోదరుల కు స్థానికశాసనసభ్యులు ప్రజా ప్రతినిధుల సమక్షంలో బట్టలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఇఫ్తార్ విందు జరుగు ప్రదేశాలలో ప్రభుత్వ పరంగా శానిటేషన్,వైద్య ఆరోగ్య శాఖ ద్వారా హెల్త్ క్యాంప్ ఏర్పాటు, పోలీస్ శాఖ ద్వారా బందోబస్తు నిర్వహణ, తాగునీరు వసతి, జీడబ్ల్యుఎంసీ ద్వారా లైటింగ్ ఏర్పాటు అన్ని సౌకర్యాలు పగడ్బందీగా చేపట్టాలని అధికారులకు పలు సూచనలు సలహాలు అందించారు.ఈ కార్యక్రమం లో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి విక్రమ్ కుమార్, జీ డబ్ల్యు ఎం సీ అడిషనల్ కమిషనర్ రషీద్, నర్సంపేట ఏసిపి ఏ. సంపత్ రావు, వర్ధన్నపేట ఏసిపి శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం

### ప్రభుత్వ నిర్లక్ష్యంతో గ్రూప్-1 పేపర్ లీక్
### పేపర్ లీక్‌లో దోషులను కఠినంగా శిక్షించాలి
### కాంగ్రెస్ హయాంలోనే నిరుద్యోగులకు ఉద్యోగాలు
### కాంగ్రెస్ హాత్ సే హాత్ జూడో యాత్రలో దొంతి

**నవతెలంగాణ-నెక్కొండ**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ సభ్యుడు దొంతి మాధవరెడ్డి అన్నారు. నెక్కొండ మండలంలోని సూరిపల్లి చిన్నకొర్పోల్ గ్రామల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ భారత్ జోడో యాత్ర కార్యక్రమన్నీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పాలికారు. మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలకగా మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గ్రామాల్లో పలు కాలనీలను పర్యటించి ప్రజ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే టీఎస్పీఎస్సీలో పేపర్ లీకేజీ వ్యవహారం జరిగిందన్నారు. నిరుద్యోగ జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం దీనికి కారణమైన వ్యక్తులు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజాసమస్యలను పట్టించుకోవడంలో విఫలం చెందారని ప్రజలకు ఇచ్చిన ఏఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. కేసీఆర్ కేవలం తన వ్యక్తిగత ఆస్తులు సంపాదించడం కోసమే పరితపిస్తున్నాడన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలన్నారు.

కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కుట్ర పూరితంగా రాహుల్ గాంధీ లోకసభ సభ్యత్వాన్ని రద్దు చేసిందన్నారు. రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ అవినీతి అక్రమాలపై నిరంతరం ప్రశ్నిస్తున్న రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం నీచమైన చర్యఅన్నారు. ప్రజలందరూ దీనిని వ్యతిరేకించి రాహుల్ గాంధీకి అండగా నిలువలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ జరుగుతుందని హామీ ఇచ్చారు. రైతులు పండించిన ప్రతి పంటను గిట్టుబాటు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఇందిరమ్మ భరోసా పేరుతో ప్రతి ఎకరాకు సంవత్సరానికి 15 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని



వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయడంతో పాటు భూమిలేని ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి రూ.12వేలు ఇస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి ఆరునెలల్లో రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను భర్తీచేసేందుకు నోటిఫికేషన్లు ఇవ్వడం జరుగుతుందని నిరుద్యోగు లకు హామీ ఇచ్చారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గ్యాస్, సిలిండర్, పెట్రోల్, నిత్యావసర సరుకుల ధరలు సామాన్యులకు అందుబాటులో లేకుండా విపరీతంగా ధరలు పెంచిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వ రంగ సంస్థలను కొంతమంది ప్రైవేటు వ్యక్తులకు దారదత్తం చేస్తున్నారని తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. నర్సంపేట అభివద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ హయాంలో నియోజకవర్గంలో చేసిన అభివద్ధి పనులను ప్రజలకు వివరించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించాయని ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కీ అశోక్, నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరి ప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈదునూరి సాయికృష్ణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల మైపాల్ రెడ్డి, నెక్కొండ పట్టణ యూత్ అధ్యక్షుడు సింగం ప్రశాంత్, సూరిపల్లి ఎంపీటీసీ మాదాటి శారద శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మందుల కవిరాజు, మాజీ ఎంపిటిసి గంట దయాకర్‌రెడ్డి, చిన్నకొర్పోల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొడ్డు పెళ్లి యాకయ్య చెరువు ముందు తండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కున్సోత్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ బానోత్ హరిలాల్, పులి శ్రీనివాస్, బొడ్డుపల్లిచంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదం జరిగితే కానీ పట్టించుకోరా...!

### ట్రాలీ ఆటోలలో కూలీలు వెళ్తున్న పట్టించుకోని అధికారులు
### కూలి పనికి వెళ్తూ... కానరాని లోకాలకు
### రోడ్డు ప్రమాదంలో ఇద్దరు కూలీలు మృతి
### గత ఏడాది రోడ్డు ప్రమాదంలో నలుగురు కూలీలు మృతి
### మృతులంతా పత్తిపాకకు చెందిన కూలీలే

**నవతెలంగాణ-శాయంపేట**

కూటికోసం కూలి పనికి ఆటోలో వెళుతుండగా మత్యు రూపంలో వచ్చిన కారు ఆటోను ఢీకొనడంతో మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన ఇద్దరు కూలీలు దుర్మరణం చెందారు. కూలి పని కోసం వెళ్తూ కానరానీ లోకానికి వెళ్లిపోయారు. గత ఏడాది ఏప్రిల్ 8న ట్రాలీ ఆటోలో కూలీలు వెళుతుండగా లారీ ఆటోను ఢీకొనగా నలుగురు కూలీలు మత్యువాత పడ్డారు. ఇంత జరుగుతున్న ఆర్టీవో అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ట్రాలీ ఆటోల్లో కేవలం లగేజ్ మాత్రమే తరలించాల్సి ఉండగా, ట్రాలీ యజమానులు డబ్బుల కోసం కూలీలను తరలిస్తున్నారు. ప్యాసింజర్ ఆటోలలో కూడా నలుగురికి మాత్రమే ప్రయాణించాల్సి ఎక్కువ మంది కూలీలను తరలిస్తున్నారు.

### రోడ్డు ప్రమాదంలో ఇద్దరు కూలీలు దుర్మరణం...

మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన 16 మంది కూలీలు బుధవారం ప్యాసింజర్ ఆటోలో రేగొండ మండలం పోచంపల్లికి కూలీ పనికి వెళ్తుండగా పరకాల పట్టణ శివారులోని చలివాగు వద్ద ఎదురుగా వచ్చిన కారు అతివేగంగా ఆటోను ఢీకొనడంతో కూలీలకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను వరంగల్ ఎంజీఎం కు చికిత్స నిమిత్తం తరలించగా, తీవ్రంగా గాయపడిన కొంగరి చేరాలు, దుబాసి కోమల చికిత్స పొందుతూ మరణించారు. సిలువేరు కొమరమ్మ, దుబాసి సూరమ్మ, మాసపాక సరోజన, నాలిక స్వరూప, కొంగరి లక్ష్మి, సాధు సుమ, మగ్గం సమ్మమ్మ పసుల బిక్షపతి, ఆటో డ్రైవర్ సందీప్ కు గాయాలయ్యాయి. మరణించిన కోమలకు భర్త సాంబయ్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. చేరాలుకు భార్య ప్రమీల ఉండగా సంతానం కలుగలేదు.

### గత ఏడాది నలుగురు కూలీలు మత్యువాత ....

పత్తిపాక గ్రామానికి చెందిన కూలీలు రేగొండ మండలంలో వ్యవసాయ పనులకు ఆటో ట్రాలీలో గత ఏడాది ఏప్రిల్ 8న ఉదయం 6 గంటలకే వెళుతుండగా మాందారిపేట మూలమలుపు వద్ద ఎదురుగా వచ్చిన లారీ అతివేగంతో ట్రాలీని ఢీకొనడంతో పూల మంజుల, బాబు రేణుక అక్కడికక్కడే మరణించారు. గాయపడిన దండబోయిన విమల, చల్లా ఐలుకొమరమ్మ లను చికిత్స నిమిత్తం ఎంజీఎం కు తరలించగా చికిత్స పొందుతూ మరణించారు. కోడిమాల సరోజన, చింతల రాధకు ఈ ప్రమాదంలో చేతులు విరిగిపోయాయి.

### మృతులంతా పత్తిపాక వాసులే ...

కూలి పనికి వెళ్తున్న ఆటో రోడ్డు ప్రమాదంలో బుధవారం ఇద్దరు కూలీలు మరణించారు. గత ఏడాది ఏప్రిల్ 8న కూలీలు వెళ్తున్న ట్రాలీ రోడ్డు ప్రమాదంలో కూడా నలుగురు కూలీలు మరణించగా, మతులంతా మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన వారే కావడం గమనార్హం. రోడ్డు ప్రమాదంలో బుధవారం ఇద్దరు కూలీలు మరణించడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాఫిక్ నియమ నిబంధనలు కఠిన తరం చేసి, ట్రాలీలలో కూలీలను తరలించకుండా చూడాలని, ప్యాసింజర్ ఆటోలలో పరిమితి లోపు వెళ్లేలా చర్యలు తీసుకొని, కూలీల ప్రాణాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## పెండింగ్ కేసులను వెంటనే పరిష్కరించాలి

### ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు చెట్టబోయిన విద్యాసాగర్

**నవతెలంగాణ-వరంగల్**




సమాచార కార్పొరేషన్‌లో పెండింగ్ ఉన్న కేసులను వెంటనే విచారించాలని సమాచార హక్కు రక్షణ చట్టం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు చెట్టబోయిన విద్యాసాగర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సమాచార కమిషన్ లో పెండింగ్ ఉన్న కేసులు 9267, ఆన్ లైన్ కానీ కేసులు సుమారు 3679 పై బడి ఉన్నాయనీ, ఆర్టిఐ యాక్ట్ దుర్వినియోగానికి అడుగులు వేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కమిషనర్లు లేరనే భావనతో కాలయాపన చేస్తున్న ప్రభుత్వ అధికారులు (పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్స్)తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ లు నెల పైబడి ఇప్పటివరకు కనీసం సమాచార కమిషనర్లను, ప్రధాన కమిషనర్లను నియమించకుండా తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం కాలయాపన చేస్తుందనీ ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో అభ్యర్థులకు పరిష్కారం చేయాలని ఇప్పటివరకు సమాచార కమిషనర్లను నియమించకుండా , రోజు రోజుకు సెక్షన్ 19(3) వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పెండింగ్ ఉన్న అభ్యర్థనలను త్వరి తంగా పూర్తి చేయాలని డిమాండ్ చేసారు.

దేశంలో 2022 నాటికి తెలంగాణ రాష్ట్రం 11వ స్థానానికి చేరిందనీ అన్నారు. వెంటనే తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ ను నియమించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యం

**నవతెలంగాణ-వేలేరు**

అభివద్ధి బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యం ఎంపీపీ కేశిరెడ్డి సమ్మిరెడ్డి, జెడ్పీటీసీ చాడ సరిత అన్నారు. బుధవారం వేలేరు మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు మరిజె నర్సింగరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో వేలేరు మండలం అన్ని రంగాల్లో అభివద్ధి చెందుతుందని అన్నారు. మండలం లోని వేములపల్లి నుండి కన్నారం గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 4.26 కోట్లు, బండతండా (మాటుతండా) నుండి ఎర్రబెల్లి వరకు రూ.1.10 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఆయా గ్రామాలకు బీటీ రోడ్డు నిర్మాణానికి మొత్తం రూ. 5.36 కోట్లు నిధులు మంజూరు చేసిన రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే రాజయ్య కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కీర్తి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ సంపత్, కోఆప్షన్ సభ్యులు జానీ, సర్పంచ్ లు మ్యాక రవీందర్, రాంచందర్, మండల సమన్వయకర్త రాజేశ్వర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్‌ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరిక

**నవతెలంగాణ-చెన్నారావుపేట**

మండల పరిధిలోని తోపనగడ్డ గ్రామ పంచాయతీ కి చెందిన బిఆర్‌ఎస్ పార్టీ 6వవార్డ్ సభ్యుడు గుగులోత్ జయరాం,గ్రామ ముఖ్య నాయకులు నూనవత్ భిక్షపతి, లింగగిరి గ్రామముఖ్య నాయకులు మెడ బోయిన శ్రీను బుధ వారం బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో చేరగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్,జిల్లా కార్యదర్శి మొగిలి వెంకటొరెడ్డి,నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్,గ్రామ సర్పంచ్ మాధారపు భాస్కర్, సర్పంచులు సిద్దేన రమేష్, తప్పెట రమేష్,భద్రు నాయక్,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు ఎద్దు మృతి

**నవతెలంగాణ-వేలేరు**

మండల కేంద్రం వేలేరు గ్రామానికి చెందిన అతి నిరుపేద రైతు జెట్టి బొందయ్యకు చెందిన ఎద్దు బుధవారం సాయంత్రం ఉరుములు, మెరు పులతో కురిసిన వర్షానికి పిడుగు పడడడంతో మతి చెందిన సంఘటన జరిగింది. ఎద్దు మృతి చెందటంతో బొందయ్య దంపతుల రోదనలు మి న్నంటాయి. తమను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకొంటున్నారు.

## ప్లాస్టిక్‌ను వేరు చేద్దాం...చెత్తను కంపోస్ట్ చేద్దాం

**నవతెలంగాణ-హన్మకొండ**

ప్లాస్టిక్ ను వేరు చేద్దాం చెత్తను కంపోస్ట్ చేద్దాం అనే నినాదాన్ని ప్రజలకు చేరువ చేయాలని ప్రేరణ ఫౌండేషన్ అధ్యక్షులు పెండ్లి ఉపేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుదవారం ప్రేరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని మహిళా స్వయం సహాయక బందాలు మహిళా కార్యకర్తలచే ప్లాస్టిక్ ను వేరు చేద్దాం చెత్తను కంపోస్ట్ చేద్దాం అనే నినాదాన్ని ప్రయోగాత్మకంగా హన్మకొండ బాల సముద్రంలోని అంబేద్కర్ కూరగాయల మార్కెట్ విక్రయదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ప్రేరణ ఫౌండేషన్ ఇంకా ఇతర సామాజిక సంస్థలు ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ లోకల్ చాప్టర్ నేతాజీ వాకర్స్ అసోసియేషన్ నేతాజీ అలయన్స్ క్లబ్ వాకర్స్ ఇంటర్నేషనల్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ మున్సిపల్ కార్పొరేషన్ స్వయం సహాయక బందాలు మహిళా కార్యకర్తలుమొదలగు సంస్థల సభ్యులు ముందు ఉండి దీన్ని వల్ల కలిగే ఫలితాలు పరిణామాలను వివరిస్తూ ప్రత్యేకంగా కూరగాయల మార్కెట్లలో వచ్చే చెత్తను మనము కంపోస్టు ఎలాగ మార్చుకోవచ్చు దానిని దానిని కిచెన్ గార్డెన్స్ పెంచుకోవడానికి ఎలా సద్వినియోగపరుచుకోవచ్చో కాలుష్యాన్ని ఎలా తగ్గించుకోవచ్చో స్వచ్ఛమైన ఆక్సిజన్ ఎలా పొందవచ్చో చక్కగా వివరించారు.

## మంత్రి ఎర్రబెల్లిని కలిసిన గట్టిగల్ పార్టీ శ్రేణులు

**నవతెలంగాణ-రాయపర్తి**



గట్టిగల్ బిఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందించారు. బుధవారం పర్వతగిరి లోని మంత్రి స్వగహంలో కలిసిన వారు ముదిరాజుల ఆరాధ్య దైవం పెద్దమ్మ గుడి, కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణాల మంజూరును కోరగా తక్షణమే స్పందించిన మంత్రి 10 లక్షల రూపాయలను మంజూరు చేశారు.. వెన్నంటే ఉండే కార్యకర్తలకు, ప్రజలకు ఎంతటి సహాయాన్నైనా అందిస్తా నని అన్నారు. అనంతరం బీసీ సెల్ మండల అధ్యక్షుడు చెవ్వ కాశీనాథం మాట్లాడుతూ మంత్రి సహకారం మరువలేనిది అని కొనియాడారు. ప్రజా అవసరాలు తీర్చడంలో తిరుగులేని నాయకుడు ఎర్రబెల్లి అని వ్యాఖ్యానించారు. ముదిరాజులకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వారి ఆర్థిక ప్రగతికి బాటలు వేస్తుందని తెలిపారు. కెసిఆర్, ఈడిఆర్ నాయకత్వంలో ముదిరాజుల కుటుంబాల్లో వెలుగులు నిండాయని పేర్కొన్నారు. ఎల్లప్పుడు దయన్న వెంటే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిన్నాల వనజ లక్ష్మి నారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిన్నాల శ్రీనివాస్, చిర్ర యాక సాయిలు, రామకష్ణ, ప్రవీణ్, దాసరి శ్రీనివాస్, కుమార్, పసుల లింగయ్య, ముదిరాజ్ నాయకులు చెవ్వ పాపయ్య, చెవ్వ వెంకన్న, నరసింహుల సంపత్, వెంకటేష్, నరసింహుల వెంకన్న యాకన్న, లింగమూర్తి, శ్రీను,చిన్నబోయిన లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

**నవతెలంగాణ-వేలేరు**



మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎర్రబెల్లిలో హెచ్ ఎం ఏ.మాధవి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎస్సై డి.హరిత సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై డి హరిత మాట్లాడుతూ కంప్యూటర్ టెక్నాలజీని ఉపయోగించి చేసే ఆర్థిక, భద్రత తదితర నేరాలను సైబర్ నేరాలంటారని, ఇటువంటి నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగివుండి మీరు మోసానికి గురికాకుండా ఉండడంతోపాటు సమాజాన్ని జాగతం చేయాలని విద్యార్థులకు సూచించారు. సైబర్ నేరాలకు గురి అయినపుడు 24 గంటల లోపు 1930 కు డయల్ చేస్తే మోసపోకుండా సహాయం అందుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గూడ కవితా రాజ్ - కుమార్, ఉపసర్పచ్ అల్లం సతీష్, వార్డ్ సభ్యులు చిలుక బాస్కర్, ఎసెంసి ఛైర్మన్ రమాదేవి, సిఆర్పి మొగిలిచెర్ల శ్రీనివాస్,పోలీసు సిబ్బంది సునిల్, సుమన్, ఉపాధ్యాయులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ నుండి యాలాద్రి పార్టీ బహిష్కరణ


**నవతెలంగాణ-పర్వతగిరి**

బిఆర్‌ఎస్ మండల పార్టీ, సమన్వయ కమిటీ ఆదేశాల మేరకు బీఆర్‌ఎస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న చింత నెక్కొండ మాజీ ఎంపీటీసీ దబ్బేట యాలాద్రిని బీఆర్‌ఎస్ పార్టీ నుండి బహిష్కరించినట్లు మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమార్, సమన్వయ కమిటీ తెలిపారు.యాలాద్రి పలు మార్లు హెచ్చరించినప్పటికి కూడా మళ్లీ మళ్లీ బీఆర్‌ఎస్ పార్టీకి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న క్రమం లో పార్టీకి నష్టం వచ్చే విధంగా ప్రవర్తిస్తున్నందున బీఆర్‌ఎస్ పార్టీ నుండి శాశ్వతంగా బహిష్కరించడం జరిగిందని తెలిపారు.

## ప్రజలకు ప్రభుత్వానికి వారధులుగా పాత్రికేయులు

### ఎమ్మెల్యే ఒడితెల సతీష్ కుమార్

**నవతెలంగాణ-ఎల్కతుర్తి**



ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులుగా పాత్రికేయుల పాత్ర మరువలేని దని, హుస్నాబాద్ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో, నూతనంగా ప్రెస్‌క్లబ్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, పాత్రికేయులు ఎలాంటి లాభాపేక్ష లేకుండా, వృత్తి ధర్మం నిర్వహిస్తున్నారని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించార ని గుర్తు చేశారు. పాత్రికేయ వత్తిలో ఉంటూ ఇప్పటివరకు వారు సంపాదించుకున్నది ఏమీ లేదని, ఉదయం 6 గంటల నుండి రాత్రి పొద్దుపోయే వరకు శ్రమించి, వార్తలను సేకరించి పత్రికలకు పంపిస్తారని కొనియాడారు ,ఏదేమైనా ఫోర్త్ ఎస్టేట్ గా పిలువబడే పత్రికారంగం నిజాయితీతో నిబద్ధత తో పనిచేయాలని సూచించారు. పాత్రికేయ సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్ ఐటీ మంత్రి కేటీఆర్ దష్టికి తీసుకువెళ్లి తొందరలోనే వారి సమస్యలను పరిష్కారమయ్యే దిశగా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. నూతనంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికైన బాణాల దన్ రెడ్డిని సత్కరించారు ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా జడ్పీ చైర్పర్సన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్, ఎంపీపీ మేకల స్వప్న, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్ ,సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, రైతు బంధు మండల కన్వీనర్ పోరెడ్డి రవీందర్ రెడ్డి, వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, తాసిల్దార్ గుజ్జుల రవీందర్ రెడ్డి, ఎంపీడీవో తూర్పాటి సునీత, ఎలుకతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్సై జక్కుల పరమేష్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సుఖిన సంతాజీ, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కుడితాడి చిరంజీవి, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు ఎండి నసూర్, టిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు గొల్లె మహేందర్, ఎల్తూరి స్వామి, తంగడ మహేందర్, అన్ని గ్రామాల సర్పంచులు ,ఎంపీటీసీలు ,పాత్రికేయులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ఏరియాలో విద్యుత్ అధికారుల దాడులు

**నవతెలంగాణ - ములుగు**

ములుగు మండల పరిధి కన్నాయిగూడెం గ్రామంలో విద్యుత్ శాఖ ఏఈ, లైన్మెన్, సంబంధిత అధికారులు ఆదివాసీ గిరిజన నివాసాలలో విద్యుత్తును వినియోగిస్తున్న తీరును బుధవారం తనిఖీ చేశారు. చట్టపరంగా విద్యుత్తును వాడుటకు మీటరు తప్పనిసరి అని, మీటర్ లేకుండా విద్యుత్ వాడితే చర్యలు తప్పవని వివరించారు. కాగా గిరిజనులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలకు గృహ విద్యుత్ వినియోగంకు తమకు 100 యూనిట్ల వరకు వినియోగించుకొనుటకు ప్రకటనలిచ్చారన్నారు. దీంతో తాము మీటర్లకు అప్లై చేయలేదని, విద్యుత్ అధికారుల సూచనల మేరకు గ్రామ అభివృద్ధికి పాటుపడతామన్నారు. సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణ నిరసన దీక్ష

**నవతెలంగాణ మల్హర్‌రావు**

రాహుల్‌గాంధీని లోక్ సభ సభ్యత్వం రద్దు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం మంథని నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పరిరక్షణ నిరసన దీక్ష కార్యక్రమం నిర్వహించారు. మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు హాజరై మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేయడం సరికాదని అన్నారు. మోడీకి అదానీ సంబంధం పై ప్రశ్నించగా, పార్లమెంటు లోకి రాకుండా అడ్డుకోవడం కోసం కుట్ర పన్నారన్నారు. ప్రజలందరూ 2024 లో నరేంద్ర మోడీనీ భూస్థాపితం చేస్తారని హెచ్చరించారు. కొల్లూర్ పట్టణంలో భారీ ర్యాలీని ఏర్పాటు చేస్తామని అన్నారు. నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### రాహుల్ గాంధీ పై అనర్హత వేటు సరికాదు
### ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ పోరిక సమ్మయ్య నాయక్

**నవతెలంగాణ భూపాలపల్లి**

రాహుల్ గాంధీ పై అనర్హత వేటు సరికాదని ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ పోరిక సమ్మయ్య నాయక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సమ్మయ్య నాయక్ మాట్లాడారు. ప్రధాని మోడీ రాహుల్ గాంధీని నేరుగా ఎదుర్కొనే ధైర్యం లేకే కుట్రపన్ని ఈ రకంగా వేటు వేశారని విమర్శించారు. దేశ ఐక్యత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ భారత్ జోడో యాత్ర చేపట్టడం, అదానీ - మోడీ చీకటి స్నేహంపై నిలదీయడం, అదానీ కంపెనీల వ్యవహారాలపై జేపీసీ వేయాలని పార్లమెంట్ వేదికగా పోరాటం చేయడం ప్రధాని మోడీకి కంటి మీద కునుకులేకుండా చేస్తు న్నాయన్నారు. దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతోందని వ్యాఖ్యానించారు. ప్రధాని మోడీ, అదానీపై చర్చ జరగకుండా బీజేపీ అన్ని రకాలుగా ప్రయత్నిస్తోందన్నారు. రానున్న రోజుల్లో బిజెపి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రవి, నాయకులు నవీన్, రాజేష్ విజేందర్, రజనీకాంత్, సురేష్ ,సదానందం వెంకటేష్ ,ప్రేమ్ కుమార్, అఖిల్ పాల్గొన్నారు.

**మహదేవపూర్ :** రాహుల్ గాంధీ లోక్ సభ సభ్యత్వం రద్దు చేయడాన్ని నిరసిసూ మంథని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన ప్రజాస్వామ్య పరిరక్షణ నిరసన దీక్షలో మంథని ఎమ్మెల్యే దూదిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి మహాదేవపూర్ మండల నాయకులు పాల్గొన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, వామన్ రావు, కామిడి శ్రీనివాస్‌రెడ్డి, మానేం మహేష్, బాపురెడ్డి ఉన్నారు.

## విద్యార్థుల గోస పట్టని అధికారులు

**నవతెలంగాణ-మహాదేవపూర్**

మండల కేంద్రంలోని ఎస్సీ బీసీ హాస్టల్స్‌ను బుధవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మహాదేవపూర్ శాఖ నగర కార్యదర్శి గోగుల కృష్ణ సందర్శించడం జరిగింది. వరంగల్ విభాగ హాస్టల్ కో కన్వీనర్ గుజ్జుల ప్రేమ్ కుమార్, భూపాలపల్లి జిల్లా హాస్టల్ కన్వీనర్ పేట సాయి, మహాదేవపూర్ నగర హాస్టల్ కన్వీనర్ రాహుల్ పాల్గొని విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ బీసీ హాస్టల్ లో ఉన్న కాంపౌండ్ వాల్ ఫ్యాన్ తదితర సమస్యలు ఉన్నాయని పరిష్కరించాలన్నారు. లేదంటే ఏబీవీపీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామన్నారు. కార్యకర్తలు అనిల్ ,రాకేష్ ,నరేష్ ,సిద్ధు ,రాహుల్ ,అజయ్ పాల్గొన్నారు

## నేడు వైభవంగా శ్రీరామనవమి

**నవతెలంగాణ- తాడ్వాయి**

మండలంలోని కాటాపూర్ లో నేడు శ్రీరామనవమి వేడుకలు శ్రీ సీతారాముల కళ్యాణం సర్పంచ్ పుల్లూరి గౌరమ్మ, రామాలయం కమిటీ అధ్యక్షులు దిడ్డి మోహన్ రావు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరగనున్నాయి. సీతారాముల ఆలయం అంగరంగ వైభవంగా, విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. శ్రీరామ నవమి రోజు బిజెపి నాయకుడు మేడిశెట్టి పురుషోత్తం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సీతారాముల కళ్యాణం వీక్షించేందుకు మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు భారీగా తరలిరానున్నారు. కాటాపూర్ రామాలయ మండపంలో వేద మంత్రోచ్ఛరణల మధ్య అర్చకులు సీతారాముల కళ్యాణాన్ని నిర్వహిస్తారు.

## మే 15 నుంచి 26 వరకు
## యువ విగ్యాన్ కార్యక్రమం : డీఈఓ

**నవతెలంగాణ - ములుగు**

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ( ఇస్రో) ఆధ్వర్యంలో అన్ని యాజమాన్యాల పాఠశాలలలో లో 9 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వేసవి కాలంలో మే 15 నుండి మే 26 వరకు (వైయువిఐకెఏ) యువ విగ్యాన్ కార్యక్రమం -2023 నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని తెలిపారు. ఆసక్తి కలిగి పాల్గొనే విద్యార్థులు ఆన్లైన్ ద్వారా పేర్లను www.isro.gov.in వెబ్ సైట్ లో నమోదు చేసుకోవాలని చెప్పారు. ఇందుకు ఏప్రిల్ 3వరకు అవకాశం ఉందని చెప్పారు. ఈ శిక్షణ కార్యక్రమం పూర్తిగా ఆవాస పద్ధతిలో జరుగుతుందని అన్నారు.అ దనపు సమాచారం కోసం క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డిని 9603672289లో సంప్రదించాలని సూచించారు.

### ' మోడీ ని విమర్శించే నైతిక అర్హత కేటీఆర్‌కు లేదు'

**నవతెలంగాణ - ములుగు**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పై మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ఖండిస్తున్నామని, మోడీని విమర్శించే హక్కు ఆయనకు లేదని బిజెపి జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మోడీ పై విమర్శలు చేసే ముందు కేటీర్ స్థాయి తెలుసుకోవాలన్నారు. రాష్ట్రాన్ని గాలికి వదిలేసి న సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్ మాత్రమే పరిమితమయ్యాడని అన్నారు. రాష్ట్రంలో అవినీతి అక్రమాలు ఎరుగుతుంటే కట్టడి చేయలేని వారు మోడీని విమర్శించడం సిగ్గుచేటని అన్నారు. గ్రూప్ వన్ పేపర్ లీకేజీ విషయంలో ప్రత్యక్ష ఆరోపణలు ఎదుర్కొంటున్న కేటీఆర్ చిల్లర వ్యాఖ్యలు మానుకోవాలని అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని అన్నారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, నియోజకవర్గ కన్వీనర్ సిరికొండ బలరాం,గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ,పాలసీ అండ్ రీసెర్చ్ కన్వీనర్ భూక్య రాజు నాయక్, నియోజకవర్గ నాయకులు భూక్య జవహర్లాల్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు చంద మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంలో ఎదురుకోలు

**నవతెలంగాణ-మహాదేవపూర్**

మండలంలోని కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయం అయినా శ్రీ రామాలయంలో బుధవారం సాయంత్రం ఎదురుకోలు సేవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో కాళేశ్వరం ఎంపీటీసీ రెవెళ్లి మమతా, కాళేశ్వరం గ్రామ సర్పంచ్ వెనపురెడ్డి వసంత, ఆలయ ధర్మకర్తలు ఆడప సమయ్య, బండి రాజయ్య, కుంభం పద్మా, కామిడి రామ్ రెడ్డి, కలికోట దేవేందర్, డి.ప్రశాంత్ రెడ్డి, మరియు ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు .

# విద్యుద్ఘాతంతో ఇల్లు దగ్ధం

**నవతెలంగాణ-మహదేవపూర్**

మహాదేవపూర్ మండలంలోని రాపల్లి కోట గ్రామంలో బుధవారం మధ్యాహ్నం విద్యుద్ఘాతంతో బొగ్గుల భాస్కర్ అనే రైతు ఇల్లు దగ్ధమైంది. 11 క్వింటాళ్ల పత్తి, 14,300 నగదు, టీవీ , కూలర్, ఫ్రిడ్జ్ ఇంట్లో ఉన్న బట్టలు మొత్తం కాలి బూడిదైనట్టు బాధితులు తెలిపారు. గ్రామస్తులంతా వెంటనే నీరు పోసి మంటలు అదుపులోకి తీసుకువచ్చారు. ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలిపారు. సంఘటన స్థలానికి తాసిల్దార్ శంకర్ చేరుకుని వివరాలు సేకరించారు. కట్టుబట్టలతో నిలువ



నిలువ నీడ లేకపోయిందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుల కోరారు. రెండు క్వింటాళ్ల బియ్యం కూడా కాలి బూడిదైనట్టు బాధితులు భాస్కర్ తెలిపారు.

## సైన్స్‌తోనే వ్యక్తిత్వ వికాసం : భారత నాస్తిక సమాజం

**నవతెలంగాణ-మహదేవపూర్**

సైన్స్ తోనే వ్యక్తిత్వ వికాసం అని భారత నాస్తిక సమాజం రాష్ట్ర నాయకుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. మహాదేవపూర్ మండల పరిధిలో బొమ్మపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకంలో భాగంగా పాఠశాల ఆవరణలో బుధవారం క్యాంపు కోఆర్డినేటర్ పరశరాములు అధ్యక్షతన మహిమలు బూటకం- సైన్స్ నిజం అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పులేటి నరేష్ మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం ఎంతో అభివద్ధి చెందుతున్న తరుణంలో ఇప్పటికీ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో మూఢనమ్మకాలు నమ్మడం దురదష్టకరమని అన్నారు. విద్యార్థి దశలోనే



మూఢనమ్మకాలు వీడుతూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. దయ్యాలు భూతాలు మంత్రాలు బూటకమని, సైన్స్‌తో సైనికుడిలా విద్యార్థులు ముందుకు నడవాలన్నారు. అనంతరం పలు మ్యాజిక్ షోలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ జి. రమేష్, అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## కుట్టుమిషన్లు, సైకిల్లు పంపిణీ

**నవతెలంగాణ-మహదేవపూర్**

మహాదేవపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాంలో భాగంగా జీ58 బెటాలియన్ సిఆర్పిఎఫ్ సిబ్బందితో కలిసి బుధవారం సివిల్ పోలీసులు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల వారికి కుట్టుమిషన్లు, దివ్యాంగులకు సైకిళ్ళు పంపిణీ చేయడం జరిగింది. సిఐ టీ కిరణ్ , ఎస్సై రాజ్ కుమార్ సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

పలిమెల పోలీస్ స్టేషన్‌లోనూ సివిక్ ప్రోగ్రాం నిర్వహించారు. సీఆపిఎఫ్ 58 బెటాలియన్ డి కంపనీ ఇంచార్జ్ సుబ్బరాజు, మహదేవపూర్ సిఐ కిరణ్, పలిమెల ఎస్సై అరుణ్, పిఎస్ సిబ్బంది పాల్గొన్నారు. వికలాంగులకు ట్రై సైకిల్స్, మహిళలకు కుట్టు మిషన్లు, యువతకు సైకిల్స్ పంపిణీ



చేయడం జరిగింది. మహిళలు, వికలాంగులు ఆర్థికంగా ఎదగాలని కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. అనంతరం క్రీడాకారులకు టీ షర్ట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఆర్పిఎఫ్ 58 బెటాలియన్ డి కంపనీ ఇంచార్జ్ సుబ్బరాజు, మహదేవపూర్ సిఐ కిరణ్, పలిమెల ఎస్సై అరుణ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొలిక్కిరాని శ్రీనిధి లోన్స్ అవకతవకలు

**నవతెలంగాణ-కన్నాయిగూడెం**

మండలంలోని గత మూడు నెలల క్రితం శ్రీనిధి లోన్స్‌లో అవకతవకలు జరిగిన సంఘటన తెలిసిందే అయినా ఇప్పటివరకు శ్రీనిధి లోన్స్ లో జరిగిన అవకతవకల పై కొలిక్కి రాలేదని లక్ష్మీపురం శ్రీరామ ఆంజనేయ గ్రామ ఐక్య సంఘం సభ్యులు తమ గోడును వెల్లబుచ్చుతున్నారు. బుధవారం శ్రీనిధి లోన్స్ లో అవకతవకల పై శ్రీనిధి రీజనల్ మేనేజర్ అనిల్ గ్రామైక్య సంఘం సభ్యులకు మహిళా పొదుపు సంఘం సభ్యులకు వివరించారు. అయినా తమకు న్యాయం జరగలేదని గ్రామ ఐక్య సంఘం సభ్యులు ఆరోపిస్తున్నారు. శ్రీనిధిలో అప్పు జమ చేసే విషయంలో స్థానిక సీఏ భారీ అవకతవకలకు పాల్పడ్డట్టు గ్రామైక్య సంఘం సభ్యులు ఆరోపిస్తున్నారు. శ్రీనిధి అధికారులు వచ్చిన పూర్తి స్థాయిలో కొలిక్కి రాలేదని తమకు న్యాయం జరిగేలా చూడాలని



కోరుతున్నారు. శ్రీరామ ఆంజనేయ గ్రామ ఐక్య సంఘం అధ్యక్షురాలు రజియాజి శ్రీనిధి లోన్స్‌లో అప్పు జమ చేయడంలో అవకతవకలు జరిగాయని, ఇప్పటివరకు పూర్తిస్థాయిలో సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. స్థానిక సీఏ మహిళా సంఘం సభ్యులు కట్టిన అప్పు కంటే తక్కువ అప్పు కట్టినట్టు చూపిస్తున్నారని అన్నారు. తక్షణమే సమస్యను పరిష్కరించే చర్యలు చేపట్టాలని ఆమె కోరారు.

## 40 వసంతాలు తెలుగు ప్రజల కోసం టీడీపీ నిలబడింది

### జిల్లా నాయకులు జనార్ధన్‌రావు,

**నవతెలంగాణ-భూపాలపల్లి**

గత 40 వసంతాలు టీడీపీ తెలుగు ప్రజల కోసం నిలబడిందని ఆ పార్టీ జిల్లా నాయకులు వరంగల్ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి మొక్కిరాల జనార్ధన్‌రావు అన్నారు. బుధవారం టిడిపి 41వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మహనీయుడు అన్న నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనార్ధన్ రావు మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం తెలుగుదేశం పార్టీని సీనియర్ ఎన్టీఆర్ స్థాపించి తెలుగుజాతి ఉనికిని గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పడం జరిగిందని గుర్తు చేశారు. తన సంక్షేమ పథకాల ద్వారా, పాలనా సంస్కరణల ద్వారా రాజకీయరంగంలో ఒక నూతన అధ్యాయాన్ని సృష్టించారని అన్నారు. చంద్రబాబు నాయకత్వంలో ఒక బలమైన, ప్రభావవంతమైన పాత్రను పోషించి తెలుగు వారి సమర్థతను చాటి చెప్పినది తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు పాలనలో అనేక



పథకాలు తీసుకొచ్చారన్నారు. సైబరాబాద్ అనే మహానగరాన్ని నిర్మించాడన్నారు. అది నేడు తెలంగాణ రాష్ట్రానికి ఆదాయం విషయంలో కామదేనువుగా మారిందని అనానరు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు ఎక్కువ ప్రయోజనం చేకూర్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. ఇప్పటికైనా తెలుగుజాతి ప్రజలందరూ ఏకమై పార్టీ ఆవిర్భావ లక్ష్య సాధనకై ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల నగేష్ వరంగల్ పార్లమెంట్ కార్యదర్శి కందుకూరి నరేష్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, బంటుపల్లి పాల్గుణ, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, నల్ల రవి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి , గాజ శ్రీనివాస్ రేగొండ మండలం అధ్యక్షులు, సంతోష్, శ్రవణ్, బక్కిన భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రారంభమైన రాములోరి కళ్యాణం

**నవతెలంగాణ - కాటారం**

సీతారాముల కల్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. కాటారం మండల కేంద్రంలోని భక్తాంజనేయ స్వామి దేవాలయం ఆధ్వర్యంలో శ్రీ సీతారామ కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా ప్రారంభ వేడుకలు బుధవారం జరిగాయి. ఉత్సవ మూర్తులను బచ్చు అశోక్ దంపతులు అందజేయగా, మకర తోరణం దోమల శ్రీనివాస్ దంపతులు అందజేశారు. పురోహితులు నిఖిల్ చారి ఆధ్వర్యంలో స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారికి మంగళహారతులతో నీరాజనాలు సమర్పించారు. ఈ సందర్భంగా జల్లారం మల్లయ్య దంపతులు అన్నదానం నిర్వహించారు. భక్తాంజనేయ స్వామి దేవాలయం కమిటీ నిర్వాహకులు గురువారం పెళ్లి వేడుకలను ఆర్భాటంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు.

## విద్యార్థి కుటుంబానికి ప్రిన్సిపాల్ పరామర్శ

**నవతెలంగాణ-మొగుళ్ళపల్లి**

మండలకేంద్రానికి చెందిన కొరికిషాల మోడల్ స్కూల్ లో చదువుతున్న బండారి అఖిల్ ఇటీవలే ప్రమాదవశాత్తు కొరికిషాల వాగులో పడి మతి చెందాడు. గురువారం విద్యార్థి కుటుంబ సభ్యులను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హైమావతి,స్కూల్ చైర్మన్ దేవునూరి కుమారస్వామి లు పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి మనోధైర్యం కలిపించారు. నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఆమె వెంట మోడల్ ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళంలి

**నవతెలంగాణ-వాజేడు**

వాజేడు మండలం మొరుమూరు గ్రామంలో సీతారాముల నూతన ఆలయ నిర్మాణానికై మాజీ నూగురు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోదెబోయిన బుచ్చయ్య రూ.10,001 (పదివేల ఒక్క రూపాయల విరాళం సర్పంచ్ పూసం నరేష్, ఉప సర్పంచ్ కోటేశ్వరరావుల ద్వారా ఆలయ కమిటీ కి అందజేశారు.

## బియ్యం,నగదు అందజేత

**నవతెలంగాణ -తాడ్వాయి**

మండలంలోని గంగారంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కొండ్రాతి వెంకటయ్య కుటుంబాన్ని బుధవారం తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పొదెం కృష్ణ ప్రసాద్, టిఆర్ఎస్ పార్టీ గంగారం గ్రామ కమిటీ అధ్యక్షుడు యాలం విక్రమ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు కలిసి పరామర్శించి, 25 కేజీల బియ్యం, రూ. 2016 నగదు, నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా పొదెం కృష్ణ ప్రసాద్, బీఆర్ఎస్ గంగారం గ్రామ కమిటీ అధ్యక్షులు యాలం విక్రమ్, స్థానిక సర్పంచ్ గౌరబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. మాజీ ఎంపిటిసి దానక నర్సింగరావు, నాయకులు బెల్లం కొండ రోశయ్య, గండు బిక్షపతి, మల్లెల నాగేశ్వరరావు, పుల్లూరి రాజు, వడకపురం బాలయ్య, గౌరబోయిన రాజబాబు, నరసయ్య తదితర నాయకులు, కుటుంబ సభ్యులు, బంధువులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### సిఆర్పిఎఫ్ పోలీసులు కుట్టుమిషన్ అందజేత

**నవతెలంగాణ -మహాముత్తారం**

మహ ముత్తారం పోలీస్ స్టేషన్‌లో సివిక్ ప్రోగ్రాం నిర్వహించారు. సీఆపిఎఫ్ 58 బెటాలియన్ బికంపనీ డిఎస్పి మంజుల ,సీఐ లేనిస్ అడవిముత్తారం ఎస్సై సుధాకర్ పిఎస్ సిబ్బంది పాల్గొన్నారు. మహిళలకు కుట్టు మిషన్లు, యువతకు సైకిల్స్ పంపిణీ చేయడం జరిగింది. క్రీడాకారులకు టీ షర్ట్స్ పంపిణీ చేయడం జరిగింది.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**నవతెలంగాణ-గణపురం**

మండల కేంద్రానికి చెందిన గడ్డమీది రాజు (42) కడుపునొప్పి భరించలేక బుధవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య రజిత కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. రాజు గత కొన్ని సంవత్సరాలుగా కడుపునొప్పితో బాధ పడుతుండే వాడు. ఈ క్రమంలో బుధవారం తాను పనికి వెళ్లగా ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆమె ఫిర్యాదు మేరకు ఎస్ఐ అబీనవ్ కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ములుగు సామాజిక ఆసుపత్రిక తరలించారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే నాలుగో వార్షికోత్సవ వేడుకలు

**నవతెలంగాణ రేగొండ**

మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర పాఠశాల నాలుగో వార్షికోత్సవ వేడుకలు బుధవారం పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ శిలారమణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఆర్సిఓ రాంరెడ్డి, డి సి ఓ ఏ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఆటపాటల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. విద్యార్థులు చిన్ననాటి నుండే ఒక ప్రణాళికను ఎంచుకొని దానిని చేరుకునేందుకు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియజేశారు. విద్యార్థులకి విద్య నివేదికపై పలు సూచనలు సలహాలిచ్చారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ పాఠశాల ప్రగతినివేదిక వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బందం సతీష్ కుమార్, పాల్, సాంబరాజు శ్రీనివాస్ రవి నాగరాజు ధనుంజయ విద్యాసాగర్ చంద్రమౌళి సమ్మయ్య, కృష్ణవేణి, ప్రవీణ్ కుమార్, ధన్ పాల్ పాల్గొన్నారు.

### కంటి వెలుగు సద్వినియోగం చేసుకోవాలి

**నవతెలంగాణ-మల్హర్‌రావు**

అంధత్వము నివారణయే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొండంపేట ఉప సర్పంచ్ మెడ రాజశ్రీ కోరారు. బుధవారం పంచాయతీ కార్యదర్శి కుమార స్వామి తో కలిసి పంచాయతీ కార్యాలయంలో కంటివెలుగును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాట్లాడారు గ్రామంలో అన్ని వర్గాల ప్రజలు కంటి వెలుగు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కంటి వెలుగు క్యాంపులో వైద్యులు అవసరమైన వారికి మందులు, అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఉప సర్పంచ్ శ్రావణ్, వార్డు సభ్యులు,ఐకెపి, ఐసిడీఎస్, రేషన్ డీలర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### సద్వినియోగం చేసుకోవాలి

**నవతెలంగాణ-గణపురం**

కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ తాళ్లపల్లి మంజుల భాస్కర్ రావు అన్నారు. బుధవారం మండలంలోని పరుశురాం పల్లి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు కంటి వెలుగులో కంటి అద్దాలతో పాటు అవసరమైతే ఆపరేషన్ కూడా చేపిస్తామని కంటి వెలుగుకు ప్రజలు హాజరు కావాలన్నారు.

## గాయపడ్డ గీత కార్మికుడికి పరామర్శ

**నవతెలంగాణ-గణపురం**

మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు పల్లె సదయ్య తాటి చెట్టు నుండి జారి గాయాల పాలైన కార్మికున్ని బుధవారం ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్‌గౌడ్ పరామర్శించారు. గౌడ సంఘం అధ్యక్షుడు మామిండ్ల వెంకటేశ్వర్లు. మార్క కొమురయ్య గౌడ్, మార్క కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

## పుట్ట మధు పరామర్శ

**నవతెలంగాణ- కాటారం**

కాటారం మండలం గారేపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన తోట మల్లక్క కుటుంబాన్ని పెద్దపెల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ బుధవారం పరామర్శించారు. జిల్లా నాయకులు జక్కు రాకేష్, మండల అధ్యక్షుడు తోట జనార్ధన్, మండల యూత్ అధ్యక్షులు రామిళ్ళ కిరణ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ రాజేంద్ర చారి, మహిళా అధ్యక్షులు ఏలుబాక సుజాత, సింగిల్ విండో వైస్ చైర్మన్ దెబ్బట స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొండ గొర్ల వెంకటస్వామి, చీమల వంశీ తదితరులు ఉన్నారు.

## బాధితుడికి పరామర్శ

**నవతెలంగాణ -మహాముత్తారం**

మండలంలోని రేగులగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు చిధిరాల దేవేందర్ రెడ్డి ఇటీవల హార్ట్ సర్జరీ కాగా వారిని బుధవారం బీఆర్ఎస్ మండల నాయకులు పరామర్శించారు. పిఎసిఎస్ చైర్మన్ సోమ శాంత కుమార్, మాజీ జెడ్పిటిసి మందాల రాజిరెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షులు మార్క రాము గౌడ్, కాళేశ్వరం దేవస్థాన డైరెక్టర్ మెండ వెంకటస్వామి, పాల్గోన్నారు.

## ప్రణాళిక బద్ధంగా కంటి పరీక్షలు నిర్వహించాలి

### జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య

**నవతెలంగాణ - ములుగు**

జిల్లాలోని రాయని గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల బండారుపల్లి గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య స్థానిక సర్పంచ్ అక్కల రఘోతం కలిసి బుధవారం సందర్శించారు. బండారుపల్లి గ్రామంలోని ప్రణాళిక బద్ధంగా కంటి పరీక్షలు నిర్వహించాలని క్యాంపు డాక్టర్ ఎస్ అమూల్యని, కంటి వెలుగు బంద సభ్యులను ఆదేశించారు. రిడింగ్ గ్లాసెస్ 30 మందికి . పిస్క్రిప్షన్ గ్లాసెస్ 20 మందికి ఆర్డర్ చేశారని, మొత్తం 147మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారని డాక్టర్ అమూల్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు వైద్యాధికారి ఆటోమేటిస్టులు , డీఈఓ లు, ఏ ఎన్ఎంఎస్, ఆశాలు పాల్గొన్నారు.



## చిరుధాన్యాల ఆవశ్యకతను గుర్తించాలి

**నవ తెలంగాణ-గోవిందరావుపేట**

చిరుధాన్యాల ఆవశ్యకతను ప్రతి ఒక్కరు గుర్తించాలని ఎస్ పి ఎం యు కోఆర్డినేటర్ రాహుల్ సాదు అన్నారు. బుధవారం మండలంలోని మచ్చాపూర్ అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు కాదువాయి సిడిపిఓ జి మల్లేశ్వరి అధ్యక్షతన పోషణ పక్షం కార్యక్రమం జరిగింది. మహిళా, శిశు సంక్షేమ శాఖ హైదరాబాద్ నుండి ప్రత్యేక అధికారుల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా రాహుల్ సాదు మాట్లాడుతూ చిరుధాన్యాలు ఒకప్పుడు పేదలు మాత్రమే తినేవారని ఇప్పుడు పేద ధనిక భేదం లేకుండా అందరికీ ఆరోగ్యానికి అవసరమైనయని అన్నారు. చిరుధాన్యాల్లో క్యాల్షియం ఐరన్ మెగ్నీషియం వంటి ఖనిజ లవణాలు ఎక్కువ శాతం ఉంటాయన్నారు. ఈ సంవత్సరం మిల్లెట్స్ ఇయంగా ప్రకటించబడిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, పోషణ అభియాన్ సిబ్బంది శ్రావణి , అంగన్వాడీ టీచర్లు ధనలక్ష్మి మోక్షారాణి అరుంధతి అలివేలు, కుసుమ కుమారి , నాగమణి, దీప ఎస్ హెచ్ జి లీడర్స్ బి కే భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు



## చిరుధాన్యాలపై అవగాహన

**నవతెలంగాణ- మహదేవపూర్**

మహదేవూరు మండలంలోని సూరారం గ్రామంలో బుధవారం అంగన్వాడి కేంద్రాలకు వచ్చే బాలింతలకు గిర్భణులు, పిల్లలకు పోషకాలతో కూడిన చిరుధాన్యాలపై ఎంపీడీవోరవీందర్ నాథ్, ఉపాధి హామీ ఎపిఓ రమేష్, సర్పంచి నాగుల లక్ష్మారెడ్డి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ మసుక్ అలీఅంగన్వాడి టీచర్లు శోభ చంద్రికఅంజలి సంతోషిశాంతఏఎన్ఎం కనకదుర్గఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి

**నవతెలంగాణ -మహాముత్తారం**

ఉపాధి హామీ కూలీలకు పని కల్పించడంలో పక్క ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఏపిఓ, ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్‌లతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఆర్థిక సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో కూలీలు పని కల్పించడం కొరకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు. 13 వ విడత సామాజిక తనిఖీ చేయడానికి ఏప్రిల్ 1వ తేదీన తనఖీ బృందం సభ్యులు వస్తారని అన్నారు. 01.06.2021 నుండి 31.03.2023 వరకు చేపట్టిన పనులకు సంబంధించిన రికార్డులను సిద్ధంగా ఉంచాలని అన్నారు. నర్సరీ లలో వంద శాతం మొక్కలు మొలకెత్తేలా చూడాలన్నారు. అన్ని గ్రామాలలో తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణం పనులను పూర్తి చేయాలని అన్నారు. అనంతరం ఫీల్డ్ అసిస్టెంట్ లకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సరఫరా చేసిన సిం కార్డ్ లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈసీ శ్రీనివాస్ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఘనంగా వీడ్కోలు సమావేశం

**నవతెలంగాణ-గోవిందరావుపేట**



మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో ఉన్న ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల కర్లపల్లి లో బుధవారం ప్రధానోపాధ్యాయులు కల్తీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇష్టపడి చదవాలని, విద్యార్థి జీవితంలో పాఠశాల స్థాయి ముఖ్యమైనది అన్నారు. భవిష్యత్‌లో ఉన్నత స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. డిప్యూటీ వార్డెన్ ఎట్టి. రాములు మాట్లాడుతూ పాఠశాల నుండి 10/10 జీపీఏ సాధించిన ప్రతి ఒక్కరికి 5000 రూపాయలు పారితోషికం ఇస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోసుల. దయసాగర్. ఈసం. నర్సయ్య, అశోక్, జగపతి, యాప. సమ్మయ్య, సత్యనారాయణ, అజ్మీరా రాజు, ముద్దబోయిన. మల్లయ్య, మొగిలిపల్లి పల్లి. లక్ష్మయ్య, కల్తీ. కృష్ణమూర్తి, సిద్దబోయిన. రామేశ్వరావు. పనికుమార్, ఫోర్త్ క్లాస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అవార్డుకు నవాబుపేట జీపీ ఎంపిక

**నవ తెలంగాణ-చిట్యాల**


జాతీయ పంచాయతీ రాజ్ అవార్డు 2023 లో భాగంగా నవాబుపేట గ్రామం రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపికైనట్లు ఎంపీడీవో రామయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తొమ్మిది విభాగాలకు గాను కార్బన్ న్యూట్రల్ విషెస్ పంచాయతీ పురస్కారానికి (సి ఎన్ వి పి) కు ఎంపిక కాగా ఈనెల 31న హైదరాబాద్లో సర్పంచి సాయి సుధా రత్నాకర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి సుచరిత రెడ్డి అవార్డు అందుకోనున్నట్లు తెలిపారు. అవార్డుకు ఎంపిక కావడం పట్ల గ్రామ ప్రజలు సర్పంచ్ని పలువురు అభినందించారు.

## జడ్పీహెచ్ఎస్ లో వీడ్కోలు సమావేశం


**నవతెలంగాణ-మంగపేట**




మండలంలోని రాజుపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు బుదవారం వీడ్కోలు(ఫేర్వెల్) సమావేశం నిర్వహించారు. పాఠశాలలోని తొమ్మిదవ తరగతి విద్యార్థులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సొసైటీ చైర్మన్ తోట రమేష్, గ్రామ పెద్దలు యడ్లపెల్లి నర్సింహారావు, ఎం.అశోక్ రెడ్డి, పోలిన హరిబాబు, బొప్ప జ్యోతి, సుధీర్ కుమార్, అపోలో శ్రీనివాస రెడ్డిలు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు పాఠశాల స్థాయిలో నేర్చుకున్న అనుభవాలను జీవితంలో సాధించాలని అందుకు తమ వంతు ఆర్థిక, సామాజిక సేవలను అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్, ఉపాధ్యా యులు ఎస్.లావణ్య, రంగు ఆనందు, వి.రమాదేవి, పి.వీరనారాయణ, ఎస్.జమున, వి.రాజ్యలక్ష్మీ, పావని, దాట్ల పద్మ, ఎండి.ఆస్మా బేగం, భూక్య మహదేవి, సుజాత, స్రవంతిలు పాల్గొన్నారు.



# నవతెలంగాణ





7

జనగామ, మహబూబాబాద్

గురువారం 30.03.2023


## అంగన్వాడీ కేంద్రాలలో అన్నప్రాసన అక్షరాభ్యాసం



**నవతెలంగాణ-తరిగొప్పుల**

పోషణ పక్షోత్సవాల్లో భాగంగా మండలం7లోని బొంతగట్టు నాగారం,అంగన్వాడీ కేంద్రంలో ఎడు నెలల పాపకు అన్నప్రాసన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. బంజర్ పెళ్లి అంగన్వాడి సెంటర్లో మహిళా సంఘ సభ్యులకు తల్లులకు పిల్లలకు ప్రతిజ్ఞ చేయించారు. మిల్లెట్స్ గురించి తెలిపారు పౌష్టికాహారం తీసుకుంటేనే ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సంధ్య, భాగ్యలక్ష్మి, ఏఎస్ఎం రాధిక, అనిత, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్కో కార్పొరేషన్ చైర్మన్ సతీష్ రెడ్డి కలిసిన బీఆర్ఎస్ శ్రేణులు



**నవతెలంగాణ-లింగాలఘనపురం**

జనగామ జిల్లా కేంద్రంలో ఆఫీస్ నందు భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా కన్వీనర్, రాష్ట్ర రెడ్కో కార్పొరేషన్ చైర్మన్ అరువ సతీష్ రెడ్డిని బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి బీఆర్ఎస్ జిల్లా నాయకులు బొల్లంపల్లి నాగేందర్, బోయినీ రాజు శాలువా సత్కరించారు. కన్వీనర్ మాట్లాడుతూ పార్టీ సోషల్ మీడియాలో యువకులు ముఖ్య పాత్ర పోషించాలని కోరారు. వారితో పాటుగా ఎంపీటీసీ తీగల సిద్ధు, కొత్తకొండ గంగాధర్, తీగల శ్రీనివాస్, బొల్లంపల్లి మహేందర్, కన్నబోయిని రామచందర్ తదితరులు ఉన్నారు.

## బేబక్క సంతాప సభను జయప్రదం చేయండి



**నవతెలంగాణ-కొత్తగూడ**

ఏప్రిల్ 6న కొత్తగూడలో జరిగే బేబక్క సంతాప సభను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య పిలుపు నిచ్చారు. బుధవారం మండలంలోని న్యూ డెమోక్రసీ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో బేబక్క సంతాప సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేబక్క తల్లి వారసత్వాన్ని, తమ్ముడు పాలడుగు కృష్ణ త్యాగాన్ని ఎత్తి పట్టి మూడు దశాబ్దాల పాటు అడవి ఉద్యమంలో పేద ప్రజల జీవితాలతో పెనవేసుకుని నడిచిందన్నారు. తన జీవితకాలం విప్లవాల కారణంగా ఉద్యమాల పెద్దదిక్కుగా అడవి బిడ్డల ఆత్మబంధువుగా బేబక్క నిలిచిందన్నారు.ఆదర్శ విప్లవ కమ్యూనిస్టు యోధురాలుగా ఆమె ప్రదర్శించిన నిబద్ధత పట్టుదల ధైర్యసహసాలను ఉద్యమ కార్యకర్తలు పార్టీ శ్రేణులు స్ఫూర్తిగా తీసుకొని ఆమె ఆశయ సాధన కోసం, నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతానికి దేవక్క నడిచిన ప్రతిఘటన పోరాట పంథాలో ముందుకు సాగాలని ప్రతిజ్ఞ చేద్దామని చెప్పారు. అనంతరం బేబక్క చిత్రపటం వద్ద మౌనం పాటించి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కమిటీ నాయకులు శ్రీశైలం, యాదగిరి యుగంధర్, గట్టి సురేందర్, బుర్క బుచ్చి రాములు, గజ్జి సోమన్న, ఆగబోయిన నర్సక్క, భద్రక్క, పసునూరి రాజమల్లు, రాజేందర్, నగేష్, జామ్లా తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి

**జెడ్పీటీసీ మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి**



**నవతెలంగాణ-నెల్లికుదురు**

మండలంలోని మదనతుర్తి గ్రామంలో నిర్వహించే ఉచిత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్విని చేసుకోవాలని ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు జడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని మదనతోర్తి గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ కొమ్ము అనిల్‌తో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ పేద ప్రజల అభివృద్ధి కోసం కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించారని అన్నారు. గ్రామం ప్రజలు కంటి వెలుగు కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకటమ్మ, పంచాయతీ కార్యదర్శి మధు, వార్డ్ సభ్యులు వెంకటరామ్ నర్సయ్య,యాకయ్య,మంద అశోక్,శేఖర్ పాల్గొన్నారు.

## పట్టణంలో మంచి నీటి సమస్యను పరిష్కరించాలి



**నవతెలంగాణ-గార్ల**

మండల కేంద్రంలోని దంపకం బజార్, పుట్టకోట బజారులో గత నాలుగు రోజులుగా మంచి నీటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. గత నాలుగు రోజుల నుండి భగీరథ నీరు కాకపోవడం, స్థానికంగా గ్రామ పంచాయతీ నీరు సైతం రాక ప్రజలు అల్లాడిపోతున్న సర్పంచ్, అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం అని ఆవేదన వెలిబుచ్చారు. శ్రీరామనవమి పండగ రోజు ఇంట్లో బకెట్ నీళ్ల లేకుండా పండగ ఎలా జరుపుకోవాలో సర్పంచ్, అధికారులు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటి వరకు కనీసం గ్రామ పంచాయతీ నుండి వాటర్ ట్యాంకర్ ద్వారా నీళ్ల పోస్తారని ఎదురుచూస్తున్నా నీరు అందించడం లేదని వాపోయారు. బుధవారం గ్రామసభ జరుగుతుందని టాం టాం ద్వారా అధికారులు ప్రచారం చేయగా సమస్యను మొరపెట్టుకుందామని గ్రామ పంచాయతీకి వస్తే గ్రామ సభకు ఎవరు హజరు కాలేదని వాపోయారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి దంపకం బజార్, పుట్టకోట బజార్ ప్రజలకు యుద్ధ ప్రాతిపదికన నీళ్ల రాంకర్స్ అందించాలని ప్రజలు మొరపెట్టుకుంటున్నారు. పట్టణంలో నీటి ఇబ్బందుల పై జిల్లా కలెక్టర్,అధికారులు దృష్టి సారించాలని దంపకం బజార్, పుట్టకోట ప్రజలు కోరుతున్నారు.

## ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాలి



**నవతెలంగాణ-కొత్తగూడ**

కంటి వెలుగు శిబిరానికి వచ్చే ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ అంబరీష్ అన్నారు. మండలంలోని జంగవానిగూడెంలో జరుగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ కంటి వెలుగును సద్వినియం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బహిరంగ మలవిసర్జన రహితగా తీర్చిదిద్దాలి


**ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి**



**నవతెలంగాణ-పెద్దవంగర**

మండలంలోని అన్ని గ్రామాలను బహిరంగ మలవిసర్జన రహితంగా తీర్చిదిద్దాలని ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో స్వచ్ఛభారత్ మిషన్ రెండవ విడత అవగాహన సదస్సు నిర్వహించారు. సర్పంచ్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎంపీడీఓ ముఖ్య హాజరై మాట్లాడారు. గ్రామాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలన్నారు. ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించి, ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు.సర్పంచ్ ప్రవీణ్‌రావు మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రతి ఇంటికి తప్పనిసరిగా మరుగుదొడ్డి, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అందరి ప్రోత్సాహంతోనే గ్రామం జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డుకు ఎంపికైందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో గ్రామాన్ని మరింత ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చొరవ చూపుతామని వ్యాఖ్యానించారు. అనంతరం ఎంపీటీసీ సభ్యులు సాయిని ఝాన్సీ రవి, వడ్డెకొత్తపల్లి గ్రామ పంచాయతీకి ఉత్తమ అవార్డు వరించినందుకు గాను సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి మురళీలను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్,ఎంపీఓ సత్యనారాయణ,ఎస్బీఎం కోఆర్డినేటర్లు రవి, శ్రావణ్, వార్డు సభ్యులు చిలుసాని మల్లేష్, జనార్ధన్, రేణుక, కోఆప్షన్ సభ్యులు శేఖరయ్య, సీసీ సుధాకర్, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, అంగన్వాడీ టీచర్లు, సీఏలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## నేడే సీతారాముల కళ్యాణం



**ముస్తాబైన ఆలయాలు**

**నవతెలంగాణ-బచ్చన్నపేట**

జగదానందుడి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడానికి వేదిక కానుంది. ప్రతి ఏటా చైత్ర శుద్ధ నవమి రోజున సీతారాములు వేద పండితుల వేద మంత్రోచరణల మధ్య పంచభూతాల సాక్షిగా ఒకటయ్యారని పురాణాలు చెబుతున్నాయి. సీతారాముల కళ్యాణం భక్తులందరినీ పరమ పవిత్రులుగా చేస్తుందని శాస్త్ర వచనం.ఈరోజున శ్రీరాముని జన్మదినం కూడా నిర్వహిస్తారు. లోక కళ్యాణార్థం ఆలయాల్లో సీతారాముల కళ్యాణాన్ని వేద పండితుల వేదమంత్రోచరణలతో నిర్వహిస్తారు.స్వామి అనుగ్రహాన్ని పొందడానికి భక్తులు కళ్యాణ వేడుకల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తారు. భద్రాచలం రామాలయం మొదలుకొని అన్ని గ్రామాల్లో కొలువుదీరిన రామాలయాల్లో అభిజిత్ లగ్న పుష్యరాంశ ముహూర్తమైన 12.05 గంటలకు కళ్యాణం వేడుకలు జరుగుతాయి.

**మండల కేంద్రంలో వేడుకలు**

మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో గల రామాలయాల్లో కళ్యాణ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. మండల కేంద్రంలోని చెన్నకేశవ ఆలయ పరిధిలో, చౌరస్తాలోని హనుమాన్ గుడి దగ్గర ప్రతి ఏటా రాములోరి కళ్యాణం నిర్వహిస్తారు దీనికి గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రాములోరి కళ్యాణాన్ని తిలకించి అదృష్టవంతులుగా భావిస్తారు.

# ఘనంగా పోషణ పక్షం కార్యక్రమాలు





**నవతెలంగాణ-నెల్లికుదురు**

ఘనంగా పోషణ పక్షం కార్యక్రమాన్ని అంగన్వాడి కార్యకర్తలు నిర్వహిస్తున్నారని ఐసిడిఎస్ సూపర్వైజర్ మల్లీశ్వరి అన్నారు. మండలంలోని సీతారాంపురం నైనాలా వర్షాత్తమ్మగూడెం గ్రామాలలో పోషణ పక్షం కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందుబాటులో దొరికే చిరుదన్యాలా గురించి వాటిలో ఉండే పోషక విలువలు గురించి తెలిపారు. ప్రతి కిషోర బాలిక గర్భిణీ బాలింతలు పిల్లలు రక్తహీనంతగురి కాకుండా అందుబాటులో దొరికే ఐరన్ రిచ్ ఆహారం తీసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతలు పాటించాలని తెలిపారు. చిన్న పిల్లలు వయసు తగ్గ బరువుఎత్తు ఉండాలని పిల్లల బరువులు గురించి తల్లులకు అంగన్వాడి టీచర్లు అవగాహనా కల్పించాలన్నారు. ఏ ఆహారం తీసుకుంటే ఆరోగ్యం గా ఉంటారో పార్టీ ఆహార పదార్థాల గురించి చిరు ధాన్యాల గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించే విధంగా అంగన్వాడీ టీచర్లు ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పద్మ లక్ష్మి నరసమ్మ శివలింగేశ్వరమ్మా,హైమావతి,ఏఎన్ఎం రమ, అశాలు ప్రభుత్వ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**చిరుధాన్యాలలో కేలరీలు తక్కువగా ఫైబర్ ఎక్కువగా ఉంటుంది : సూపర్వైజర్ కవిత**

**బచ్చన్నపేట :** చిరుధాన్యాలలో కేలరీలు తక్కువగా ఫైబర్ ఎక్కువగా ఉంటాయని సూపర్వైజర్ కవిత అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో ఎస్‌హెచ్‌జి సభ్యులకు అవగాహన కల్పిస్తూ వీటి ద్వారా కొలెస్ట్రాల్ తగ్గించుకోవచ్చు అన్నారు. అంగన్వావాడీ టీచర్లు మాట్లాడుతూ చిరుధాన్యాలతో విటమిన్ఏ ఏ,బి పొటాషియం, కాల్షియం, ఐరన్లు ఉంటాయన్నారు.ఆరోగ్య సమస్యలైన రక్త పోటు, మధుమేహం, థైరాయిడ్ ఉన్నవారు ఎక్కువగా వాడుతున్నారు. కానీ ఏ సమస్యలు లేని వారు కూడా రెండ్ను రోజుల కొకసారి చిరుధాన్యాలను వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కవిత, జ్యోతి, వనజ, బాలమణి, రజని, విజయలక్ష్మి కౌసల్య, లక్ష్మీ,భాగ్యలక్ష్మి ఆశ వర్కర్లు సత్యలక్ష్మి, ఉపేంద్ర, ఎన్ఓఏలు కిషన్, స్వప్న, మానస సంతోష స్వప్న, ఎస్‌హెచ్‌జీ సభ్యులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లి జీపీకి అవార్డుల పంట







**నవతెలంగాణ-కేసముద్రం రూరల్**

గ్రామ పంచాయతీలను 9 విభాగాలలో సర్వే చేయగా ఉప్పరపల్లి గ్రామపంచాయతీకి 7అవార్డు పురస్కారాలు లభించాయి.రాష్ట్రస్థాయిలో ఒకటి అవార్డు, జిల్లా స్థాయిలో ఒకటి, మండల స్థాయిలో ఏడు అవార్డులు దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతత వికాస్ పురస్కార్ అవార్డులు ఉప్పరపల్లి గ్రామపంచాయతీ కైవసం చేసుకోవడం జరిగింది. మొత్తం మండలంలో 40 గ్రామ పంచాయతీలకుగాను 12 గ్రామ పం చాయతీలకు అవార్డులు రాగా ఒక ఉప్పరపల్లి గ్రామపంచాయతీకే 9 విభాగాలలోను పోటీ పడగా ఏడు విభాగాలలో సతతపురస్కార్ అవార్డులను పొందడం జరిగిందని ఉప్పరపల్లి గ్రామపంచాయతీ ఇన్చార్జి సర్పంచ్ ఎలబోయిన సారయ్య పంచాయతీ కార్యదర్శి రంజిత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వచ్చిన అవార్డుల పూర్తి వివరాలు కార్యదర్శి రంజిత్, సర్పంచ్ సారయ్య ఈ క్రింది విధంగా తెలియజేశారు. గ్రామంలో మౌలిక వసతులు సదుపాయాల విభాగంలో మొదటి బహుమతి, సామాజిక సురక్షిత గల పంచాయతీ విభాగంలో మొదటి బహుమతి, మహిళా స్నేహితులక గ్రామపంచాయతీ విభాగంలో రెండవ బహుమతి, గ్రామపంచాయతీ సుపరిపాలన విభాగంలో రెండో బహుమతి, పారిశుధ్యం పచ్చదనం విభాగంలో మూడో బహుమతి, ఆరోగ్యకరమైన పంచాయతీ విభాగంలో మూడో బహుమతి, చైల్డ్ ఫ్రెండ్లీ పంచాయతీలో మూడో బహుమతులను గెలుచుకున్నారు.గ్రామ పంచాయతీలోని మౌలిక వసతులు సదుపాయాల విభాగంలో గ్రామపంచాయతీ జనాభా ప్రాతిపదికన మంచినీటి సరఫరా, పక్కా గ్రామ పంచాయతీ భవనం, పాలకమండలి సమావేశాల హాలు, గ్రామపంచాయతీ గౌరవ మహిళలకు, పురుషులకు వేరువేరుగా మరుగుదొడ్లు నిర్మాణం ఏర్పాటు చేయుట, గ్రామానికి బస్సు లేదా ఆటో రోడ్డు రవాణా సౌకర్యం కలిగి ఉండుట. ప్రతి వీధికి అంతర్గత రోడ్ల నిర్మాణం చేయుట పిల్లలకు ప్రాథమిక కోన్నత పాఠశాల, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల నందు విశాలమైన ఆట స్థలములు కలిగి ఉండుట. గ్రామపంచాయతీలో కమ్యూనిటీ సెంటర్, అంగన్వాడి సెంటర్లు, ఆటో స్టాండ్లు ఉపశమనం కలిగించేందుకు కుర్చీ బల్లాలులు ఏర్పాటు చేయుట వీధిలైట్లు నిర్వహణ ప్రకృతి సెంటర్లను ఏర్పాటు చేయుట ఆరోగ్య కేంద్రం ను ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందించుటలో ఆధారంగా మండలంలో ఈ విభాగానికి మొదటి బహుమతి లభించింది.

ఉప్పరపల్లి గ్రామపంచాయతీకి 7 అవార్డులు రావడానికి కృషి చేసిన గ్రామ పాలకమండలి సభ్యులు, గ్రామంలోని ఎంపీటీసీ, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, ఐకెపి వివోఏలు,మహిళా గ్రామైక్య సంఘాల అధ్యక్షులు, విద్యుత్ అధికారులు, జీపి సిబ్బంది, ఇంజనీరింగ్ రోడ్డు రవాణా సంస్థ, ఎలక్ట్రికల్ సంస్థ, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ అధికారులు, ప్రజాసంఘాల నాయకులు, గ్రామంలోని యువత-యువకులు గ్రామ ప్రజల సహకారంతో ఈ బహుమతులను అందరి సహాయ సహకారాలతోటి ఉప్పరపల్లి జీపీకి అవార్డు పురస్కారాలు గెలుచుకోవడం జరిగిందని వారు తెలియజేశారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలకు 48 మంది గైర్హాజరు

**నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్**

జిల్లా వ్యాప్తంగా 18 పరీక్షా కేంద్రాల్లో బుధవారం నిర్వహించిన ఇంటర్మీడియట్ పరీక్షలకు జనరల్ విభాగంలో 48 మంది, ఒకేషనల్ విభాగతంలో 23 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి బైరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. జనరల్ విభాగంలో 3391 మంది విద్యార్థులకు గాను 3,439 మంది హాజరైనట్లు, ఒకేషనల్ విభాగంలో 418 మందికి 418 మంది పరీక్షలకు హాజరైనట్లు పేర్కొన్నారు. పరీక్షలు ప్రశాంతంగా ముగిసినందుకు తమకు సహకరించిన వారందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలి : మహేష్

**నవతెలంగాణ-నెల్లికుదురు**

ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నంత స్థాయికి ఎదిగి భవిష్యత్తు తరానికి ఉపయోగపడే విధంగా విద్యార్థులు 10లో10/10 జిపిఎస్ సాధించాలని బీఆర్ఎస్ ముప్పారం గ్రామ శాఖ అధ్యక్షుడు నామాల మహేష్ ఎస్ఎంసి మా జీ చైర్మన్ చిన్నాల కట్టమలు అన్నారు మండలంలోని జడ్పీహెచ్ఎస్ చిన్న ముప్పారం గ్రామంలో బుధవారం వీడ్కోలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీడ్కోలు సమావేశం నిర్వహించడం ఒకపక్క బాధాకరమైన మరో ప్రక్క సంతోషకరంగా ఉందన్నారు. ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఈ పాఠశాలలో చదివి పదవ తరగతి వార్షిక పరీక్ష రాయడం కోసం విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులైన ప్యాడ్ పెన్సిల్ రబ్బర్ స్కేల్ ఇలాంటి తొమ్మిది రకాల వస్తువులను అందిస్తున్నామని, రాష్ట్రస్థాయి ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమములో ఎంపీటీసీ కదిర జగన్ ప్రదానో పాధ్యాయులు, అడేపు రమేష్, ఉపాధ్యాయులు వంగ సురేష్, పిల్లి సత్యనారాయణ,కుమార్ పూర్ణ, పితఃటి బిక్షపతి రామ్ చందర్, బదిలీ అయిన రవిచందర్, చందన తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాలి


**నవతెలంగాణ-కొత్తగూడ**

కంటి వెలుగు శిబిరానికి వచ్చే ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ అంబరీష్ అన్నారు. మండలంలోని జంగవానిగూడెంలో జరుగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


## మెడికల్ కాలేజ్ ఏర్పాట్ల పనులను పరిశీలన

**డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ రమేష్ రెడ్డి**

**నవతెలంగాణ-జనగామ**

పట్టణంలోని మెడికల్ కాలేజ్ నిర్మాణ స్థలం, వచ్చే విద్యా సంవత్సరం నుండి మెడికల్ కాలేజీ తరగతులు నిర్వహించనున్న నేపథ్యంలో వారికి కావలసిన వసతి గృహం, తరగతి గదుల, తదితర మౌలిక సదుపాల కోసంబుధవారం లిజిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్యతో కలిసిడైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ రమేష్ రెడ్డిపరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ మెడికల్ కాలేజీ నిర్మాణం కోసం ఇప్పటికే 22, ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందని, జిల్లాకు వంద మంది వైద్య విద్యార్థుల తరగతులు ఈ విద్యా సంవత్సరం నుండి ప్రారంభంకానున్నాయని,ఏబీవీ డిగ్రీ, పీజీ కళాశాల, ధర్మకంచలోని వసతి గృహం, పెంబర్తిలోని విబిఐటి, కళాశాల, గీతాంజలి పాఠశాల, చేంపక్ హిల్స్‌లోని మాత శిశు సంరక్షణ కేంద్రంలో నిర్మాణంలో ఉన్న భవనాలను పరిశీలించారు. ఇందులో విద్యార్థులకు ఏది అనుకూలంగా ఉంటుందో అది తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గోపాలరావు, డాక్టర్ సుగుణాకర్ రాజు, టీఎస్ ఎంఐఈసిడి ఇంజనీర్ దేవేందర్, తాహసిల్దార్ రవీందర్, సంబంధిత విభాగాల అధికారులు, వైద్య కళాశాల సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా ఎస్పిఆర్ స్కూల్ డే

**నవతెలంగాణ-దేవరుప్పుల**

మండలంలో గల శ్రీసాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాల 16వ వార్షికోత్సవం సందర్భంగా ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యా శాఖ అధికారి కె.రాము పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. పాఠశాల కరస్పాండెంట్ తోటకూరి పాండు కృష్ణ మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలుగా మా పాఠశాల మీ ఆదరణతో మా పూర్వ విద్యార్థులు మా పాఠశాలకు,తల్లిదండ్రులకు ఎనలేని గుర్తింపు తెచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరీక్షల ఇంచార్జ్ అర్జున్ బీఆర్ఎస్ నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి,ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం, మాజీ ఎంపీపీ కొల్లూరి సోమన్న, కామారెడ్డిగూడెం సర్పంచ్ బిళ్ళ అంజ మ్మ యాదవ్ రెడ్డి,దేవరుప్పుల ఎంపీటీసీ తోటకూరి రేణుక కృష్ణమూర్తి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్, రజిని, శోభ, ప్రసాద్, ఖలీల్, రాజు పాల్గొన్నారు.

## పరీక్షలపై వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి సబిత సమీక్ష

**నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్**

10వ తరగతి పరీక్షల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని, ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఎఎన్ఎం అందుబాటులో ఉండేలా చూడాలని, పరీక్షల దృష్ట్యా ఆర్టీసి ప్రత్యేకంగా బస్సులను నడుపాలని, పోలీసుల బందోబస్తుతో ప్రశ్నాపత్రాలను తరలించాలని, విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురి కాకుండా చూడాలని, ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కలెక్టర్లను,విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె హైదరాబాద్ నుండి విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీ దేవసేన, సంబంధిత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పరీక్షల నిర్వహణపై సమీక్షించారు. ఇంటర్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించినందుకు ఆమె అధికారులను అభినందించారు. 10వ తరగతి పరీక్షల దృష్ట్యా జిల్లాలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారు. రవాణా కోసం ఆర్టీసి బస్సులను ఉదయం, మధ్యాహ్నం వేళల్లో నడుపాలని, గ్రామీణ ప్రాంతాల్లో వేసవి దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని, పరీక్షా కేంద్రాల్లో నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్‌లకు అనుమతి లేదని, విద్యార్థులకు అవసరమైన ప్రోత్సహం, మోటివేషన్‌ను అందించాలన్నారు. పరీక్షల సమయంలో మానసిక వత్తిడికి గురి కాకుండా చూడాలన్నారు. విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసుకొని సమన్వయంతో పని చేయాలని సూచించారు.

**సకల సౌకర్యాలు కల్పిస్తున్నాం : కలెక్టర్ శివలింగయ్య**

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఎసిపి కొత్త దేవేందర్‌రెడ్డిలతో కలిసి పాల్గొన్న కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 42 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా సకల సదుపాయాలను కల్పిస్తున్నామని సమాధానం చెప్పారు. కంట్రోల్ రూంను ఏర్పాటు చేశామని, నిరంతరంగా విద్యుత్ సరఫరా అయ్యేలా సంబంధిత శాఖ అధికారునలు ఆదేశించామని, పారిశుధ్యం నిర్వహణ, తాగు నీటి సౌకర్యం గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు అప్పగించామని చెప్పారు. ఈ కాన్ఫరెన్స్‌లో జిల్లా విద్యా శాఖ అధికారి రాము, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ వేణు, డివిజనల్ పంచాయతీ అధికారి ప్రార్థసారధి, మున్సిపల్ కమీషనర్ రజిత, ఆర్టీవో శ్రీనివాస్, బి,అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఉత్తీర్ణతను సాధించాలి : ఐటీడీఏ పీవో అంకిత్

**నవతెలంగాణ-గూడూరు**

పదవ తరగతి విద్యార్థులు అధిక శాతం ఉత్తీర్ణత సాధించాలని మంచి లక్ష్యంతో ముందుకు వెళ్లాలని ఏటూర్‌నాగారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అంకిత్ అన్నారు. బుధవారం గూడూరు మండలంలో పర్యటించారు. మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు.10వ తరగతి విద్యార్థులకు ఫేర్‌వెల్ పార్టీలో పాల్గొని, విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యి, ప్రీ ఫైనల్-2 పరీక్షలు ఎలా రాసారు, వార్షిక పరీక్షలకు ప్రిపేర్ కావడం, రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో ప్రవేశానికి ఎంతమంది విద్యార్థులు ప్రవేశ పరీక్షలు రాశారు. వార్షిక పరీక్షలకు ఎలా ప్రిపేర్ అవ్వాలనే దానిపై లక్ష్యాలను ఎలా సాధించడం మొదలైనవి వాటిమీద వారిని ప్రేరేపించారు. జాతీయ స్థాయి బాల సాహిత్య అకాడమీకి ఎంపికైన కింది విద్యార్థులకు పుస్తకాలు మరియు ధృవపత్రాల పంపిణీ చేసారు ఇట్టి విద్యార్థులను వెలిదె ప్రసాద శాస్త్రి తెలుగు పండిట్ ప్రోత్సహించడం వల్ల అభినందించారు. కున్సోత్ అంకిత 10వ తరగతి విద్యార్థిని,లునావత్ అంజలి 9వ తరగతి విద్యార్థిని, బండారి స్పందన 10వ తరగతి విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసి, రుచికరమైన ఆహారం, సరిపడా ఆహారాన్ని అందించడం, చార్ట్ ప్రకారం అనుసరించే మెనూ మొదలైన వాటిపై ఆరా తీశారు.

## శ్రీ రామనవమి ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

**నవతెలంగాణ-మహబూబాబాద్**

మహబూబాబాద్ పట్టణంలోని గాంధీపార్కు వద్ద బుధవారం శ్రీరామనవమి ఉత్సవ ఏర్పాట్లను ఎమ్మెల్యే శంకర్ నాయక్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి పరిశీలించారు ఉత్సవానికి వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ వారికి పరిసరాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలని తగు ఏర్పాట్లను చేయాలని మున్సిపల్ అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, మార్నేని వెంకన్న మారినేని రఘు, డీఈ ఉపేందర్, గద్దె రవి, ఉత్సవ కమిటీ చైర్మన్ డాక్టర్ అనిల్ గుప్తా, మాలె నాగేశ్వరరావు, ఓం నారాయణ, గోగుల రాజు, తేళ్ల శ్రీను, నాయిని రంజిత్, బోనగిరి గంగాధర్, మార్నేని రఘు, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీహరి, జంగాల విజయ్, వేంశెట్టి కిషోర్, ఎలెందర్, మంగళంపెల్లి రాజ్ కుమార్, బాలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయు లైన వేళ



**నవతెలంగాణ-కొడకండ్ల**

విద్యార్థులే ఉపాధ్యాయులై మండలంలోని రామవరం జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ప్రధానోపాధ్యాయులుగా కార్తీక్ డిఇఓగా సన, ఉపాధ్యాయులుగా స్రవంతి, యమునా, శ్రీరామ్, రాకేష్, యాకూబ్‌లు తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం ఆ గ్రామానికి చెందిన పురోహితుడు రఘువర్ధన చార్యులు పదో తరగతి విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన ప్యాడు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జక్కుల ప్రభాకర్ ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయుడు ముత్తయ్య, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## మహా నాయకుడు నందమూరి : వెంకటేశ్వర్లు



**నవతెలంగాణ-బచ్చన్నపేట**

చీకటి రోజులు తొలగించిన వ మహా నాయకుడు నందమూరి తారక రామా రావు అని రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు అల్లాదుర్గం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భవ దినోత్సవం స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి చీకటి రోజులు పారదోలి వెలుతురునిచ్చాడు. తెలుగు రాష్ట్రాలలోనే కాకుండా భారత దేశంలోనే పార్టీ స్థాపించిన తొమ్మిది నెలలకే అధికారంలోకి తెచ్చిన మహాయోధుడు సైకిల్ దూకుడుకు పటేల్ పట్వారిలు పల్లెలన్నిడిసి పట్నం పారిపోయారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు అల్లాదుర్గం వెంకటేశ్వర్లుఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలవేసి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గుర్రాల రవీందర్ రెడ్డి, ఏనుగుల సత్తయ్య, అబ్బాస్ అంజయ్య, సిద్ధారెడ్డి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలను ఆ తల్లి చల్లగా చూడాలి

**మాజీ సైనికుడు డాక్టర్ కల్నల్ బిక్షపతి**



**నవతెలంగాణ-బచ్చన్నపేట**

మండలంలోని ఎద్దుగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ గుడిలో తల్లిని దర్శించుకున్న మాజీ సైనికుడు డాక్టర్ కల్నల్ బిక్షపతి-స్వరూప ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం పాల్గొని ఆ తల్లిని దర్శించుకుని కొబ్బరికాయలు కొట్టి ఆ తల్లి చల్లని దీవెనలు ఎద్దుగూడెం ముదిరాజ్ బంధువులందరిని గ్రామ ప్రజలను పాడి పంటలతో పిల్లా పాపలతో సుఖ సంతోషాలతో ఉండేలా దీవించాలని తల్లిని వేడుకున్నారు. రానున్న రోజుల్లో ముదిరాజులకు పోచమ్మ తల్లి పెద్దమ్మ తల్లి ఆ భగవంతుని కృప ముదిరాజులపై ఉండాలని మాజీ సైనికుడు డాక్టర్ బిక్షపతి ముదిరాజు ఆ భగవంతున్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎద్దుగుడెం గ్రామస్థులు ఎద్దు యాదగిరి, ఎద్దు రామలింగం, ఎద్దు వెంకటేష్,ఎద్దు ప్రభాకర్, నీల మహేందర్, ఎద్దు హరీష్, గౌడుగు ప్రమోద్, మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బబ్బూరి శ్రీకాంత్ లక్ష రూపాయల విరాళం



**నవతెలంగాణ-దేవరుప్పుల**

ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా ఉండడమే కాకుండా గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ తన దాతృత్వాన్ని చాటుకున్నాడు పెద్దమడూరు గ్రామానికి చెందిన యువ నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్. పెద్దమడూరు గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రానికి వివిధ అభివృద్ధి పనులకు గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్‌ను కలసి సహాయ సహకారాలు అందించాలని కోరగా వెంటనే స్పందించిన యువ నాయకుడు శ్రీకాంత్ గౌడ్ లక్ష రూపాయలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంగళవారం తమ్ముడు నాగరాజు చేత గ్రామ ప్రజాప్రతినిధులకు విరాళం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పంచాయతీగా పాలకవర్గం సభ్యులు అడిగిన వెంటనే లక్ష రూపాయలు సహాయం అందజేసిన శ్రీకాంత్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బబ్బూరి నాగరాజు కారుపోతుల శ్రీనివాస్ గ్రామ రైతు కోఆర్డినేటర్ ఆకవరం పెద్దారెడ్డి,ఉపసర్పంచ్ పానుపాటి వెంకటేష్,మండల పార్టీ ఉపాధ్యక్షుడు నల్ల ఉమేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి రాములు,ఆదర్శ యువ మండలి అధ్యక్షుడు చంద్రగిరి సంపత్, మాజీ అధ్యక్షుడు నాయకపు శ్రీనివాస్,వార్డు సభ్యులు కారుపోతుల సత్తయ్య,పెద్దగోని వెంకటయ్య, బబ్బూరి రవి,మానుపాటి ఉపేందర్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

**చీకటి స్నేహం బయటపడుతుందనే రాహూల్ పై వేటు**

## ఓబిసి సెల్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష



**నవతెలంగాణ-జనగామకలెక్టరేట్**

అదాని-మోడీ చికటి స్నేహం ఎక్కడ బయట పడుతుందోననే ఆందోళనతోనే రాహూల్ గాంధీపైలోక సభ సభ్యత్వాన్ని రద్దు చేసినట్లు కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఎఐసిసి పిలుపు మేరకు పార్టీ ఓబిసి జిల్లా శాఖ అధ్యక్షులు లోక్కుంట్ల ప్రవీణ్ అధ్వర్యంలో బుధవారం స్థానిక ఆర్టీసి చౌరస్తాలో నిరసన దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జి చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, పట్టణ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, ఓబిసి జిల్లా నాయకులు పులి గణేష్ గౌడ్, అల్లం ప్రదీప్‌రెడ్డి, మండల శాఖ అధ్యక్షులు మహేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ అదాని పై రాహూల్ ఏం మాట్లాడుతాడోనని మోడీ భయపడ్డారని ఆరోపించారు.రాహూల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడం మోడీ దురహంకారానికి, నియంతృత్వానికి నిదర్శనమ్నారు. ప్రజా స్వామ్యానికి, భావ ప్రకటన స్వేచ్ఛకు గొడ్డలిపెట్టు అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి, పార్టీ నాయకులు లక్ష్మన్, చెరుకూరి శ్రీనివాస్, బడికె కృష్ణ స్వామి, పట్బారు శ్రీనివాస్, రంగు రవి, పట్టణ యూత్ అధ్యక్షులు మాజిద్, మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, షరీఫ్, యాసిన్, బత్తిని నిఖిల్, సౌడ మహేశ్, కొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలి

**నవతెలంగాణ-గార్ల**

త్వరలో జరగనున్న పదవతరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులు భయాన్ని విడనాడి ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలని సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, హెచ్‌యం వి.పుష్ప కుమారిలు అన్నారు.స్థానికబాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు కుల,మత,లింగ బేధాలు లేకుండా పాఠశాల లో విద్యభ్యాసం చేయడం జీవితంలో మరుపురాని సంఘటనగా మిగులుతుందని అన్నారు.ప్రస్తుతం పదవతరగతి విద్యార్థులకు పబ్లిక్ సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉండాలని, సరైన నిద్ర, పౌష్టికాహారం తీసుకుని అత్మ విశ్వాసంతో పరీక్షలకు సిద్ధం అయి పరీక్షలలో మంచి మార్కులు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన పలుసాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఎస్సై బానోత్ వెంకన్న, పాఠశాల ఎస్‌యంసి చైర్మన్ యం.అశోక్,పిఎస్ వైస్ చైర్మన్ జి. లక్ష్మణ్ నాయక్,గ్రామపెద్దలు కె.శ్రీనివాస్,మాజీ ఎఇవో రాంప్రసాద్,పాఠశాల సిబ్బంది వెంకటరెడ్డి, మంజుల, సురేందర్ రెడ్డి, రాంప్రసాద్, రేణుక, స్వప్న, శోభారాణి, బహుజన సాహిత్య వేదిక జిల్లా అధ్యక్షులు వజ్రం తదితరులు ఉన్నారు.



## సువిద్య డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో

# పాలిటెక్నిక్ టీజీ సెట్ కోచింగ్

**ప్రిన్సిపాల్ కందికొండ రాజు**

**నవతెలంగాణ-చిట్యాల**

చిట్యాల మండల కేంద్రంలోని సువిద్యా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పాలిటెక్నిక్ కోచింగ్ టీజీ సెట్ కోచింగ్ ఇవ్వబడును అని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చిట్యాల మండల గ్రామీణ ప్రాంత 10వ తరగతి పూర్తయిన విద్యార్థి విద్యార్థినిలు ఎక్కడికో వెళ్లి కోచింగ్ తీసుకోనవసరం లేదని మండల కేంద్రంలోని నూతనంగా సువిద్య డిగ్రీ కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులచే పాలిటెక్నిక్ కోచింగ్ %డ ు+జజు% కోచింగ్ ఇవ్వబడునని తెలిపారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు అందరు ఇపుడే అడ్మిషన్ పొంది మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ప్రిన్సిపాల్ విద్యార్థులను కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించి విద్యార్థులను ఎక్కడికో దూర ప్రాంతాలకు పంపించకుండా చిట్యాల మండల కేంద్రంలో ఉన్న సువిద్య కళాశాలలో అడ్మిషన్ తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. మావద్దసబ్జెక్టు పైన పూర్తి అవగాహనా అనుభవం వున్నా అధ్యాపకులచే బోధన పద్ధతులు జరుపబడును అని తెలిపారు. దూర ప్రాంత విద్యార్థుల కోసం వాహన సౌకర్యం ఉందని తెలిపారు.9010841412, 8688143096, 9866829415 8008387496లో సంప్రదించాలన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత ఒకరిపై కేసు నమోదు

**నవతెలంగాణ-చిట్యాల**

అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు పట్టుకొని ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కష్ణ ప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన ప్రకారం.. మండలంలోని గిద్దె ముత్తారం గ్రామ శివారులో వాహన తనిఖీ చేస్తుండగా కాల్వపల్లి వైపు నుంచి ఒక ఇసుక లోడు ట్రాక్టరు వెళుతోంది. ఆపి పరిశీలించగా ఎటువంటి అనుమతి పత్రాలు లేకుం డా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని తెలిసింది. వివరాలు తెలుసుకోగా అందుకు తండా గ్రామానికి చెందిన దాసరపు కుమార్ ట్రాక్టర్ డ్రైవర్ కం ఓనర్ పట్టుకుని కేసు నమోదు చేసి ట్రాక్టర్లు స్వాధీన పరుచుకున్నట్లు ఎస్సై కష్ణ ప్రసాద్ తెలిపారు. హెచ్‌సీ సురేందర్, కానిస్టేబుల్ సిద్ధార్థ, లాల్ సింగ్ పాల్గొన్నారు. అక్రమ ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎస్ఐ హెచ్చరించారు.

# భూపాలపల్లిలో విషాదం..

## తల్లి ,కూతుర్ల దారుణ హత్య

## మృతదేహాలను పరిశీలించిన డీఎస్పీ రాములు

## వంద పడకల ఆసుపత్రికి తరలింపు

**నవతెలంగాణ-భూపాలపల్లి**


భూపాలపల్లి లో దారుణ ఘటన చోటుచేసుకుంది. తల్లి, కూతుర్ల దారుణ హత్యకు గురయ్యారు.కుటుంబ కలహాలతో భార్యతోపాటు కూతురిని అతిదారుణంగా నరికి చంపాడు. వివరాల్లోకి వెళ్తే.. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వేషాలపల్లి గ్రామానికి చెందిన కలహాలతో ఎలకంటి.రమణాచారి తన భార్య ఎలకంటి రమ(38), కూతురు ఎలకంటి చందన(17) నుగొడ్డలి కిరాతకంగా నరికివేశాడు. అదే సమయంలో అతని చిన్న కొడుకునీ చంపే ప్రయత్నం చేయగా అతను ఇంటి నుంచి పారిపోయాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. భూపాలపల్లి మునిసిపాలిటీ పరిధిలోని వేషాలపల్లి గ్రామానికి చెందిన ఎలకంటి రమణాచారి కుల వృత్తి వడ్రంగి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈక్రమంలో గత కొంతకాలంగా సైకోగా మారి నిత్యం భార్యతోపాటు పిల్లలతో గొడవ పడుతూ తరచూ వారిని బ్బందులకు గురి చేస్తున్నాడు. చిన్నచిన్న విషయాలకు భార్యను, పిల్లలను విచక్షణ రహితంగా చితకబాదేవాడు. పలుమార్లు పోలీస్ స్టేషన్లో అతనిపై ఫిర్యాదు చేశారు. పెద్దల సమక్షంలో పంచాయితీలు కూడా జరిగాయి. అయినప్పటికి అతని తీరులో మార్పు రాలేదు. శనివారం మద్యం సేవించి ఉన్న రమణాచారి తన భార్య ఎలకంటి రమ (38) తన కుమార్తె ఎలకంటి చందన (17) ఇరువురితో గొడవ పడ్డాడు. ఇరువురి మధ్య మాటామాట పెరుగగా, ఇంటి గుమ్మం ముందర తన భార్య రమపై తల, మెడ బాగంలో అందుబాటులో ఉన్న గొడ్డలితో కొట్టాడు. దీంతో రమ కిందపడిపోయి తీవ్రరక్తస్రావమవగా గమనించిన కుమార్తె చందన బోరమంటూ కిందపడిపోయిన తన తల్లిని లేపే ప్రయ త్నం చేసింది. ఇదే సమయంలో మరల అదే గొడ్డలితో కింద ఉన్న కుమార్తె చం దన మెడ భాగంలో కొట్టడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. అది గమనించిన తన ఏడేళ్ల కుమారుడు విశ్వ లబోదిబోమంటూ ఇంట్లో నుంచి బయటకు పరుగులు తీశాడు. బిగ్గరగా కేకలు వేయడంతో గ్రామంలోని చుట్టు పక్కల వారంతా గుమిగూడి వారి ఇంట్లోకి వెళ్లి చూడగా అప్పటికే రమ, చందనలు విసుత జీవులుగా పడి ఉన్నారు. ఆ సమయంలో రమణాచారిని నిలదీసే ప్రయత్నము. దిగా చేయగా తన వద్ద ఉన్న గొడ్డలితో కొంత మంది గ్రామస్తుల మీదకు వెళ్లాడు. ఈ క్రమంలో గ్రామస్థులంతా ఏకమై నిందితుడిని చితకబాదారు. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే పుటన స్థలానికి చేరుకొని నిందితుడిని అదుపులోకి తీసుకొని రాణాకు తరలించారు.



మృతదేహాలను పరిశీలిస్తున్న డీఎస్పీ రాములు



హత్యకు గురైన ఎలుకటి రమ



అంతకుడు రమణాచారి



చందన (ఫైల్ ఫోటో)



ప్రాణాలతో బయటపడ్డ కుమారుడు

### మృతదేహాలను పరిశీలించిన డీఎస్పి

వేషాలవల్లిలో ఘటన జరిగిన విషయం తెలియడంతో భూపాలపల్లి డీఎస్సీ రాములు వెంటనే గ్రామానికి చేరుకొని మృత దేహాలను పరిశీలించారు. ఘటనకు సంబందించిన వివరాలను కుటుంబీకులను అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు చిట్యాల సీఐ వేణుచందర్, ఎస్సైలు రామకృష్ణ అభినద్, ప్రశాంత్, స్వప్నకుమారి పోలీస్ సిబ్బంది అక్కడకు చేరుకొని పరిస్థితిని పర్యవేక్షించారు.. కాగా, మృతదేహాలను తీయకుండా కొంతమంది గ్రామస్థులు అడ్డుకున్నారు. భార్యభర్తల మధ్యగొడవలు జరుగుతున్నాయని గత కొన్ని నెలల కిందట ఎలకంటి రమ తన భర్త రమణాచారిపై ఫిర్యాదు చేస్తే. ఎవరూ పట్టించుకోలేదని, ఏడేళ్ల చిన్నారికి దిక్కెవరంటూ చిన్నపాటి వాగ్వివాదానికి దిగారు. తదుపరి పోలీసులు వారిని సముదాయించడంతో మృతదేహాలను పోస్టుమారం నిమిత్తం వంద పడకల ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో వేశాలపల్లిలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

# ప్రమాదాలు జరిగితేనే స్పందిస్తారా ?

## అభివద్ధి పనులలో కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం

## నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు

**నవతెలంగాణ-వాజేడు**

అధికారులను తమ గుప్పిట్లో పెట్టుకుని సిసి రోడ్ల నిర్మాణంలో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యాంగ వ్యవహరిస్తు ప్రజాధనాన్ని దుర్విని యోగం చేస్తున్నారు. సీసీ రోడ్ల నిర్మాణం లో నాసిరకం పనులు, అధికారుల కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అని పత్రికలలో ప్రచురించినా సంబంధిత అధికారులు నిమ్మకు నెరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. సీసీ రోడ్ల మధ్యలో వున్న కరెంట్ స్తంబాల వలన ప్రమాదాలు పొంచి వున్న అధికారులు కాంట్రాక్టర్లకు వత్తాసు పలుకుతూ సమస్యలపై పట్టింపు లేదు. అధికారుల అలసత్వాని అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అధికారులు చర్యలు తీసుకుంటారో లేదో అని ప్రజలు ఎదురు చూస్తున్నారు.



కరెంట్ స్తంబాలు మధ్యలో వుంచి సీసీ రోడ్లు నిర్మించారు. వాటిని తొలగించి మరల నూతన స్తంబాలు వేసేందుకు అయ్యే ఖర్చుకి బాధ్యులు ఎవరని పలువురు ప్రశ్నిస్తున్నారు.

### కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుంటాం

సీసీ రోడ్లు వేసే ముందు కాంట్రాక్టర్ నుండి కానీ గ్రామ పంచాయతి నుండి కానీ మాకు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వలేదు.పత్రిక లలో వచ్చిన వార్తల ఆధారంగా కాంట్రాక్టర్లను సంప్రదిస్తే బిల్లులు అయిన తర్వాత అట్టి కరెంట్ స్తంభాలను రోడ్డు మధ్యలో నుంచి తొలగిస్తామని సమాధానం చెబుతున్నారు. కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోని సంబంధిత ఆర్ అండ్ బి మండల అధికారికి నోటీసులు ఇస్తాము.రోడ్డు మధ్యలో వున్న కరెంట్ స్తంబాలు తొలగించుటకు మరల నూతన స్తంబాలు వేసేందుకు సుమారు 50,000 రూపాయలు పై బడి వ్యయం అవుతుంది. అట్టి ఖర్చు మొత్తం పూర్తిగా కాంట్రాక్టర్, లేదా గ్రామ పంచాయతి చెల్లించాలి. సీసీ రోడ్డు పనుల్లో రోడ్డు మధ్యలో కరెంట్ స్తంబాలు వుంచి నిర్లక్ష్యం గా చేపట్టిన పనులపై సంబంధిత మండల ఆర్ అండ్ బి అధికారిని చరవాణిలో సంప్రదించగా అధికారి అందుబాటులోకి రాలేదు.



**– అర్షద్ అహ్మద్, విద్యుత్ శాఖ అధికారి(ఏఈ),**

## ప్రతి ఒక్కరికి అండగా ఉంటా



**నవతెలంగాణ-నల్లబెల్లి**

బిజెపి రాష్ట్ర నాయకుడు, ఈజెఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఎర్రబెల్లి మోహన్‌రావు మండల కేంద్రంలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు, ఏఎన్ఎం, ఆశావర్కర్లకు, తెలంగాణ ఉద్యమకారులకు, బిజెపి నాయకులకు ఉగాది కానుకను బుధవారం మండల కేంద్రంలోని మహిళా సమైక్య భవనంలోఅందించారు. ఈ కార్యక్ర మంలో తడుక అశోక్, ప్రతాప్ రెడ్డి, బచ్చు వెంకన్న, బట్టు సాంబయ్య, దామ సాంబయ్య కోటి, రమేష్, వినయ్, ప్రమోద్, లోకేష్‌లు పాల్గొన్నారు.

## అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

**నవతెలంగాణ-ఐనవోలు**

సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు అన్నారు. మండలపార్టీ అధ్యక్షుడు పోలేపల్లి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సమీక్ష సమావేశం ముల్కాలగూడెం, నర్సింహులగూడెం గ్రామాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఉస్మాన్ అలీ, ఐనవోలు వైస్ ఎంపీపీ తంపుల మోహన్, నందనం సొసైటీ వైస్ చైర్మన్ చందర్ రావు, మునిగాల సమ్మయ్య, మాదాసు బాబు, భూపాల్ రెడ్డీ, పార్టీ ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్, నియోజకవర్గ అధికార ప్రతినిధి మిద్దెపాక రవిందర్, సొసైటీ డైరెక్టర్ ముల్కలగూడెం ఇంచార్జిలువడిచర్ల శ్రీనివాస్, కొత్తూరి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభారతిలో స్వయంపాలన వేడుక



**నవతెలంగాణ-సంగెం**

విద్యా భారతి ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్స వ వేడుక బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యా య వేషధారణలో తోటి విద్యార్థుల కు పాఠాలు బోధించే విధానం అందరినీ ఆకర్షించింది.ప్రిన్సిపల్ గా ఈ శ్రావణ్, డిఈఓగా నిషా,ఎంఈఓగా సిరి వ్యవహరించగా పలువురు విద్యార్థులు విద్యాబోధనచేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చంద ర్, రాజు ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ పోశాల మధు, ఉపాధ్యాయులు కుమార్, మేఘన, ఉష, అరుణ, భావన, స్వరూ ప, మౌనిక,ఈ రోజు నటించిన ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

### ఘనంగా ఆల్టిట్యూడ్ పాఠశాలలో...




**ఎల్కతుర్తి** : ఎల్కతుర్తి మండల కేంద్రంలో గల అల్టిట్యూడ్ పాఠశాలలో, బుధవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కార్తిక్ రావు, అధ్యాపక బందం మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత శిఖరాలు చేరాలని అన్నారు.ఈ కార్యక్ర మంలో ప్రన్సిపాల్ ప్రవీణ్ కుమార్,వైస్ ప్రన్సిపాల్ మొగిళి,పిఈటి తిరుపతి, సుమలత,స్నేహశీల,సురేష్,ఉషా రాణి, క్రిష్ణాకర్, ఆశబేగం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే లక్ష్యం

### వికాస్ మాస్టర్‌జీ హై స్కూల్ ప్రిన్సిపాల్ రాగి వాణి





**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వికాస్ మాస్టర్ జి హై స్కూల్ ప్రిన్సిపాల్ రాగి వాణి తెలిపారు. హనుమకొండ రెడ్డి కాలనీలోని ఆ స్కూలులో ఎడ్యు ఫెయిర్-2023 కార్యక్రమాన్ని మాస్టర్ జి విద్యాసంస్థల అకాడమిక్ కోఆర్డినేటర్ వివి. భరత్ కుమార్ బుధవారం రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ప్రిన్సిపాల్ రాగి వాణి మాట్లాడారు. విద్యార్థులు తాము నేర్చుకున్న విద్యను మననం చేసుకుంటూ ప్రతిభ చాటేలా ఎడ్యు ఫెయిర్ దోహద పడుతుందని తెలి పారు. విద్యార్థుల్లో స్టేజి ఫియర్ పోగొట్టడానికి, నేర్చుకున్న అంశాన్ని ఎలాంటి ఆటంకం లేకుండా చెప్పడం వల్ల విషయాలపై పట్టు కలిగి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు పడతాయన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉత్త మ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించే దిశగా తీర్చిదిద్దడమే లక్ష్యం గా ముందుకు సాగుతున్నట్టు తెలిపారు. విద్యార్థులు చెప్పిన పాఠాలు, వివరించిన విధానం, విద్యార్థులు రూపొందించిన మోడల్స్ మరియు చార్ట్స్ అలాగే విద్యార్థులకు ఆంగ్ల భాష మీద ఉన్న పట్టు అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులను మాస్టర్‌జి విద్యాసంస్థల చైర్మన్, కుడా చైర్మన్ సంఘం రెడ్డి సుందర్ రాజు యాదవ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కక్కెర్ల నాగరాజు గౌడ్, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు శ్రీరామనవమి

**వేలేరు** : నేడు శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా మండలకేంద్రంలోని రుద్ర రామేశ్వరాలయంతో పాటు వివిధ గ్రామాలలో సీతారాముల కళ్యాణం ఘణంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు, రుద్ర రామేశ్వరాలయం కమిటీ సబ్యులు, ఆ లయ అర్చకులు, సత్యనారాయణ శర్మ , వినయ్ శర్మ, పరమేశ్వర శర్మ తెలిపారు. భక్తులు కళ్యాణానికి హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలన్నారు.

## శానిటేషన్ విధానాల అధ్యయనానికి బంగ్లాదేశ్, నేపాల్ మేయర్ల ప్రతినిధులు




**నవతెలంగాణ-వరంగల్**

నగరంలో అవలంబిస్తున్న సానిటేషన్ విధానాల అధ్యయనానికి బంగ్లాదేశ్ నేపాల్ దేశాలకు చెందిన మేయర్లు ప్రతినిధులు, అధికారుల బందం బుధ వారం బల్దియా పరిధి లోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి లో గల పబ్లిక్ టాయిలెట్స్ ని క్షేత్రస్థాయి లో పర్యటించి నిర్వహణ తీరును పరిశీలించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. జీ డబ్ల్యూ ఎంసీ లో పారిశుద్ధ్య నిర్వహణ గురించి ఈ సందర్భంగా ఆస్కీ ప్రతినిధి రాజమోహన్ వారికి వివరించారు.నగరానికి చెందిన సివిల్ సొసైటీ సభ్యుల బందం బంగ్లాదేశ్ నేపాల్ ప్రతినిధులను కలిసి బల్దియా చేపట్టబడి కొనసాగుతున్న పారిశుధ్య విధానాలపై చర్చించారు.స్థానికులతో మాట్లాడి వారి జీవన స్థితి గతులను, ప్రభుత్వం ద్వారా అందుతున్న సేవలను వారిని అడిగి తెలుసుకున్నారు. జీ డబ్ల్యూ ఎంసీ లో అవలంబి స్తున్న ఉత్తమ, అధునాతన విధానాలను తమ దేశం లో తాము ప్రాతినిధ్యం వహిస్తున్న నగరాల్లో అమలు చేస్తామని వారు పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమం లో లలిత్ పూర్ మేయర్ రాజు మహజన్, గోదావరి మున్సిపాలిటీ మేయర్ గజేంద్ర మహజన్, డిపా ర్ట్మెంట్ ఆఫ్ వాటర్ సప్లై అండ్ సీవేజీ జాయింట్ సెక్రెటరీ కమల్ సఫ్కోట, ఫెడరల్ వాటర్ సప్లై అండ్ సీవేజి మేనేజ్మెంట్ ప్రాజెక్ట్ చీఫ్ మినిస్టర్ దేవేంద్ర కుమార్ ఝా, లలిత్ పూర్ మున్సిపాలిటీ ఇంజ నీర్ బిబేక్ న్యూపనే, గోదావరి మున్సిపాలిటీ వార్డు చైర్ లు నిల్ బహదూర్ దేశర్, గురంతారు, లహన్, అబ్దుల్ అమీన్ మున్షి, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పరిమల్ కుమార్ దేవ్, కార్పొరేటర్ సురేష్ జోషి, అస్కి సిబ్బంది రాజ్ మోహన్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# కూలి కోసం వెళ్లి.... కానరాని లోకాలకు



### కూలీలు వెళ్తున్న ఆటోను ఢీకొన్న కారు

### ఎంజీఎంలో చికిత్స పొందుతూ ఇద్దరు కూలీల మృతి

### పత్తిపాకలో తీవ్ర విషాదఛాయలు





**నవతెలంగాణ-శాయంపేట**

పొట్ట కూటి కోసం మిర్చి తోట ఏరడానికి ఆటోలో వెళ్తున్న కూలీలకు మత్యు రూపంలో కారు వేగంగా వచ్చి ఆటోను ఢీకొట్టగా అందులో ప్రయాణిస్తున్న ఇద్దరు కూలీలు తీవ్రంగా గాయపడి ఎంజీఎంలో చికిత్స పొందుతూ మరణించారు. 9 మంది కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన బుధవారం పరకాల పట్టణ శివారులోని చలివాగు బ్రిడ్జి వద్ద చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం... మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన కూలీలు రేగొండ మండలం పోచంపల్లి లో మిర్చి తోట ఏరడానికి అదే గ్రామానికి చెందిన మద్దెబోయిన సందీప్ ఆటో నెంబర్ టిఎస్ 24 టీ 7316 ప్యాసింజర్ ఆటోలో కొంగరి చేరాలు, దుబాసి కోమల, సూరమ్మ, పసుల బిక్షపతి, కొంగరి లక్ష్మి, నాలిక స్వరూప, సిలువేరు కొమరమ్మ లతోపాటు మరి కొంతమంది ఉదయం 6.30 ప్రాంతంలో బయలుదేరారు. పరకాల పట్టణ శివారులోని చలివాగు బ్రిడ్జి వద్దకు రాగా భూపాలపల్లి నుండి హనుమకొండ కు వెళ్తున్న కారు టీఎస్ 25 ఈ 4255 ఎదురుగా వస్తూ ఆటోను ఢీ కొట్టింది. ఈ ఘటనలో కూలీలు గాయపడగా అక్కడే ఉన్న స్థానికులు క్షతగాత్రులను పరకాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన కొంగరి చేరాలు (57) దుబాసికోమల (56)ను 108 వాహనంలో ఎంజిఎంకు తరలించగా చికిత్స పొందుతూ ఇద్దరు మరణించారు. ఈ ఘటనలో సిలువేరు కొమరమ్మ దుబాసి సూరమ్మ, మాసపాక సరోజన, నాలిక స్వరూప, కొంగరి లక్ష్మి, సాదు సుమ, మగ్గం సమ్మమ్మ, పసుల బిక్షపతి, ఆటో డ్రైవర్ సందీప్ తీవ్రంగా గాయపడగా చికిత్స పొందుతున్నారు. మరణించిన చెరాలుకు భార్య ప్రమీల ఉండగా సంతానం లేదు. కోమలకు భర్త సాంబయ్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పొట్ట గడవడానికి కూలీ పలికి వెళ్లి కానరానీ లోకానికి వెళ్లిపోయారా అంటూ కుటుంబ సభ్యుల అర్తనాదాలు మిన్నంటాయి. దీంతో పత్తిపాక గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. మగ్గం సమ్మక్క ఫిర్యాదు మేరకు ప్రమాదానికి కారకుడైన మహారాష్ట్ర లోని గడ్చిరోలి జిల్లా సిరంచ మండలం ఆసరవెల్లి గ్రామానికి చెందిన కారు డ్రైవర్ గుండు తేజ పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ‌ మృతుల కుటుంబాలకు పరామర్శలి రోడ్డు ప్రమాదంలో మతి చెందిన మతదేహాలకు వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి, టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు వేర్వేరుగా సందర్శించి భౌతికకాయాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం






**నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా**

తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎండి రహీంఆధ్వర్యంలో హనుమకొండ పోలీస్ హెడ్ క్వార్టర్ ఎదురుగా స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి ముఖ్య అతిథిగా వచ్చిన రాష్ట్రస్థాయి వరంగల్ పార్లమెంట్ పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య, యం..డి రహీమ్ సంయుక్తంగా తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పట్ల ప్రజల్లో విశ్వాసం ఉందని పేద బడుగు బలహీన దళిత వర్గాల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ కషి చేసిన తీరు, ఇచ్చిన హామీలను మరచి టిఆర్ఎస్ బిజెపి లు తెలంగాణ ప్రజలను మోసం చేసిన తీరును కేంద్ర రాష్ట్ర వైఫల్యాలను ప్రజల్లో ఎండగడుతూ ప్రజలలో తెలుగు దేశం పట్ల మరింత ఆదరణ పెరిగేలా ఇంటింటి టిడిపి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి.రహీమ్ తో పాటు నాయకులు అర్షనపల్లి విద్యాసాగర్‌రావు, హనుమకొండ సాంబయ్య, ఈశ్వర చారి, అనిశెట్టి సతీష్, కొంగర ప్రభాకర్, జయశంకర్, బింగి మల్లేశం, చీకటి రాజు, బర్ల యాకుబ్,మనోహర్, మహేందర్, ఉపేందర్, సురేందర్,పిట్టల శ్రీనివాస్, చేన్నోజు రఘుబాబు, మొగిలి, కష్ణ, రాములుతదితరులు ఉన్నారు. అనంతరం హైదరాబాదులో జరిగే తెలుగుదేశం పార్టీ ప్రతినిధుల పెద్ద ఎత్తున సభకు తరలి వెళ్లారు.

**దామెర** : మండలంలోని ఊరుగొండలో టీడీపీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ నాయకులు కందుకూరి నరేష్, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకుడు నల్ల రవిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పార్లమెంట్ నాయకుడు, వక్ఫ్‌బోర్డు మాజీ చైర్మన్ బాబా ఖాదర్ అలీ, ముక్కిరాల జనార్దన్ రావులు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి కేక్ కట్ చేసి జెండా ఆవిష్కరించి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనార్దన్ రావు, పల్లెపు శ్రీనివా స్, హరి, సురేష్ ప్రజలు పాల్గొన్నారు.

**ఎల్కతుర్తి** : స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో, భాగంగా ఎల్కతుర్తి మండల కేంద్రంలో, మండల పార్టీ కోర్డినేటర్ మహ్మద్ నాసూర్ ఆధ్వర్యంలో, రాష్ట్ర,సీనియర్ నాయకులు సోరుపాక రాజు, మరియు కార్యకర్తల మధ్య పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి సోరుపాక రాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

**చెన్నారావుపేట** : తెలుగుదేశం పార్టీ 41 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలోని బుధవారం మండల పార్టీ అధ్యక్షుడు మల్లాడి వీరరెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు అదుపు నరసింహారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటనారాయణ, బీసీ సెల్ అధ్యక్షుడు ఎండి జానీమియా, గ్రామ పార్టీ అధ్యక్షులు అడుప మహేష్, గుండెబోయిన బిక్షపతి, కుక్కల సాంబయ్య ,తొగరు రాజాలు పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో 'కంటి వెలుగు'



**నవతెలంగాణ-సుబేదారి**

టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారని టీఎన్జీ వోస్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని టీఎన్‌జీఓస్ భవన్‌లో కంటి వెలుగు కార్యక్రమం ఏర్పా టు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలు గు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ ఉచితంగా కంటి పరీక్షలు చే యించుకోవాల్సిం దిగా కోరారు. కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన శిబిరంలో ఉద్యోగులు ప్రతిఒక్కరు వారి కుటుంబసభ్యులతో సహా కంటి పరీక్షలు చేయించుకో వాల్సిం దిగా పిలుపునిచ్చారు.ఉద్యోగులు పనిఒత్తిడిలో వుండి ఆరోగ్యాన్ని కాపాడుకో వడంలో నిర్లక్ష్యం చేస్తారని అలా కాకుండా తమ ఆరోగ్యాన్ని కుటుంబ సభ్యుల ఆ రోగ్యానికి సంబంధించి జాగ్రతలు తీసుకోవాలని కోరారు. అధ్యక్షులు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ నివారింపదగిన అంధత్వ రహిత తెలంగాణ లక్ష్యంగా సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారని పేర్కొంటూ రాష్ట్రస్థాయిలో కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికల రాజేష్, కేంద్ర సంఘ నాయకులు శనిగరపు శ్యాం సుందర్, కత్తి రమేష్, రాము నాయక్, సారంగపాణి పెన్షనర్ల సంఘం బాధ్యులు సర్వర్ హుసేన్, గోవర్ధన్, మల్లికార్జున్, జిల్లా నాయకులు సలీం, చీకటి శ్రీనివాస్, మోయిస్, రాజమౌళి, బింగి సురేష్, రవి ప్రసాద్, రాంప్రసాద్, రాజేష్ ఖన్నా, భగవాన్ రెడ్డి, గౌతమ్, జయంతి, రజిత, యమునా, పావని, రాజమణి, శ్రీవాణి, శ్రీలత, కల్పన, సరస్వతి, వసిమా, ఉస్మాన్, భరత్, రాజీవ్, అనుప్, ప్రణయ్, పృథ్వీ, రామాంజనేయులు,గౌతమ్, వెంకట్రాంరెడ్డి మోహన్రావు, నవీన్, గోపికష్ణ తదితరులు శిబిరంలో పాల్గొని శిబిరంలో సహాయ సహకారాలు అందించడం జరిగిందని అన్నారు.

## అధికార ఉక్కుపాదంతో ముక్కలవుతున్న ఆర్టీఐ చట్టం

### జవాబుదారులే దారి తప్పుతున్న వైనం..!

### అధికారుల తీరుతో ముక్కున వేలు వేసుకుంటున్న ప్రజలు



**నవతెలంగాణ-ఆత్మకూరు**

సామాన్య ప్రజానీకానికి జవాబు దారి వహించవలసిన అధికారులు బాధ్యతను రాజకీయ నాయకుల చెప్పు చేతుల్లో పెట్టి ఉద్యోగ ధర్మాన్ని విస్మరిస్తూ గురిగింజ గింజ వలే వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తుంది. వివరాల్లోకి వెళితే పెద్దాపూర్ గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ ఎలుకటి రవి.. ఆత్మకూరు మండలంలోని పెద్దపూర్ గ్రామ పంచాయతీల సమాచారంకై ఆర్టిఐ దరఖాస్తుతో ఆరు నెలల క్రితం డిపిఓకి, సంవత్సరం క్రితం మండల అధికారులకు అర్జీ పెట్టుకోగా నేటివరకు సమాచారం ఇవ్వకుండా దాట వేస్తున్నారు దానివెనుకున్న అంతర్యం ఏమిటని అధికార పార్టీ మాజీ ఉపసర్పంచ్ ఎలుకటి రవి ప్రశినిస్తున్నారు.పలు మార్లు వివరణ కోరగా సమాచారానికి రుసుము కట్టించుకుని మండల అధికారులు రెండు సార్లు పొంతనలేని వివరాలు తెలపడంతో మళ్ళీ నేను అడిగిన పూర్తి సమాచారం ఇవ్వాలని జిల్లా అధికారులను ప్రాధేయపడుతున్నారు . అయిన వారి మనసు చెలించలేదు. ఆయనకు సమాచారం ఇవ్వకుండా అక్కరకురని సమాచారం ఇస్తూ ఇవ్వవలసిన సమాచారం ఇవ్వకుండా దాట వేస్తున్నారు. విసుగెత్తిన మాజీ ఉపసర్పంచ్ తెలంగాణ సిద్ధాంత కర్త కొత్తపల్లి జయశంకర్,తెలంగాణ తల్లి,స్వామి వివేకానంద విగ్రహాల ముందు జాతీయ రహదారి పై కుటుంబ సభ్యులతో కలిసి మండుటెండల్లో నిరసన వ్యక్తం చేసిన అధికారులు కనికరించలేదు. సర్పంచ్ అడుగులకు అధికారులు మడుగులొత్తుతూ అడిగిన సమాచారం ఇస్తే పెద్దాపూర్ గ్రామా పంచాయతీలో జరిగిన అవినీతి గుట్టు రట్టవుతుందని ఆవేదన వ్యక్తం చేసారు.

అధికారపార్టీలో ఉన్నా కూడా కనీస సమాచారం ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసమన్నారు. అధికారుల తీరుకు విసుగు చెందిన మాజీ ఉపసర్పంచ్ ఎలుకటి రవి గ్రామస్తులతో కలిసి కలెక్టర్ కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేపడ తామని అన్నారు. గతంలో కూడా పలుమార్లు సమాచార హక్కు చట్టం కింద ఇ వ్వాలని పలుమార్లు అధికారుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగిన కూడా ఇవ్వక పోవడంతో అసహనానికి గురైన ప్రజాప్రతినిధులు ఎంపీఓ..ఎంపీడీవో కాళ్లు మొక్కిన సంఘటన రాష్ట్రంలోనే చర్చనీయంగా మారిన విషయం తెలిసినదే. ఆర్టిఐ సమాచారం హక్కు చట్టం పట్ల ప్రజాప్రతినిధులు వహించిన నిరసన పై జిల్లా ఉన్నత అధికారులు కూడా నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరించడం పై విమ ర్శలకు తావిస్తుంది మాజీ ఉప సర్పంచ్ ఎలకటి రవి మరోసారి మండల ప్రజా ప రిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి,ఎంపీవో చేతన్ కుమార్ రెడ్డి స మాచార హక్కు చట్టం ఉందా లేదా ఉంటే తనకు సమాచారం ఇవ్వాలని చెప్తూ మొరపెట్టుకున్నారు. తమకు సరైన సమాధానం వచ్చేంతవరకు తమ ఉద్యమా లను ఆపమని స్పష్టం చేశారు. అధికారులు పార్టీలకు అతీతంగా ప్రజాసేవ చేయ వలసి ఉండగా రాజకీయ నాయకుల చేతుల్లో కీలుబొమ్మగా మారడం బాధాక రమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

### ఈ ఘటనపై నవతెలంగాణ డిపిఓ జగదీశ్వర్ ను వివరణ కోరగా..

సమాచార హక్కు చట్టం పై ఎవరైనా అర్జీ పెట్టుకుంటే పూర్తి సమాచారం అందించాలని ఎంపీడీఓ,ఎంపీ లకు సూచించారు. సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తే అధికారుల పై చర్యలు తీసుకుంటామని డిపిఓ జగదీశ్వర్ తెలిపారు. అడిగిన సమాచారాన్ని ఎంపీడీఓ,ఎంపీఓ ఇవ్వాల్సిందే ఇవ్వకుండ కాలయాపన చేస్తే వారిపై చర్యలు తీసుకొని బాధితులకు సమాచారం అందిస్తామని తెలిపారు.

# చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం : డీసీవో









**నవతెలంగాణ-రాయపర్తి**

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని జిల్లా సంక్షేమ అధికారి శారద అన్నారు. బుధవారం మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఆశ్రమ బాలికల పాఠశాల/ కళాశాలలో వర్ధన్నపేట ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చిరుధాన్యాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు ఎదుగుదలకు చిరుధాన్యాలు ఎంతగానో తోడ్పడుతాయి అని తెలిపారు. రక్తహీనత సమస్యను అధిగమించవచ్చని వివరించారు. తీసుకునే ఆహారంలో చిరుధాన్యాల శాతం ఎక్కువగా ఉండేటట్టు చూసుకోవాలని పేర్కొన్నారు. చిరుధాన్యాల ప్రాధాన్యత్‌పై ప్రతి విద్యార్థికి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు కూడా చిరుధాన్యాల విశిష్టత గురించి తెలుపాలని అన్నారు. ఈ సదస్సులో సిడిపిఓ శ్రీదేవి, డాక్టర్ వెంకటేష్ , రాయపర్తి సర్పంచ్ గారె నర్సయ్య, సూపర్వైజర్లు సత్యవతి, విజయలక్ష్మి, హెచ్వి మాధవల్ లత, ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర్, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

**ఐనవోలు** : మండలం పెరుమాండ్ల గూడెం గ్రామంలో బుధవారం పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా పోషక ఆహారం చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు పోషక ఆహారంపై అంగన్వాడి టీచర్ జ్యోతి అవగాహన కల్పించారు. పోషక విలువలు ఉన్న చిరుధాన్యాలు రాగులు, సజ్జలు, కొర్రలు, సాములు ఎక్కువగా వాడుతూ పోషక విలువలు ఉన్న ఆహారము ఆకుకూరలు అన్ని రకాల కూరగాయలు తీసుకోవాలన్నారు వ్యక్తిగత శుభ్రతను పాటిస్తూ వ్యాధులకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం హ్యాండ్ వాష్ ప్రోగ్రామ్ చేసి పోషణ పక్వాడ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మంజుల, ఆశ వర్కర్ ఎలీషా, ఆయా సరోజనులు పాల్గొన్నారు.

**ఖానాపురం** : మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాల వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఏసిడిపిఓ హేమలత బాలికలకు అవగాహన కల్పించారు. చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా జీవించవచ్చని తెలిపారు. చిరుధాన్యాలు ప్రతిరోజు ఆహారంలో కొంతమేరకు తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో పరిశుభ్రత పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొర్రె కవితరవి, వైస్ ఎంపీపీ రామసహాయం ఉమారాణి ఉపేందర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ మేఘన, అంగన్వాడి సూపర్వైజర్లు రమ, మాధవి,ఉపాధ్యాయునులు, మండలంలోని అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

**కాజీపేట** : చిరుధాన్యాలలో పోషకాహార పదార్థాలు ఉంటాయని గ్రేటర్ వరంగల్ 45వ డివిజన్ కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వరరావు అన్నారు. పోషణ పక్షం కార్యక్రమన్ని సిడిపిఓ కె మధురిమ అధ్యక్షతన కడిపికొండ అంగన్వాడి కేంద్రమునందు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిదిగా కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వరావు హాజరై మాట్లాడుతూ ఈ సంవత్సరం మిలెట్స్ సంవత్సరంగా ప్రకటించారని, చిరుధాన్యాలలో పీచుపదార్థం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. సిడిపిఓ మధురిమ మాట్లడుతూ చిరుధాన్యలతో చేసే వంటశాల, కిచన్ గార్డన్, ఆకుకూరలు, కూరగాయల మొక్కలు పెంచాలని,బియ్యంతో చేసుకొనే వంటకాలు అన్ని చిరుధాన్యాలతో చేయవచ్చని తెలిపారు. చిరుధాన్యాలు తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రతి రోజు ఆహారంలో ఒక చిరుధాన్యాలు తీసుకోవడం వలన అన్ని రకాల పోషక విలువలు శరీరానికి అందుతాయన్నారు. అనంతరం చిరుధాన్యలతో చేసిన వంటశాల ప్రదర్శనశాల, చిన్న పిల్లల తో నత్య ప్రదర్శన, అన్నప్రాసన కార్యక్రమంలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రిన్సిపల్ మనోజ్ కుమార్,సూపర్ వైజర్స్ రాజ్యలక్ష్మి, వనజ,అంగన్వాడి టీచర్లు సరిత, జ్ఞాన సుందరి, ప్రబభావతి, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేట** : ఔషధ గుణాలు కలిగిన చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని సర్పంచ్ తప్పటి రమేష్ అన్నారు. మండల పరిధిలోని లింగాపురంలో బుధవారం చిరుధాన్యాల సంవత్సరం సందర్భంగా అంగన్వాడి సెంటర్ లో విద్యార్థులతో ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిరు ధాన్యాలలో ఔషధ గుణాలు కలిగి ఉండి ఆరోగ్యానికి మేలు చేస్తాయని ఎన్నో వ్యాధులను నివారించుటలో చిరుధాన్యాలు తొడ్పాడుతాయన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్వేత,అంగన్ వాడి టీచర్ ఊర్మిళ ఉపాధ్యాయులు సురేష్,ఇంద్ర కర్ణాకర్,చిప్ప పరమేశ్వర్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## చదువుతోనే సమాజంలో గుర్తింపు : తొర్రూరు ఆర్డీఓ రమేష్

నవతెలంగాణ-పెద్దవంగర



చదువుతూనే సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని, విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి, ఉన్నత శిఖరాలకు ఎదగాలని తొర్రూర్ ఆర్డీఓ రమేష్, జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు వీడికోలు సమావేశం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు ఆర్రోజు విజయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువులో బాగా రాణించాలని సూచించారు. వారు ఎంచుకున్న రంగంలో అభివృద్ధి చెందుతూ, పదిమందికి ఉపాధి అవకాశాలు కల్పించేలా పురోగతి సాధించాలని వారు ఆకాంక్షించారు. చదువుతోపాటుగా విద్యార్థులు సత్ప్రవర్తనను అలవర్చుకోవాలన్నారు. విద్యకు మార్కులే ప్రామాణికం కాదన్నారు. సాంకేతిక విజ్ఞానంతో సత్ఫలితాలు సాధించాలన్నారు. పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు మొబైల్ వాడకానికి దూరంగా ఉండాలని సూచించారు. పది పరీక్షల్లో ప్రణాళికా బద్ధంగా చదివి, ఉత్తమ ఫలితాలతో పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం ఆర్డీఓను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్ బాబు, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఏదునూరి శ్రీనివాస్, ఉపాధ్యాయులు రాజలింగం, సదయ్య, టకీం పాషా, అంజయ్య, యాకయ్య, శ్రీధర్, విజయ్ కుమార్, సువర్ణ, హైమ, వెంకన్న, శ్రీనివాస్, షౌకత్ అలీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పెద్దవంగర



ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, జడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్, తహశీల్దార్ రమేష్ బాబు అన్నారు. బుధవారం మండలంలోని అవుతాపురం, గంట్లకుంట, చిన్నవంగర గ్రామాలకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. దేశానికి ఆదర్శంగా నిలిచేలా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, పేదలకు అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, సీనియర్ నాయకులు బానోత్ వెంకన్న, కనుకుంట్ల వెంకన్న, సలీదండి సుధాకర్, జలగం శేఖర్, చింతల భాస్కర్, బోనగిరి లింగమూర్తి, విజయ్ పాల్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, ఆర్ఐ భూక్య లష్కర్ లస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో రక్తహీనతకు చెక్

### జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు

నవతెలంగాణ-మరిపెడ



బలవర్ధకమైన పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా గర్భవతులు, తల్లులు, పిల్లలు రోగాలు బారినపడకుండా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని, తద్వారా రక్త హీనత సమస్యలు తలెత్తవని జడ్పీటీసీ తేజావత్ శారద రవీందర్ నాయక్, ఎంపిపి గుగులోతు అరుణ రాంబాబునాయక్ అన్నారు. బుధవారం మండలంలోని తాళ్లఊకల్ సెక్టార్ మూలమర్రితండా గ్రామ పంచాయితీలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాసుకోట మహిళా, శిశు మాసోత్సవాలు, అంతర్జాతీయ చిరు ధాన్యాల సంవత్సర కార్యక్రమానికి సిడిపివో శిరీష,సర్పంచ్ తేజావత్ జగిన లాలు నాయక్ కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్న ప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిరు ధాన్యాలను ఆహారంలో తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు. పోషకాహార లోపాన్ని నివారించడానికి గర్భవతులు, బాలింతలు, చిన్నారులు ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ రాజ్యలక్ష్మి, కార్యదర్శి ప్రణయ్ అంగవాడీ టీచర్స్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామం గోరీల చౌరస్తాగా మారకముందే తీసుకోండి

### తహసీల్దార్‌కు వినతి అందించిన యూత్ సభ్యులు

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని ధర్మాపురంలో నిత్యం ప్రజలు తిరిగే ప్రదేశాల్లో చేపట్టిన స్మారక గద్దెల అక్రమ నిర్మాణ పనులను ఆపాలని నవ జ్యోతి యూత్‌క్లబ్ సభ్యులు బుధవారం తహసీల్దార్ ఎడ్ల రవీందర్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ప్రహరీ వెంట అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి స్మారక విగ్రహాన్ని నెలకొల్పేందుకు నిర్మాణాలు చేపడుతున్నారని, ఇదే అదునుగా గ్రామంలోని మిగతావారు తమ కుటుంబీకులకు సంబంధించిన స్మారక విగ్రహాలను పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని, మా గ్రామాన్ని గోరీల చౌరస్తాగా మార్చొద్దని లేఖలో పేర్కొన్నారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-లింగాలఘనపురం

తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు నీలం భిక్షపతి ఆధ్వర్యంలో టిడిపి గద్దె పై పార్టీ జెండా ఎగురవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో టీడీపీ హయాంలో బడుగు బలహీన వర్గాలకు రాజకీయ చైతన్యం కల్పించింది. అభివృద్ధి పనులు కనిపిస్తుంది. ప్రస్తుత పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని ఆరోపించారు. రాబోయే రోజు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మల్లయ్య, వృకోదర్ రెడ్డి, కిష్టయ్య, నీలం స్వామి, ముత్తయ్య, శేఖర్ కుమార్, లక్ష్మయ్య ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వేడుకలకు తరలిన శ్రేణులు



నవతెలంగాణ-పెద్దవంగర

పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన టీడీపీ ఆవిర్భావ వేడుకలకు మండల అధ్యక్షుడు బైన బిక్షపతి ఆధ్వర్యంలో బుధవారం పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎన్టీఆర్ పేదల పాలిట పెన్నిధి అని, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు తీసుకెళ్తామని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశామని గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ నీరు, నిధులు, నియామకాల పేరుతో అధికారం చేపట్టి, రాష్ట్రంలో నియంత పాలన సాగిస్తున్నాడని విమర్శించారు. అక్కడ నుండి హైదరాబాదులోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కు వెళ్లి దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోగ భాస్కర్, శనిగరం యాకంబ్రం, పసులాది ఉపేందర్, ఎరుకల శ్రీనివాస్, పాషం యాకయ్య పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడిగా కండ్లకోల బాలరాజు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కాంగ్రెస్ పార్టీ చిల్పూర్ మండల బీసి సెల్ మండలఅధ్యక్షుడిగా లింగంపల్లి గ్రామానికి చెందిన కండ్లకోల బాలరాజును నియమించడం జరిగిందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సింగపురం ఇందిర తెలిపారు. ఈసందర్భంగా నూతనంగాఎన్నికైన కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండలఅధ్యక్షుడు కండ్లకోలు బాలరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపేతానికి కృషిచేస్తానని అన్నారు. ఈ సందర్భంగా బీసీసెల్ మండలఅధ్యక్షుడు కండ్లకోలు బాలరాజ్‌కు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సింగపురం ఇందిర నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కండ్లకోలు బాలరాజు మాట్లాడుతూ తనకి అవకాశం కల్పించిన సింగపురం ఇందిరకు, బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు నూతి శ్రీకాంత్ గౌడ్‌కు, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## జంతుబలి నేరం : తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్

నవతెలంగాణ-మరిపెడ



జంతుబలి చేయటం చట్టరీత్యా నేరమని బలి పేరుతో మూగ జీవాలను వధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మరిపెడ తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్ హెచ్చరించారు. గురువారం ఆయన మరిపెడ మండలంలోని డీఎస్ఆర్ జెండాలతండా జంతుబలి జరిగే అవకాశం ఉందన్న సమాచారం ఎస్ఐ దూలం పవన్ కుమార్‌తో కలిసి తండాకు చేరుకుని ప్రజలకు అవగాహన కల్పించారు. గతంలో కూడా కొన్ని ఘటనలు జరిగిన నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. కబేళా నిబంధనలు సెక్షన్ 3 (1), సెక్షన్ 3 (2) గుర్తింపు పొందిన, లైసెన్స్ పొందిన కబేళాలోనే తప్ప మరే జంతువును వధించకూడదన్నారు. లేని పక్షంలో పీసీఏ చట్టం 1960 సెక్షన్ 38 ఆఫ్ 3, ఐపీసీ 429 జంతు బలుల కింద కేసు నమోదు చేటయం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య రమ, బీఆర్ఎస్ నాయకుడు రెడ్యానాయక్, తండావాసులు, పశువైద్యాధికారి రమేష్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-దేవరుప్పుల



మండలంలోని రామరాజుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు జిల్లా సైదులు అనారోగ్యంతో బుధవారం మరణించాడు.ఈ సందర్భంగా బీఆర్ఎస్పా జిల్లా నాయకులు పల్లా సుందర్ రామిరెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఇరవై వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండి స్నేహ నర్సింహ,ఎంపీటీసీ మేడ కళ్యాణి, వేకంటేష్,గ్రామ ఇంచార్జి నర్సింహ, గ్రామ పార్టీ అధ్యక్షుడు తోకల రాజు,ఉపాధ్యక్షులు నాగరాజు,గ్రామ మాజీ అధ్యక్షులు దాసగని, గ్రామ వార్డు మెంబర్ బోయిని రాజు,మండల సోషల్ మీడియా అధ్యక్షుడు దాసగని భరత్ గౌడ్, గ్రామ యూత్ అధ్యక్షులు బోయిని లింగ స్వామి,బండి మహేష్, మామిడ్ల మల్లేష్,మరియు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ ప్యాడ్సును అందించిన ఉపాధ్యాయురాలు నిహారిక

నవతెలంగాణ-దేవరుప్పుల




కామారెడ్డిగూడెం పాఠశాల మ్యాథ్స్ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయురాలు నిహారిక కామారెడ్డిగూడెం,పెద్దమడూరు ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థినిలకు బుధవారం సంవత్సరంకు సరిపడా శానిటేషన్ ప్యాడ్సును అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాస్పియన్ ఫౌండేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు ప్యాడ్సుతో పాటు,లెగ్గింగ్సను అందజేసినట్లు ఆమె తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ

### టిడిపి మండల అధ్యక్షుడు వెంకన్న

నవతెలంగాణ-పాలకుర్తి



తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం స్థాపించిన పార్టీ అని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు గజ్జెల్లి (ల్యాంబ్) వెంకన్న అన్నారు. తెలుగుదేశం పార్టీ 41 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో 1982 మార్చి29న తెలుగుదేశం పార్టీని మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించారన్నారు. టిడిపి 1983లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారం చేపట్టగానే పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుతో పాటు రెండు రూపాయలకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, వ్యవసాయం కోసం రైతులు పంట సాగు చేసుకునేందుకు ఉచిత విద్యుత్, వృద్ధాప్య వితంతు పెన్షన్లు, పక్కా గృహాలు,సంక్షేమ పథకాలతోపాటు మండలాలు ఏర్పాటు చేసినఘనత ఎన్టీరామారావుకు దక్కిందన్నారు. తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ నలుమూల చాటిన ఘనత కూడా తెలుగుదేశం పార్టీకి దక్కిందన్నారు. తెలంగాణలో కూడా రాబోయే ఎన్నికల నాటికి తెలుగుదేశం పార్టీని పాలకుర్తి నియోజకవర్గంలో బలోపేతం చేస్తామన్నారు. ప్రజల హృదయాలలో తెలుగుదేశం పార్టీ స్థిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ రమేష్ నాయక్, గణపురం ఎల్లయ్య, పసులాది ఉపేందర్, పెద్దవంగర, తొర్రూరు మండలాల పార్టీ అధ్యక్షులు భిక్షపతి, భాస్కర్, పెదవంగర టిడిపి యూత్ అధ్యక్షుడు ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.

## షూటింగ్ బాల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అన్నెపు కుమార్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



షూటింగ్ బాల్ జిల్లాప్రధాన కార్యదర్శిగా స్టేషన్ ఘన్పూర్ మండలంలోని చాగల్ గ్రామానికి చెందిన అన్నెపు కుమార్‌ను నియమించడం జరిగిందని షుటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐలయ్య తెలిపారు. బుధవారం జనగామ జిల్లా కేంద్రంలోని జూబ్లీ గార్డెన్‌లో షూటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి ఐలయ్య ఆధ్వర్యంలో జనగామ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. చైర్మెన్ గా ఇనుగాల యుగేందర్ రెడ్డి, అధ్యక్షులుగా మంద రమేష్, ఉపఅధ్యక్షులుగా బొజ్జపల్లి సుభాష్, పురుమని రజాక్, ప్రధానకార్యదర్శిగా అన్నెపు కుమార్, సహాయ కార్యదర్శిగా రాజు, చింతకింది సుధాకర్, కోశాధికారిగా బూర్ల రమేష్, కార్యవర్గసభ్యులుగా జింక దీలీప్, ఎండి సఫీర్, కావటి భాస్కర్, భైరగని శ్రీనివాస్ ను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతన సభ్యులను రాష్ట్ర కమిటీ సభ్యులు సన్మానించడం జరిగింది.